మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 14.09.2026 | సంపుటి : 01 | సంచిక : 256 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 14.09.2026 | Volume : 01 | Issue :256 | Pages : 12 | Cost : 2/- |








పండుగ సంధర్భంగా నేడు
మా కార్యాలయానికి సెలవు.
కావున రేపు
( మంగళవారం )
పత్రిక వెలువడదు.
తిరిగి పునర్దర్శనం బుధవారం
- ఎడిటర్ -

# ఐక్యంగా ఉంటేనే మీకు
# కోటా.. వాటా..

- సీఎంలంతా గల్లాపెట్టె రోశయ్యకే..
- ఇచ్చారు.. గాంధీజీ మీ వాడే: రేవంత్
- ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య
- భవన నిర్మాణానికి శంకుస్థాపన
- సీఎం మాటల్లోనే కఠినత్వం..
- చేతల్లోనూ ఉంటే ఎంతో మంది జైలుకెళ్లేవారు: టీజీ వెంకటేశ్





**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** ఆర్యవైశ్యులంతా సమైక్యంగా ఉండాలని, పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కోవ డానికి సిద్ధం కావాలని సీఎం రేవంత్ అన్నారు. సమయస్ఫూర్తితో రాజకీయాల్లో కోటా, వాటా దక్కించుకోవాలని సూచించారు. అందరూ ఒక్కతాటిపై నడిస్తే వారిని గౌరవించనివారు ఉండరని పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, 'ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలు ఉంటారు. కానీ, వారు తమ పేదరికాన్ని కడుపులో దాచుకొని.. సమాజంలో గౌరవం, ఆత్మాభిమానంతో బతుకుతారు. సౌమ్యంగా ఉంటారు' అని అన్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలు ఏదైనా ఆస్తిని తనఖా పెట్టనిదే రుణం ఇవ్వవని, కానీ.. ఊరిలో ఉన్న ఏ పేదవాడు వచ్చినా తినడానికి అవసరమైన వస్తువులను ఆర్యవైశ్యులు ఉదారంగా ఇస్తారని తెలిపారు. మిగతా2లో...


వివరాలు 2లో

## కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు

- బ్రిక్స్ సభ్యదేశాలకు ప్రధాని మోడీ హెచ్చరిక
- నిబంధనలను పాటించడం కాదు.. మనమే రూపొందించాలని సూచన
- స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్ ఏర్పాటుకు ప్రతిపాదన

## పల్నాడు జిల్లాలో విషాదం .. పిడుగుపాటుకు నలుగురు మృతి


వివరాలు 2లో

## చైనా మరో ఘనత

- అంతరిక్ష మౌలిక వసతుల్లో రెండో స్థానం
- టాప్-10లో భారత్‌కు చోటు


వివరాలు 2లో

## పదవి అలంకారమే..ప్రజల కోసం
# పనిచేస్తా...

- బర్తరఫ్ చేసినందుకు కాదు.. అకారణంగా తొలగించినందుకే బాధ
- కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం..తూర్పులో మళ్ళీ నేనే గెలుస్తా
- ఎమ్మెల్సీ బస్వరాజ్ పై తీవ్ర వ్యాఖ్యలు
- కొండా మురళికి చైర్మెన్ పదవి వచ్చే అవకాశం : మాజీ మంత్రి కొండా సురేఖ
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం
- 24 డివిజన్‌లలో కార్పొరేటర్లను గెలిపించుకుంటాం : కొండా మురళీ



**వరంగల్, సెప్టెంబర్ 13:** మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసినందుకు బాధ లేదని, అకారణంగా తొలగించినందుకే బాధగా ఉందని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం వరంగల్ బస్టాండ్ సమీపంలోని ఎంకే నాయుడు హోటల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కొండా సురేఖతో పాటు ఆమె భర్త మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ నవీన్ ఎప్పుడూ మిగతా2లో...

## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


వివరాలు 2లో



## మెగా డీఎస్సీలో భారీ స్కామ్..

- కూటమి సర్కారుపై వైఎస్ జగన్ మళ్లీ ఫైర్

**అమరావతి, సెప్టెంబర్ 13:**టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కామ్ జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా..? అని ముఖ్యమంత్రి చంద్రబాబును

మిగతా2లో...

# ప్రభుత్వ దవాఖానల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

- వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ



**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానల్లో అత్యాధునిక రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఆదివారం సనత్‌నగర్ టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీస్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్‌షాప్ ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొం దించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, మౌలిక వసతుల ను పరిశీలించారు. వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. రాష్ట్రంలో ఆధునిక వైద్యసేవల విస్తరణకు మిగతా2లో...

## పండుగ రోజే విచారణకు పిలుపు!

- కేటీఆర్ పీఏ, పీఆర్వోకు పోలీసుల నోటీసులు
- రేవంత్ సర్కార్ కక్షపూరిత ధోరణికి ఇదే నిదర్శనం


వివరాలు 2లో

## 2029 కల్లా ఎన్డీయే రాష్ట్రాల్లో
# యూసీసీ అమలు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:** వచ్చే లోక్‌సభ (2029) ఎన్నికల లోపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ (ఉమ్మడి పౌరస్మృతి)ని అమలుజేయబోతున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. బీజేపీ పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లో యూసీసీని ప్రవేశపెడుతామని తెలిపారు. ఆదివారం

మిగతా2లో...

# ఐక్యంగా ఉంటేనే మీకు కోటా.. వాటా..

(మొదటి పేజీ తరువాయి)

ఏ గ్రామమైనా, బస్తీ అయినా ప్రశాంతంగా ఉందన్నా, పేదవాడి ఆకలి తీరుతుందన్నా.. ఎలాంటి తనఖా లేకుండా ఆర్యవైశ్యులు అప్పులు ఇవ్వడం వల్లేనన్నారు. "పేదవాడి ఆకలి తీర్చడాన్ని మీరు బాధ్యతగా భావిస్తారు. పేదలతో మీకు ప్రత్యేక అనుబంధం ఉంటుంది. ఊరిలో అందరూ మీ వద్దకు వచ్చి సాధక బాధకాలు చెబుతారు. మీ సలహా కూడా అడుగుతారు. వ్యాపారంలో ఎన్ని ఒడిదొడుకులు, ఆటుపోట్లు ఎదురైనా ఎలా అధిగమించాలో ఆర్యవైశ్యులకు తెలుసు. నేనెప్పుడూ మీ శ్రేయోభిలాషినే" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు గల్లాపెట్టె పెత్తనం వారికే ఇచ్చారని చెప్పారు. తమ సొమ్ము కంటే జాగ్రత్తగా, పొదుపుగా వ్యవహరించడంతోపాటు.. ఆర్థిక వ్యవస్థను అదుపులో పెట్టి అద్భుతంగా పదవులు నిర్వర్తించారని తెలిపారు. **ధనిక రాష్ట్రంలో రోశయ్య పాత్ర..** 2014 జూన్ 2న రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఆవిర్భవించిందంటే.. 16 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రోశయ్య ఆర్థిక మంత్రిగా ఉండడమూ ఒక కారణమని సీఎం రేవంత్ అన్నారు. సీఎంలు మారినా.. ఆర్థిక మంత్రిగా రోశయ్యను కొనసాగించడం చూస్తేనే ఆర్థిక వ్యవహారాల్లో ఆర్యవైశ్యులు ఎంత నిక్కచ్చిగా ఉంటారో తెలుస్తోందన్నారు. రోశయ్యను మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా చేసి కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని తెలిపారు. "2007లో నేను మొదటిసారి శాసనమండలికి వెళ్లినప్పుడు కొన్ని విషయాలపై దూకుడుగా మాట్లాడితే.. సభ ముగిసిన అనంతరం రోశయ్య పిలిపించుకొని ఆవేశం తగ్గించుకొని.. అనుభవం తోడు చేసుకొని మాట్లాడితే రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక రాజకీయాలు ఎలా చేయాలో అలవరుచుకుంటే.. తిరుగులేని నాయకుడిగా ఎదుగుతావు అని నన్ను మొదట గుర్తించింది రోశయ్యే' అని రేవంత్‌రెడ్డి చెప్పారు. రోశయ్యతో అసెంబ్లీలో సంవాదం నడిచేదని, ఆయన విమర్శలు చురకలా ఉండేవని, ఎవరినీ దూషించేవారు కాదని అన్నారు. రాష్ట్రం విడిపోయినా.. ఆయన మర్యాదను, గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో నగరం నడిబొడ్డున స్థలం కేటాయించి విగ్రహం పెట్టామని తెలిపారు. అయితే ఏపీకి చెందిన రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఎలా పెడతారంటూ చాలా మంది విమర్శలు చేశారని అన్నారు. కానీ, "ఓ సమావేశంలో రోశయ్య మాట్లాడుతూ తాను ఆ గ్రామం నుంచి, ప్రాంతం (ఏపీ) నుంచి అన్నీ అమ్ముకొని బల్కంపేటకు వచ్చి నాలుగు దశాబ్దాలు అయిందని చెప్పారు. తాను హైదరాబాదీనే అని, మంచైనా, చెడైనా ఇక్కడేనని అన్నారు" అని సీఎం రేవంత్ వివరించారు. **ప్రపంచస్థాయి నాయకుడు మీ వాడే..** సాధారణంగా జిల్లా, ప్రాంతం, రాష్ట్ర, దేశ నాయకులను చూస్తామని, కానీ.. ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కడు మహాత్మా గాంధీ అని సీఎం రేవంత్ అన్నారు. భారతదేశం నుంచి ప్రపంచ స్థాయి నాయకుడు ఎవరనే చర్చ వస్తే.. అది ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అని చెప్పాల్సిందేనన్నారు. మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అని, జాతీయ అధ్యక్షుడిగానూ ఆయన బాధ్యతలు నిర్వర్తించారని చెప్పారు. ఇక ఏఐసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన సీతారాం కేసరి, ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షుడిగా రోశయ్య, కేంద్ర హోంమంత్రిగా సేవలందించిన నంధ్యాలకు చెందిన పెండెకంటి వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్యులేనని గుర్తు చేశారు. లాలా లజపతిరాయ్, సీతారాం కేసరి, పొట్టి శ్రీరాములు వంటి గొప్ప వ్యక్తులు ఆర్యవైశ్య సమాజం నుంచి ఉన్నారని గుర్తు చేశారు.

దేశ స్వాతంత్ర్యం, సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలిస్తే.. ఏపీ సాధనకు పొట్టి శ్రీరాములు అమరులయ్యారని కొనియాడారు. ఆర్భాటం, ప్రచారాలకు దూరంగా ఉండడం వల్ల ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు రాలేదన్నారు. ఆర్యవైశ్యుల పట్ల తమ ప్రభుత్వానికి విశ్వాసం, నమ్మకం ఉందని చెప్పారు. 'మీరు ఐక్యంగా ఉంటే మాకందరికీ కూడా మీకు ఇవ్వాల్సిన తప్పని పరిస్థితి వస్తుంది' అని సీఎం అన్నారు.

# కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 13:** కీలక ఖనిజాలను ఆయుధాలుగా మారిస్తే అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతాయని ప్రధాని నరేంద్ర మోడీ బ్రిక్స్ సభ్యదేశాలను హెచ్చరించారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనప్పటికీ వాటిని తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ఆదివారం ప్రసంగిస్తూ 'సాంకేతిక తను, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చడం మన పురోగతికి ఆటంకం కలిగిస్తుంది. అందుకే సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో మేము అందరినీ కలుపుకొని వెళతాం' అని చెప్పారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు నిరంతరం పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ అవి సాధారణ ప్రజల జీవితాలపై ప్రతికూ ల, విస్తృత ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. **సంక్షోభాలు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కావడం లేదు** మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరాలకు అంతరాయాలు...ఇలా ఏ సంక్షోభం ఎదురైనా అది ఒకే ప్రాంతానికి పరిమితం కావడం లేదని ప్రధాని అన్నారు. 'అందువల్లనే కష్టాలను తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చాము. సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటికి సిద్ధమవడం, తక్షణ చర్యలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. అంటు వ్యాధుల నివారణ కోసం బ్రిక్స్‌లో ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటుపై అంగీకారం కుదిరింది. హెచ్చరికల డేటాకు సంబంధించిన మార్గదర్శకాలను సిద్ధం చేశాము. బ్రిక్స్ సహకార వ్యవస్థ మన సరఫరాలను మరింత విశ్వసనీయంగా మారుస్తుంది' అని ఆయన వివరించారు. ప్రపంచ సంక్షోభాల నివారణ కోసం నిర్ణయాలు తీసుకోవడంతో గ్లోబల్ సౌత్ దేశాలు వెనుకబడుతున్నాయని చెప్పారు. ఈ దేశాలు నిబంధనలను పాటించేవిగా ఉండకూడదని, వాటిని రూపొందించేవిగా ఎదగాలని ఆకాంక్షించారు. అభివృద్ధి కోసం కృషి చేసే సమయంలో పర్యావరణానికి హాని కలిగించవద్దని మోడీ సూచించారు. **మానవాభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యత అవసరం** మానవాభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరముందని ప్రధాని నొక్కిచెప్పా రు. సుస్థిరతకు ఇదే పునాది అని,ఆ దిశగా భారత్ అనేక కార్యక్రమాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వకోసం బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించామన్నారు. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిం చి ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత,స్థితిస్థాపకత అనే నాలుగంశాలపై తమ ప్రయత్నాలను కేంద్రీకరించామని, సభ్యదేశాల సహకారం, మద్దతుతో ఉమ్మడి దృక్పథాన్ని అందరికీ ప్రయోజనకరమైన సహకారంగా మార్చగలగడం తనకు సంతోషాన్ని కలిగించిందని మోడీ చెప్పారు. **సహకారంలో అందరినీ భాగస్వాములను చేయాలి** ఆవిష్కరణల విభాగంలో బ్రిక్స్ ఇంక్యుబేటర్ వ్యవస్థ సభ్యదేశాల స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానిస్తుందని మోడీ తెలిపారు. వినూత్నమైన, విస్తరించదగిన పరిష్కారాలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.

# పదవి అలంకారమే..ప్రజల కోసం పనిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

స్థానికంగా ఉండాలనేవాడని, ఇప్పుడు అతని కోరిక తీరిందని, ప్రజల మధ్య ఉండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. మేం నమ్మిన వైఎస్ కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశామన్నారు. కొందరు వార్డు మెంబర్ పదవికి కూడా రాజీనామా చేయడం లేదన్నారు. ఎప్పుడూ అధికార పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష పార్టీలో చేరేవారమన్నారు. గతంలో కొందరు గుంట నక్కలు మాకు టికెట్ దక్కకుండా చేశాయన్నారు. కాంగ్రెస్ లో టికెట్ రాకపోతే కేసీఆర్ పిలిచి మంత్రిని ఓడించడానికి వరంగల్ తూర్పులో పోటీ చేయాలని చెప్పారన్నారు. అందుకే పరకాల నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేసి యాభై వేల పైచిలుకు మెజారిటీతో గెలిచానని గుర్తుచేశారు. వరంగల్ తూర్పులో మేం గెలిచినందుకే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. కొండా మురళీ ఉన్నారనే ధైర్యంతో ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఆయన తమ్ముడు, కొడుకు భూకబ్జాలు చేశారని, షాపుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కార్పొరేటర్ గా గెలవలేనోడు నా రాజీనామా కోరుతున్నాడని ఎద్దేవా చేశారు. 32 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎంపీపీ నుంచి మంత్రి వరకు ఎన్నో రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొని ఎదిగానన్నారు. బరిలో నిలిచిన ప్రతి చోట మురళీ వెనుక ఉండి నడిపించారన్నారు. ఇప్పుడు అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని, ఏ సమయంలో ఏ పార్టీలో ఉంటారో తెలియడం లేదన్నారు. కొండా దంపతులు కాంగ్రెస్ ను వీడి వేరే పార్టీల్లో చేరుతున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయని వాటిని నమ్మొద్దని పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. మళ్లీ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానన్నారు. డీలిమిటేషన్ జరిగితే తప్ప ఆమెనే పోటీ చేస్తానన్నారు. రాహుల్ లక్ష్యం బీసీలను అభివృద్ధి చేయాలనేనని తెలిపారు. కొండా మురళీకి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవి వచ్చే అవకాశం ఉందని సురేఖ సూచనప్రాయంగా తెలిపారు. పరకాల నియోజక వర్గంలోని తండాల్లో రూ. 7.50 కోట్లతో రోడ్ల నిర్మాణానికి జీఓ తెచ్చానన్నారు. **రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం..: కొండా మురళీ** రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్సీ, సురేఖ భర్త కొండా మురళీ తెలిపారు. పదవులు వస్తాయి, పోతాయని, కానీ, మాట మీద నిలబడాలన్నారు. 24 డివిజన్ లలో కార్పొరేటర్లను గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు రాజీనామా చేస్తున్నావని స్వామి గౌడ్ అడిగారని, నచ్చకపోవడం వల్లే అని చెప్పి రాజీనామా చేశానన్నారు. నా మాట, సురేఖ మాట ఒక్కటే ఉంటుందని, నా బిడ్డ మాట మాత్రం వేరన్నారు. ఎక్కడన్నా కొండా మురళీ భూ కబ్జాలు చేశాడని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. కార్యకర్తలే మా బలం, మా ఊపిరి అన్నారు. **కొండా సురేఖకు మంత్రి పదవి ఇవ్వాలి : వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు** కొండా సురేఖకు మళ్లీ మంత్రి పదవి ఇవ్వాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బీసీ మహిళా నేతను బర్తరఫ్ చేయడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మీసాల ప్రకాష్, నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్లు చింతాకుల అనిల్, కేడెల పద్మ, దామోదర్ యాదవ్, భోగి సువర్ణ ప్రవీణ్, బస్వరాజ్ కుమార్, బత్తిని వసుంధర, నాగపురి కల్పన, వీరగోని రాజ్ కుమార్, ముజీబ్, అక్తర్ పాల్గొన్నారు.

# పండుగ రోజే విచారణకు పిలుపు!

**హైదరాబాద్,సెప్టెంబర్ 13:** రేవంత్ సర్కార్ క క్షపూరిత ధోరణి పరాకాష్టకు చేరింది. సోమవారం వినాయక చవితి రోజున పోలీస్ విచారణకు హాజరుకావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోకు సైఫాబాద్ పోలీ సులు నోటీసులు ఇవ్వడమే అందు కు నిదర్శనం. ఈ నెల 7న అసెంబ్లీ మూడో గేట్ వద్ద జరిగిన ఘటనలపై కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌పై కేసు నమోదైంది.వారు హైకోర్టును ఆశ్రయించడంతో మ ధ్యంతర బెయిల్ మంజూరు చేసి వి చారణకు సహకరించాలని సూచించింది. పనిదినాలను కాదని పండుగరోజే విచారణకు పిలువడం అనుమానాలకు తావిస్తున్నది. సోమవారం ఉదయం 10 గంటల కు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్ విచారణకు హాజరుకానున్నారు. రేవంత్ అధికా రం చేపట్టినప్పటి నుంచి ఇదే విపరీత ధోరణి అవలంబిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# చైనా మరో ఘనత

**బీజింగ్ సెప్టెంబర్ 13:** అంతరిక్ష రంగంలో వేగంగా దూసుకెళ్తున్న చైనా మరో కీలక ఘనత సాధించింది. ప్రపంచ అంతరిక్ష మౌలిక వసతుల నిర్మాణంలో రెండో స్థానంలో నిలిచింది. తాజా అంతర్జాతీయ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అమెరికా అగ్రస్థానంలో ఉండగా, జపాన్, రష్యా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, భారత్, ఇటలీ, నెదర్లాండ్స్ తదుపరి స్థానాల్లో నిలిచాయి. భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థతో అంతరిక్ష మౌలిక వసతులు మరింతగా మమేకం కానుండటంతో.. రాబోయే దశాబ్దంలో ఈ రంగం ప్రపంచ భౌగోళిక-రాజకీయ, సాంకేతిక పోటీకి ప్రధాన వేదికగా మారనుందని నివేదిక పేర్కొంది.బీజింగ్‌లో జరిగిన 2026 చైనా అంతర్జాతీయ సేవల వాణిజ్య ప్రదర్శన సందర్భంగా 2026 గ్లోబల్ స్పేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెస్‌మెంట్‌ః నివేదికను విడుదల చేశారు. అంతరిక్షంలోని వివిధ ప్రాంతాల మధ్య అనుసం ధానానికి అవసరమైన మౌలిక వసతుల ఆధారంగా ప్రపంచంలోని 48 ఆర్థిక వ్యవస్థలను ఈ నివేదిక అంచనా వేసింది. అంతరిక్ష మౌలిక వసతుల అంచనాలో హార్డ్‌వేర్‌తోపాటు సాఫ్ట్‌వేర్ అంశాలనూ పరిగణనలోకి తీసుకున్నారు. జీవన సహాయక వ్యవస్థలు, ప్రయోగ-రవాణా వ్యవస్థలు, సమాచార వ్యవస్థలు, ఇంధన వనరులు, చట్టాలు, నిబంధనల వివాదాల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలక అంశాలను పరిశీలించారు.

# పల్నాడు జిల్లాలో విషాదం .. పిడుగుపాటుకు నలుగురు మృతి

**అమరావతి: సెప్టెంబర్ 13:** ఏపీలోని పల్నాడు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై నలుగురు మృతి చెందారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీనికితోటు ఈదురుగాలులు, పిడుగుల పడుతున్నాయి.నరసరావుపేట నియోజకవర్గంలో పిడుగుపాటుతో నాగమ్మ, వెంకాయమ్మ, వెంకటయ్య, చిన్న కోటేశ్వరావు అనే నలుగురు మృతి చెందారు. ఈ ఘటనలో మూడు ఆటోలు,కొబ్బరి, మామిడి చెట్లు దెబ్బతిన్నాయి .

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**అమరావతి, సెప్టెంబర్ 13:**వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. దేశ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి.. నదులు, వృక్షాలు, పర్వతాలు, జీవరాశులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. తొలి పూజలందుకునే వినాయకుడి అర్చనలో ఉపయోగించే పత్రి, పుష్పాలు వృక్ష సంపదతో, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటుతాయని అన్నారు. **పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు..** వినాయకచవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సంప్రదాయబద్ధంగా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని సూచించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# మెగా డీఎస్సీలో భారీ స్కామ్..

(మొదటి పేజీ తరువాయి)

జగన్ నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు.జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులు వచ్చాయి. ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నిం చారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు.విమర్శలు వెల్లువెత్తిన తర్వాత ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే.. డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్-1-A కు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్-11-B లో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా..? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా..? అని ప్రశ్నించారు. దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ దవాఖానల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. వైద్యరంగంలో బ్రాండ్‌గా విస్తరించేందుకు టిమ్స్, కొత్తగా ఉస్మానియా దవాఖానలు నిర్మిస్తున్నామని, మెడికల్ కాలేజీలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రోబోటిక్ సర్జరీ పితామహుడు డా.సుధీర్ శ్రీవాత్సవ సేవలను ఉపయోగించు కుంటున్నామని తెలిపారు. 'రాష్ట్రంలోని ఎంఎన్‌జే, టిమ్స్‌లు, ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలతోపాటు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని జీజీహెచ్‌లలో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరించేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు.

# 2029 కల్లా ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ రద్దు, క్రిమినల్ న్యాయ వ్యవస్థలో మార్పులు, జాతీయ భద్రత సహా పలు అంశాలను ప్రస్తావించారు. కేంద్రంలోని మోదీ సర్కార్ ఉగ్రవాదం పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తున్నట్టు చెప్పారు.మణిపూర్‌లో ఎన్ఆర్సీపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ముస్లిం మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశామని అన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో యూసీసీని ప్రవేశపెట్టామని, 2029 లోక్‌సభ ఎన్నికల లోగా బీజేపీ నేతృత్వంలోని 21 రాష్ట్రాలు యూసీసీని స్వీకరిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. భారతీయ న్యాయ సంహిత ద్వారా ప్రభుత్వం ఈ వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. జాతీయ భద్రతపై మాట్లాడుతూ, 370 రద్దు రక్తపాతం లేకుండా జరిగిందన్నారు. మతంతో సంబంధం లేకుండా పౌరులందరికీ ఒకే విధమైన వ్యక్తిగత చట్టాలను వర్తింపజేయటమే 'యూసీసీ'.

# రాష్ట్ర ప్రజలకు సిఎం రేవంత్ వినాయక చవితి శుభాకాంక్షలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు.

# దూలిమిట్ట మండల ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి



**మద్దూరు సెప్టెంబర్13, ప్రజా వాణి,**దూల్మిట్ట మండల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం(ఎల్ ఎఫ్ ఎల్-హెచ్ ఏం ఎస్)మండల అధ్యక్షులుగా పన్యాల శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తేదీ 11 సెప్టెంబర్ 2026 రోజున మండల కేంద్రంలో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దొంతుల సత్యానందం,మరియు ప్రధాన అధ్యక్షులు వెంకటయ్య పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల బలోపేతానికి మరియు ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# మాజీ సర్పంచ్ మృతి పట్ల గ్రామ పంచాయతీలో ఘనంగా నివాళులు




**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 13 (ప్రజావాణి):**మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ ఆకస్మిక మరణం పట్ల గుల్లకోట గ్రామ పంచాయతీ పాలకవర్గం తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేసింది. ఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ... మాజీ సర్పంచ్ జగన్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం తీరని లోటని, చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో జగన్ సర్పంచ్‌గా ఉన్న సమయంలో తాను ఉప సర్పంచ్‌గా పనిచేశానని, ఇద్దరం కలిసి గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గ్రామంలో సర్పంచ్‌గా సేవలు అందించిన వారు ఎవరూ ఆర్థికంగా స్థిరపడలేదని పేర్కొంటూ... జగన్ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, 25 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుడిగా, వార్డు సభ్యుడిగా ప్రజలకు నిరంతరం సేవలు అందించారని కొనియాడారు. ఆయన వైద్య సేవలు ఊరిలోని ప్రతి ఇంటికీ అందేవని, పేద ప్రజలకు తనవంతుగా ఆర్థిక సాయం కూడా చేసేవారని గుర్తుచేసుకున్నారు. గ్రామ సంక్షేమానికి ఆయన అందించిన సేవలు మరవలేనివని కొనియాడారు. ఈ సంతాప కార్యక్రమంలో వార్డు సభ్యులు రామగిరి రజిత, చెన్నేళ్ల వేణు, పాలకుర్తి తిరుపతి, గొల్లపెల్లి నాగవ్వ తిరుపతి, బిసగోని అంజలి తిరుపతి, జైనాపురం తిరుపతి, మూల ప్రశాంత్, ఒరగంటి లావణ్య నగేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# చౌటుప్పల్ లో ఈఎల్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా - 70 కి పైగా కంపెనీల రాక

- నిరుద్యోగులకు సువర్ణావకాశం: చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్






**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లక్కారంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒకే వేదికపై 70కి పైగా ప్రముఖ కంపెనీలు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయన్నారు.జాబ్ మేళా వివరాలు:- తేదీ: సెప్టెంబర్ 19, 2026 (శనివారం)
- సమయం: ఉదయం 8:00 గం. నుండి మధ్యాహ్నం 1:00 గం. వరకు
- వేదిక: వి.వి.ఆర్ గార్డెన్స్, లక్కారం, చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి జిల్లా. విద్యార్హత: 10 వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఫార్మసీ - ఏదైనా విద్యార్హత కలిగిన వారు అర్హులని చైర్మన్ భాస్కర్ తెలిపారు. అభ్యర్థులు తమ రెజ్యూమె, విద్యార్హత సర్టిఫికెట్లతో నేరుగా హాజరు కావాలని, ఇది పూర్తిగా ఉచితమని, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్



**గరిడేపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** సిపిఐ(ఎం) ఆల్ ఇండియా మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రజా ఉద్యమాల నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ(ఎం) గరిడేపల్లి మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ పిలుపునిచ్చారు.గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎం.ఎస్. భవన్‌లో ఆదివారం కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యానాల సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.కె. యాకూబ్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చారని తెలిపారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేసిన నిజాయితీపరుడు, నిరాడంబరుడు, మహోన్నత నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత బలమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, యానాల సోమయ్య, మీసాల మట్టయ్య, రాయిరాల శ్రీనివాస్, మండవ సైదులు, బి. శ్రీనివాస్, ఆకుల అరవింద్, జిలకర పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి అత్యంత వైభవంగా కాణిపాకం దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా కాణిపాక బ్రహ్మోత్సవాలు.
- ఈవోపెంచల కిషోర్ -చైర్మన్ మణి నాయుడు



**ఐరాల: కాణిపాకం సెప్టెంబర్ 13 ప్రజావాణి :** కాణిపాకం దేవస్థానం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను సెప్టెంబర్ 14 నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు 21 రోజుల పాటు అంగరంగ వైభవంగా, పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ తెలిపారు. సెప్టెంబర్ 14న ప్రభుత్వం తరఫున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు ఉదయం 9 గంటలకు సమర్పించనున్నట్లు వెల్లడించారు. వినాయక చవితి సందర్భంగా సుమారు 80 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడి , స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.వినాయక చవితి,రథోత్సవం,కల్ప వృక్ష వాహనం, పుష్పపల్లకి, తెప్పోత్సవం రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఆదివారం రాత్రి ఉభయ దారుల అభిషేకం 12 గంటలకు, మరియు 1.30 కి రెండు దఫాలుగా అభిషేకం ముగిసిన అనంతరం సోమవారం ఉదయం 4 గంటల నుంచి భక్తులకు దర్శనం రాత్రి 10 గంటల వరకు దర్శనం కొనసాగుతుందని అన్నారు. వీఐపీలకు ప్రోటోకాల్ ప్రకారం ఉదయం 9 -10 గంటల మధ్య దర్శన సౌకర్యం ఉంటుందన్నారు.భక్తులకు అన్నప్రసాదం, లడ్డూలు, తాగునీరు, పార్కింగ్, బయో టాయిలెట్లు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. చిన్నచిన్న నేరాలను అరికట్టేందుకు 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వైద్య శిబిరాలతో పాటు సిమ్స్, అపోలో ఆసుపత్రుల నుంచి అదనపు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ఆలయ చైర్మన్ మణి నాయుడు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. రాత్రి 11 గంటల వరకు బస్సు సౌకర్యం, పార్కింగ్ వసతి కల్పిస్తున్నామన్నారు. సామాన్య భక్తులకు ఉదయం నుంచే దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, అన్నప్రసాదం, లడ్డూలు కొరత లేకుండా సరఫరా చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

- ప్రజలు పర్యావరణ హిత మట్టి విగ్రహాలను పండుగలో వినియోగించండి









**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 13 ప్రజా వాణి** వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని పండుగ శుభాకాంక్షలను జిల్లా ఇంచార్జి మంత్రి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక మరియు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రిగా పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యులు, ఎంఎల్ఏలు, జేసి సి.విష్ణుచరణ్,డిఆర్ఓ మలోల తదితరులు తెలిపారు. వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని, సామరస్య, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# వరుసగా రెండో నెల ఉచిత కంటి వైద్య శిబిరం

- ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి





**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 13 ప్రజా వాణి** బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వరుసగా రెండో నెల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీ రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు ప్రజలు పాల్గొని ఉచిత కంటి పరీక్షలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ రెడ్డి గత 12 సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డు కాలనీలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన అశోక్ రెడ్డికి సామాన్య ప్రజలు ఎదుర్కొనే కష్టాలు, సమస్యలు తెలుసునని, అందుకే తనవంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు కేవలం పదవులు అనుభవించడానికి లేదా విలాసవంతమైన జీవితం గడపడానికి కాదని, ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయాల లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చూపిస్తున్న సేవా మార్గం, స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.సక్ష్యం సంస్థ సహకారంతో ప్రతినెలా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్ సభ అధ్యక్షులు తిరుమలరెడ్డి టీడీపీ నాయకులు కేశవ నాయుడు , మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్, సీనియర్ నాయకులు వాల్మీకి కుళ్లాయప్ప, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కేశవ్ నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మల్లోబులు, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, అధికార ప్రతినిధి చంద్రశేఖర్, గురు శ్రీధర్, సాయి వివేక్, భాస్కర్ రెడ్డి, అన్వేష్, కాటమయ్య, ఆశావాది రవికుమార్, స్థానికులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజన్‌పల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

- ఇంజన్‌పల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదాలను నివారించాలి
- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు -- తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, ఇంజన్‌పల్లి గ్రామం:**ఇంజన్‌పల్లి గ్రామంలో విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యల కారణంగా ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకముందే సమస్యను గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు మరియు ఇతర విద్యుత్ సమస్యలను వెంటనే పరిశీలించి, ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలతో గ్రామ ప్రజలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందుగానే ప్రమాదాన్ని నివారించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు తెలిపారు.

ఇంజన్‌పల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రమాదకర పరిస్థితులను తొలగించాలని, గ్రామ ప్రజలకు పూర్తి భద్రత కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలను కాపాడే విషయంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అత్యవసరంగా స్పందించి గ్రామ ప్రజల ఆందోళనను తొలగించాలని గ్రామస్తులు కోరారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 మట్టి వినాయకుల పంపిణీ

**● పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తి భావాన్ని పెంపొందించడమే లక్ష్యం**





**అనంత పురం సెప్టెంబర్ 13 ప్రజా వాణి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో 1000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొని మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు, మన సంప్రదాయాలు ఆధ్యాత్మిక విలువలను కాపాడేందుకు అశోక్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు సేవ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. అశోక్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకే హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలకు 1000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మట్టి వినాయకులను వినియోగించడం వల్ల పర్యావరణానికి హాని కలగకుండా పండుగను ఆనందంగా జరుపుకోవచ్చని, ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్న అశోక్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ లక్ష్మణ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్ నాయుడు, తిరుములరెడ్డి, శాంత కుమార్, మల్లోబులు, ప్రసాద్, రవికుమార్, ఈశ్వర్ ప్రసాద్, నాగరాజు, గురు శ్రీధర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతులనే పూజించాలి డీజేలపై పూర్తి నిషేధం

**● సీఐ చరమంద రాజు.**



**హుజూర్నగర్ సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** వినాయక చవితి పండుగను హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు పిలుపునిచ్చారు. సర్కిల్ పరిధిలోని ఎస్సైలతో కలిసి విడుదల చేసిన ఒక వీడియో ద్వారా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు.

మట్టి గణపతులకే ప్రాధాన్యం:పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ రసాయన రంగుల విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులనే పూజించాలి.

నీటి కాలుష్య నివారణ:

వర్షాభావం వల్ల చెరువులు, కుంటల్లో నీటి మట్టం తగ్గింది. రంగుల విగ్రహాల వల్ల నీరు కలుషితమై తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలి.

డీజేలపై నిషేధం:శబ్ద కాలుష్య నివారణకు డీజే లను పూర్తిగా నిషేధించారు. మండపాల వద్ద ఎటువంటి నిబంధనల ఉల్లంఘన జరిగినా చర్యలు తప్పవు.

నిబంధనల అమలు:జిల్లా ఎస్పీ జారీ చేసిన అన్ని మార్గదర్శకాలను మండప నిర్వాహకులు తు.చ. తప్పకుండా పాటించి పోలీసులకు సహకరించాలని సిఐ చరమంద రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలకవీడు ఎస్ఐ కోటేష్, నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్ రెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్, మఠంపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మంచాల





**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (ప్రజావాణి)13 మంచాల**

నిండుకుండల అలుగేలుతున్న చెరువు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని. వైనం తెలంగాణ మోడల్ స్కూల్ కి పిల్లలు పోయే దారిలో ఈ రోడ్డు దృశ్యం. చిన్నపిల్లలు అటువైపు వెళ్లడానికి భయపడుతున్నారు.. వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నటువంటి ప్రజలు..స్కూల్ పిల్లలు. యూరియా తీసుకు వెళ్లడానికి వస్తున్నటువంటి రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు .. ఇకనైనా అధికారులు దీనిపైన దృష్టి పెట్టాలని ప్రజలు కోరుచున్నారు...

# మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణకు బాటలు

**● 18 ఏళ్లుగా విద్యార్థులతో విగ్రహాల తయారీ -- ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ**







**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 13(మన సమగ్ర ప్రజావాణి)**పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గత 18 ఏళ్లుగా మట్టి గణపతి విగ్రహాల తయారీని ప్రోత్సహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు అంక్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పసుపుల రఘునాథ్. తాను పనిచేసిన లక్కోరా, సుర్బియల్ పాఠశాలలతో పాటు ప్రస్తుతం అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థులతో కలిసి ప్రతి సంవత్సరం సుమారు 250 మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు. విద్యార్థులకు స్వయంగా మట్టి గణపతి తయారీ విధానాన్ని నేర్పించడంతో పాటు, పాఠశాలలో ప్రత్యేకంగా మట్టి గణపతి విగ్రహాన్ని తయారు చేసి ప్రతిష్ఠిస్తున్నారు. గణపతి నవరాత్రుల అనంతరం మట్టి విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విద్యార్థులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

పీఓపీతో పర్యావరణానికి ముప్పు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో తయారు చేసిన గణపతి విగ్రహాలు నీటిలో త్వరగా కరగకపోవడం వల్ల చెరువులు, నదుల్లో నిమజ్జనం చేసినప్పుడు జల కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని రఘునాథ్ తెలిపారు. పీఓపీతో పాటు కొన్ని రసాయనిక రంగుల్లో ఉండే భార లోహాలు నీటిలో కలవడం వల్ల జలచరాలు, పశువులు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కలుషిత నీరు భూగర్భ జలాల్లోకి చేరితే మరింత సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు.

మట్టి గణపతులనే పూజిద్దాం

బంకమట్టి సహజసిద్ధమైన పదార్థం కావడంతో మట్టి గణపతులను నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుందని రఘునాథ్ వివరించారు. సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా చెరువులు, నదులను కాలుష్య రహితంగా కాపాడుకోవచ్చన్నారు. ప్రతి సంవత్సరం తాను పనిచేస్తున్న గ్రామాల్లో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను అందజేస్తూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి అంక్సాపూర్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం ఆరు మల్లీశ్వరి, ఉపాధ్యాయ బృందం, వీడీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్ తదితరులు సహకరిస్తున్నారని రఘునాథ్ తెలిపారు.

# బాపూజీనగర్‌లో కొలువుదీరిన భారీ మహాగణపతి

**● భక్తిశ్రద్ధలతో ఘనంగా గణేష్ విగ్రహ ఊరేగింపు**



**రామగుండం సెప్టెంబర్ 14(ప్రజావాణి) గోదావరిఖని:** గోదావరిఖని బాపూజీనగర్‌లో గోదావరిఖని కా రాజా యూత్ ఆధ్వర్యంలో భారీ మహాగణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గోదావరిఖని చౌరస్తా నుంచి బాపూజీనగర్ వరకు మహాగణపతి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం మేయర్ మహంకాళి స్వామి, సీఐ ఇంద్రసేనారెడ్డి, కార్పొరేటర్లు దూళికట్ట సతీష్, గట్ల రమేష్, ముస్తఫా, సీనియర్ పాత్రికేయులు, స్వచ్ఛంద సంఘాల గౌరవ అధ్యక్షులు గాంధీ సార్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్, దావు రమేష్, కోదండ రామాలయ కమిటీ సభ్యులు మిడిదొడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. రామ్ మందిర్ అయ్యగారు గోవర్ధనగిరి శశిధర్ చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం "జై బోలో గణేష్ మహారాజ్‌కి జై" అంటూ భక్తులు నినాదాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. బాపూజీనగర్‌కు మహాగణపతి విగ్రహం చేరుకోగానే మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో యువత, బాపూజీనగర్ కాలనీవాసులు పాల్గొని భక్తిశ్రద్ధలతో మహాగణపతి విగ్రహాన్ని మండపంలో కొలువుదీర్చారు. కార్యక్రమాన్ని గోదావరిఖని కా రాజా యూత్, మహంకాళి యూత్ నాయకులు, నిర్వాహకులు సమన్వయంతో నిర్వహించారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

**● ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తాం: సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్**



**ప్రజావాణి ప్రతినిధి హనుమకొండ నవీన్ బ్యూరో** హనుమకొండ: భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా శుక్రవారం హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్‌లోని ఎమ్మార్ భవనం, 30వ డివిజన్ అంబేద్కర్ డబుల్ బెడ్‌రూమ్, 49వ డివిజన్ పీఎఫ్ కార్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, కోటచెరువు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీతారాం ఏచూరి నిరంతరం పోరాడారని తెలిపారు. ప్రజా ఉద్యమాల నిర్మాణంలో, వామపక్ష శక్తుల ఐక్యతలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్‌లో ప్రజల గొంతుకగా నిలిచి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సమర్థవంతంగా ప్రశ్నించారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏచూరి ప్రబోధించిన లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం మరింత అవసరమని చెప్పారు. ప్రజల ఐక్యతను కాపాడుతూ కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఏచూరి చూపిన మార్గంలో పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, జగనాల ఉప్పలయ్య, యజ్ఞం స్రవంతి, సప్పిడి మనోహర్, పకిడే రాణి, పొట్లపల్లి రాజు, నకర కంటి సుకర్ణ, తుపాకుల సుధాకర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సముద్రాల అనిల్ సమ్మయ్య, వెంకటేష్, నాగరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మెగా జాబ్‌మేళా ఏర్పాట్ల పరిశీలన





**కోదాడ, సెప్టెంబర్ 13/ ప్రజావాణి** ఈ నెల 19న కోదాడలోని సీసీ రెడ్డి విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను జిల్లా ఉన్నతాధికారులు ఆదివారం పరిశీలించారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జాబ్‌మేళా నిర్వహించే ప్రాంగణం, వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలు, భోజన వసతి ఏర్పాట్లు, తాగునీరు, టాయిలెట్లు తదితర మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిశీలనలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నర్సింహ, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సైలు, ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంఆర్ఓ కిరణ్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సైదులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పదవి ముఖ్యం కాదు.. ప్రజల కష్టమే ముఖ్యం!

■ ఉదయం 5:30 గంటలకే రంగంలోకి దిగిన కౌన్సిలర్లు వినయ్ రెడ్డి, శారద సురేష్.

■ జేసీబీతో మురికికాలువల పూడికతీత.. కేసముద్రంలో వర్షపు నీటి ముంపునకు తక్షణ పరిష్కారం.

■ అభినందించిన స్థానిక ప్రజలు, పెద్దలు.



**కేసముద్రం, సెప్టెంబర్ 13,ప్రజావాణి.**మేము నాయకులం కాదు.. ప్రజల సేవకులం" అని నిరూపించారు కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా కేసముద్రం విలేజ్ పరిధిలోని రోడ్లు జలమయమయ్యాయి. ఇరువైపులా ఉన్న ఇళ్ల ముందర, వాకిళ్లలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో అవి కాస్తా నీటి కుంటలను తలపించాయి. దీంతో స్థానిక కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్య తీవ్రతను గుర్తించిన 7వ వార్డు కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ మేకల శారద సురేష్ ఆదివారం తెల్లవారుజామున 5:30 గంటలకే ప్రభావిత ప్రాంతానికి చేరుకున్నారు. మున్సిపల్ సిబ్బంది వచ్చే వరకు వేచి చూడకుండా, తామే స్వయంగా జేసీబీ యంత్రాన్ని రప్పించారు. వర్షంలోనే దగ్గరుండి మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికను, అడ్డంకులను తొలగించే పనులను వేగవంతం చేశారు. డ్రైనేజీ కాలువలు సాఫీగా మారడంతో నిలిచిన నీరంతా ఒక్కసారిగా క్లియర్ అయింది. ముంపు సమస్య నుండి తక్షణ ఉపశమనం లభించడంతో స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు ఊపిరి పీల్చుకున్నారు. పదవులు ఉన్నాయనే అహంకారం ప్రదర్శించకుండా, ఉదయాన్నే రోడ్లపైకి వచ్చి ప్రజల కష్టాన్ని తీర్చిన కౌన్సిలర్ల అంకితభావాన్ని కాలనీవాసులు కొనియాడారు. విపత్కర సమయాల్లో ఇలా తక్షణమే స్పందించే ప్రజాప్రతినిధులు ఉండటం తమ అదృష్టమని హర్షం వ్యక్తం చేస్తూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిబంధనలు పాటిస్తే ప్రశాంతంగా ఉత్సవాలు



**మంచాల సెప్టెంబర్ 13: (ప్రజావాణి)** న్యూస్ టుడే తో మంచాల సీఐ మధులి డీజే మోతకు అనుమతి లేదు వినాయక చవితి ఉత్సవాలలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని మంచాల సీఐ మధు అన్నారు. డీజే ఎక్కడైనా వాడుతున్నట్టు తెలిస్తే . చర్యలు తప్పవు పరిమితికి మించి శబ్దాలతో ఇతరులను ఇబ్బంది పెట్టవద్దు ఉదయం 10:రాత్రి 10 గంటల తర్వాత. మైకులు వాడకూడదు. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగాలి ఉత్సవాల సామరస్యంగా జరిగేలా యువత ఐక్యతను చాటాలి.. సీసీ కెమెరాలకు ప్రాధాన్యత మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి. దీపం పెట్టేటప్పుడు.. జాగ్రత్త. హుండీ లడ్డు దొంగతనాలు అనేక చోట్ల జరుగుతున్నాయి. కెమెరాలు ఉంటే దొంగలు ఆ ప్రాంతానికి రారు. వస్తే కెమెరాలకు చెక్కుతారు. అగ్ని ప్రమాదాల నివారణకు నీరు ఇసుక అందుబాటులో ఉంచాలి. జూదం ఆడకూడదు మత్తు పదార్థాలు తీసుకోవద్దు. రాత్రి సమయంలో 11.తర్వాత యువకులు రోడ్ల పైన గల్లీలలో తిరగకూడదు. నియమ్మ నిబంధనలు పాటించకుంటే. తగిన చర్యలు తీసుకోబడతాయి.

## నిర్మల్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో సెప్టెంబర్ 13:--** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS తెలిపారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో సెప్టెంబర్ 13:--** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించ ుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారం, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని, ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## విశ్వబ్రాహ్మణ పీఠం కరీంనగర్ జిల్లా బాధ్యులుగా నారోజు శంకరాచారి

- సామాజిక సేవకు గుర్తింపుగా బాధ్యతలు




**బెజ్జంకి, సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులుగా నారోజు శంకరాచారి ఎంపిక కావడంతో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామస్తులు, విశ్వబ్రాహ్మణ సమాజం హర్షం వ్యక్తం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు సివిల్స్‌పై అవగాహన కల్పిస్తూ ఉచిత శిక్షణ అందిస్తున్నారని తెలిపారు.'నా గమ్యం ఐఏఎస్' పుస్తక రచయితగా గుర్తింపు నారోజు శంకరాచారి రచించిన 'నా గమ్యం ఐఏఎస్' పుస్తకం తెలుగు మాధ్యమ విద్యార్థులకు సివిల్స్‌పై అవగాహన కల్పించే కరదీపికగా నిలుస్తోందన్నారు. ఆయన శిక్షణతో పలువురు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు.కొత్త బాధ్యతలతో సామాజిక, విద్యా సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ శంకరాచారికి గ్రామస్తులు, విశ్వబ్రాహ్మణ సమాజ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ యాదవ్ కు ఘన సన్మానం



**మద్దూరు సెప్టెంబర్ 13, ప్రజా వాణి,** మండలంలోని జాలపల్లి గ్రామ ఉప సర్పంచ్ మరియు జాలపల్లి కాంగ్రెస్ నాయకులు జాలపల్లి గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్ తెలంగాణ సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడిన సందర్భంగా శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరుశరామ్ గౌడ్,జగన్మోహన్ రెడ్డి,కనకాంబ్రమ్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ లింగాల సాగర్, యాదగిరి పోతిరెడ్డి,సత్యం,రాజు యాదవ్,రాకేష్ యాదవ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే చిరునామా.. ప్రజలే కుటుంబం!

- పదవి పెరిగినా.. ఒదిగి నడిచే నాయకత్వం। ప్రజల సంతోషాన్నే తన సంతోషంగా భావిస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్.
- ప్రతి ఒక్కరికి వినాయ క చవితి శుభాకాంక్షలు తెలిపిన. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి సమ్మయ్య గౌడ.



**కేసముద్రం సెప్టెంబర్ 13,ప్రజావాణి.**నాయకత్వానికి అసలైన కొలమానం పదవి కాదు.. ప్రజల మధ్య ఎంతగా నిలిచారన్నదే! హోదా వచ్చిన తర్వాత దూరం పెంచుకోవడం కాదు.. బాధ్యత పెరిగిన కొద్దీ ప్రజలకు మరింత చేరువ కావడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం. ఈ ఆలోచనకు దగ్గరగా సాగుతున్న వ్యక్తిత్వం కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్. సాధారణ కార్యకర్తగా ప్రజల్లో కలిసిపోయే స్వభావం నుంచి మండల పార్టీ అధ్యక్షుడి బాధ్యతల వరకు వచ్చిన ఆయన ప్రయాణంలో కనిపించేది ఒకటే.. పదవిలో హోదా ఉన్నా.. వ్యవహారంలో మాత్రం అదే వినయం. గ్రామానికి వెళ్లినా, కార్యకర్తను కలిసినా, సామాన్యుడిని పలకరించినా ఆత్మీయతకు పెద్దపీట వేయడం ఆయనకు ప్రత్యేకతగా మారింది.

**ప్రజల మధ్యే నాయకత్వం.. ఆప్యాయతే ఆయుధం!**

రాజకీయాల్లో పదవులు మారుతుంటాయి.. కానీ ప్రజలతో ఏర్పడిన అనుబంధం మాత్రం నిలిచిపోతుంది. ఈ విషయాన్ని ఆచరణలో చూపించే ప్రయత్నం సమ్మయ్య గౌడ్ చేస్తున్నారనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది.

ప్రజల సమస్యలను వినడం, అవసరమైన సందర్భాల్లో తనవంతు సహకారం అందించడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండడం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి."నాయకుడు ప్రజల మధ్య ఉంటేనే.. ప్రజలకు నాయకుడిపై నమ్మకం పెరుగుతుంది" అనే భావన ఆయన వ్యవహారశైలిలో కనిపిస్తోందని వారు పేర్కొంటున్నారు.

**పండుగలోనూ ప్రజా సంక్షేమ సందేశమే!**

వినాయక చవితి సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి కుటుంబానికి సమ్మయ్య గౌడ్ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.ఉత్సవ కమిటీలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇవ్వడంతో పాటు.. పండుగలు ప్రజలను కలిపే వేదికలుగా మారాలని ఆకాంక్షించారు. పండుగలో సంబరం ఉండాలి.. సమాజంలో సోదరభావం మరింత బలపడాలి అన్నదే ఆయన సందేశంగా నిలిచింది.

**రైతు బాగుంటేనే.. గ్రామం బాగుంటుంది!**

కేసముద్రం మండల జీవనాడి వ్యవసాయం. అందుకే రైతుల గురించి ప్రస్తావించకుండా మండల అభివృద్ధిని మాట్లాడలేమన్నట్టుగా సమ్మయ్య గౌడ్ తన శుభాకాంక్షల్లో రైతన్న సంక్షేమాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.గతంలో ఎల్నినో ప్రభావంతో ఎదురైన కష్టాలను గుర్తుచేస్తూ.. ప్రస్తుతం వర్షాలతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోవడం రైతులకు ఆశలు నింపుతోందన్నారు. ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండి రైతు ఇంట ఆనందం.. ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

**అధికారులతో సమన్వయం.. ప్రజలకు మేలు!**

ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయ నాయకత్వం, ప్రజలు, అధికారులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగితేనే మంచి ఫలితాలు వస్తాయి. ఈ సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించాలనే దృక్పథాన్ని సమ్మయ్య గౌడ్ వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ యంత్రాంగం చేపట్టే ప్రజా కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని, గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఉంటేనే అభివృద్ధి కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని ఆయన పేర్కొనడం బాధ్యతాయుతమైన నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది.సమ్మయ్య గౌడ్ వ్యవహారశైలిని గమనిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. పదవి పెరిగిందంటే ప్రజలకు దూరం కావడం కాదు.. ప్రజల కోసం మరింత బాధ్యత తీసుకోవడం.

ప్రజల సంతోషాన్ని తన సంతోషంగా భావిస్తూ, అవసరమైన వేళ తనవంతు సహకారం అందిస్తూ ముందుకు సాగితేనే రాజకీయ పదవికి నిజమైన అర్థం వస్తుందనే సందేశాన్ని ఆయన తన ఆచరణ ద్వారా చాటుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వినాయకుడి కృపతో కేసముద్రం మండల ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, రైతుల పంట పొలాలు పచ్చగా కళకళలాడాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు.

# మట్టితో 'మహా గణపతి'... అర్వణపల్లి బుజ్జాయిల సృజనాత్మకతకు గ్రామం ఫిదా!

- పెద్దలకు ఆదర్శంగా నిలిచిన చిన్నారులు.
- రసాయన రంగుల వద్దు.. మట్టి గణపతే ముద్దు.
- పిల్లల ఆలోచనకు అర్వణపల్లి ఫిదా.. హారతులిచ్చి అభినందించిన గ్రామస్థులు.





**కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రజావాణి.**ఆ పసి మనసుల్లో పర్యావరణం పై ఎంతటి ప్రేమ దాగుందో.. ఆ చిన్నారి చేతుల్లో ఎంతటి సృజనాత్మకత ఉందో అర్వణపల్లి గ్రామం కళ్లారా చూసింది. వినాయక చవితి వేడుకల వేళ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి ), కెమికల్ రంగుల విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు కలుషితమై ప్రకృతి మూగబోతోందని ఆ చిన్నారులు ఆవేదన చెందారు. కేవలం బాధపడి ఊరుకోలేదు.. తామే స్వయంగా రంగంలోకి దిగి ప్రకృతిని కాపాడే 'పర్యావరణ సైనికులు'గా మారారు.

**చిన్నారుల సృజన.. భక్తి శ్రద్ధల భజన!**

గ్రామానికి చెందిన చీర నందన్, నేరాళ్ల రఘువేంద్ర, గంధసిరి నిహారిక, కొనగొండ త్రిలోక్య అనే చిన్నారులు ఎంతో భక్తి శ్రద్ధలతో, స్వచ్ఛమైన మట్టితో ఒక అద్భుతమైన వినాయక విగ్రహాన్ని తయారు చేశారు. రసాయనాల వాసన లేని, హానికర రంగులు లేని ఈ 'మట్టి గణపతి'ని చూసి గ్రామస్థులు మురిసిపోయారు. "మేం చేసిన వినాయకుడు నిమజ్జనం తర్వాత తిరిగి మట్టిలోనే కలిసిపోతాడు.. ఎవరికీ హాని చేయడు" అని ఆ బుజ్జాయిలు చెబుతుంటే పెద్దలు సైతం ఆశ్చర్యపోయారు.

**పిల్లలపై కురిసిన ప్రేమల జల్లు!**

ఈ చిన్నారుల గొప్ప ఆలోచన, శ్రమ అర్వణపల్లి గ్రామాన్ని కదిలించింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు ఆ పిల్లల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. కొందరు పిల్లలను ఎత్తుకుని ముద్దాడగా, మరికొందరు దిష్టి తీసి వారిపై ప్రేమను కురిపించారు. "మా పిల్లలు పెద్దలకే ఆదర్శంగా నిలిచారు" అంటూ గ్రామం మొత్తం పండగ వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరూ ఈ మట్టి గణపతులనే పూజించాలని, ప్రకృతిని కాపాడాలని ఈ చిన్నారులు ఇచ్చిన పిలుపు ఇప్పుడు అందరి హృదయాలను తాకింది.

# విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆరాధనకు వేళాయెను

- భక్తిశ్రద్ధలతో వినాయక చవితి..
- గణపతి ఆరాధనలో అంతర్లీనంగా సామాజిక సందేశం







**మంథని నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 13 ప్రజావాణి:**హిందూ పంచాంగం ప్రకారం భాద్రపద శుక్ల చవితి రోజున జరుపుకునే వినాయక చవితి పండుగకు విశిష్టమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది.ఏ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా గణపతి ని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. విఘ్నాలను తొలగించి, జ్ఞానం, బుద్ధి, ఐశ్వర్యం ప్రసాదించే దేవుడిగా వినాయకుడిని భక్తులు కొలుస్తారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తారు.

గణనాథుడి ఆవిర్భావం

పురాణాల ప్రకారం పార్వతీదేవి తన దేహంలోని నలుగుపిండితో బాలుడిని సృష్టించి ద్వారపాలకుడిగా నియమించింది. శివుడు వచ్చినప్పుడు బాలుడు ఆయనను అడ్డుకోవడంతో జరిగిన సంఘటనల అనంతరం గజముఖాన్ని అమర్చి బాలుడికి పునర్జీవం ప్రసాదించినట్లు పురాణ కథనం. దీంతో ఆయన గజాననుడు, ఏకదంతుడు, లంబోదరుడు, గణనాథుడు, విఘ్నేశ్వరుడు వంటి అనేక నామాలతో ప్రసిద్ధి చెందాడు.

విద్యకు,జ్ఞానానికి ప్రతీక

వినాయకుడు విద్య, విజ్ఞానం, వివేకానికి ప్రతీకగా భావిస్తారు. విద్యార్థులు పరీక్షలు, కొత్త విద్యా కార్యక్రమాలు ప్రారంభించే సమయంలో గణపతిని ప్రార్థించడం ఆనవాయితీ. బుద్ధి, సిద్ధి, వినయాన్ని ప్రసాదించే దేవుడిగా గణపతిని ఆరాధిస్తారు. అందుకే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు తమ పనులు విజయవంతం కావాలని గణపతిని భక్తితో పూజిస్తారు.

పత్రి పూజకు ప్రత్యేకత

వినాయక చవితి పూజలో పత్రికి విశిష్ట స్థానం ఉంది. సంప్రదాయంగా వివిధ రకాల పత్రాలతో గణపతిని పూజిస్తారు. ప్రకృతిలో లభించే ఆకులు, పుష్పాలు, ఫలాలను వినియోగించడం ద్వారా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ గుర్తుచేస్తుంది.

పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ ప్రాధాన్యాన్ని కూడా పత్రి పూజ ప్రతిబింబిస్తుంది.

ఉండ్రాళ్లు, కుడుములతో నైవేద్యం

వినాయకుడికి ఉండ్రాళ్లు, కుడుములు, మోదకాలు తదితర నైవేద్యాలను సమర్పించడం సంప్రదాయం. ముఖ్యంగా మోదకాన్ని గణపతికి ఎంతో ఇష్టమైన ప్రసాదంగా భక్తులు భావిస్తారు. కుటుంబ సభ్యులంతా కలిసి పూజ నిర్వహించి ప్రసాదాన్ని పంచుకోవడం ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడతాయి.

సామూహిక ఉత్సవాలకు వేదిక

వినాయక చవితి కేవలం ఇంటి పూజకే పరిమితం కాకుండా సామూహిక ఐక్యతకు వేదికగా మారింది.కాలనీలు, గ్రామాలు,పట్టణాల్లో యువత,మహిళలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణపతి మండపాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకుంటారు.

పర్యావరణ హితమే ప్రస్తుత అవసరం

వినాయక విగ్రహాల తయారీలో మట్టి, సహజ రంగులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉండటంతో పర్యావరణహిత గణపతుల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, నదులు కలుషితం కాకుండా అధికారులు సూచించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

భక్తితో పాటు బాధ్యత

వినాయక చవితి భక్తి, సంప్రదాయాలతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుచేస్తుంది. ఉత్సవాల సందర్భంగా శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ అంతరాయం, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల్లో అగ్నిప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు విద్యుత్ కనెక్షన్లను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలందరూ పరస్పర సహకారంతో పండుగను ప్రశాంతంగా నిర్వహించాలి.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకుంటూ భక్తులు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

# బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీకే పరిమితం

- ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్: దేవులపల్లి యాదగిరి

**నంగునూరు, సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని, భవిష్యత్తులో ఆ పార్టీ ఉనికి మాక్ అసెంబ్లీ కార్యక్రమాలకే పరిమితమయ్యే పరిస్థితి ఉందని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ ఆలకుంట మహేందర్ విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు పార్టీని ప్రజల్లో నిలబెట్టుకునేందుకు హడావుడి, ఆర్భాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారే తప్ప ప్రజా సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్



నాయకులు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నిర్వహిస్తున్న మాక్ అసెంబ్లీ కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ ప్రచారానికే పరిమితమవుతున్నాయని విమర్శించారు. ప్రజల మధ్యకు వెళ్లి వాస్తవ పరిస్థితులను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రతిపక్ష నాయకులు మీడియా సమావేశాలు, రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, ఉద్యోగుల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల భవిష్యత్తును నాయకుల ప్రకటనలు కాకుండా ప్రజల తీర్పే నిర్ణయిస్తుందని వారు అన్నారు. బీఆర్ఎస్ గత పాలన, ప్రస్తుత రాజకీయ వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం ఇస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఆర్భాటాలకు స్వస్తి పలికి నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని సూచించారు.

# బీఎంఎస్ బలోపేతంలో కార్యకర్తలు భాగస్వాములు కావాలి.....రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్

- బీఎంఎస్ జిల్లా కో కన్వీనర్ గా మండవ మధు



**కోదాడ సెప్టెంబర్ 13,ప్రజావాణి :** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని బీఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పట్టణంలో జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం బీఎంఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. కార్మికులు లేనిదే ఏ వ్యవస్థ ముందుకు సాగదని, దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్మికులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం సూర్యాపేట జిల్లా కో-కన్వీనర్‌గా కోదాడకు చెందిన మండవ మధును, కోదాడ ట్రావెల్స్ యూనియన్ కోదాడ కన్వీనర్‌గా బూర రమణను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మధు, రమణ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్, జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు బూర శ్రీకాంత్, వినయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా కమిటీపై రాష్ట్ర అధ్యక్షుడికి వినతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం, సేవా సంకల్ప అభియాన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్టీ మోర్చా ప్రభారీ వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కల్యాణ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరేందర్ గౌడ్తో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, గిరిజన ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రాము నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడంతో పాటు, జిల్లాలోని ప్రతి మండలానికి ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్‌కు వివరించారు. మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ



కార్యక్రమాలను గిరిజన గ్రామాలు, తండాల స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్టీ మోర్చా కమిటీ పూర్తి కావడం, మండల అధ్యక్షుల నియామకం వంటి విషయాలను రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఆయా అంశాలపై మండల అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గిరిజనుల సమస్యలు, సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, రహదారులు, తాగునీరు తదితర



అంశాలపై గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. మెదక్ జిల్లాలో ఎస్టీ మోర్చాను మరింత బలోపేతం చేసి, ప్రతి మండలంలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో గిరిజన ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎస్టీ మోర్చా నాయకులు నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శులు ముడావత్ కుమార్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్తో పాటు మండల అధ్యక్షులు, ఎస్టీ మోర్చా నాయకులు, రాష్ట్ర పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై ప్రవీణ్ కుమార్.

- కృష్ణా నదిలో నిమజ్జనానికి వెళ్లే మఠంపల్లి రోడ్డులో గుంతల పూడ్చివేత.




**హుజూర్నగర్ సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజక వర్గ మఠంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో రాబోయే వినాయక నిమజ్జన వేడుకలను దృష్టిలో ఉంచుకుని ఆదివారం రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. హుజూర్‌నగర్ నుండి కృష్ణా నది మఠంపల్లి బ్రిడ్జి వరకు ఉన్న మార్గంలో వాహనదారులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మఠంపల్లి ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. హుజూర్‌నగర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఈ మార్గంలో ఉన్న గుంతలను పూడ్చివేసి, మైనర్ ప్యాచ్ పనులను విజయవంతంగా పూర్తి చేయించారు. గణేష్ నిమజ్జన యాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి హరిజన మత్స్య శాఖ సొసైటీ ఎన్నికల్లో విజయం



**మంచిర్యాల నియోజకవర్గం. ప్రజావాణి సెప్టెంబర్ 13** దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి హరిజన మత్స్య శాఖ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షులు మొదంపల్లి లింగయ్య గారు, ఉపాధ్యక్షులు కుశానపల్లి రాజం, ప్రధాన కార్యదర్శి కుశానపల్లి నర్సయ్య, డైరెక్టర్లు రాజయ్య, రాజలింగు గార్లు మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు ఎన్నికల్లో నూతనంగా గెలిచిన వారందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల అశోక్ , ఉప సర్పంచ్ ఊరటి వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ కొట్టే సత్తయ్య , మార్కెట్ కమిటీ తాజా మాజీ డైరెక్టర్స్ కొట్టే శ్రీనివాస్ బండ రాకేశ్,ఝఎం డైరెక్టర్ జాడి పోచయ్య అంబేద్కర్ సంఘ సభ్యులు కుష్ణపల్లి చిన్నయ్య శేర్ల మురళి కుశనపల్లి రంజిత్ కుష్ణపల్లి పెద్ద చిన్నయ్య గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కట్టు కాలువ నుంచి పెద్ద చెరువులకు నీరు

- రైతుల్లో ఆనందం..పసుపు కుంకాలతో పూజలు
- ఎమ్మెల్యే మురళి నాయక్ కు రుణపడి ఉంటాం..
- నెల్లికుదురు రామన్నగూడెం రైతులు

**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా లోని నెల్లికుదురు, రామన్నగూడెం పెద్ద చెరువుతోపాటు గొలుసుకట్టు చెరువులన్నిటికీ ప్రధాన జీవనాడి కట్టు కాలువకు ఎమ్మెల్యే డా.మురళి నాయక్ సుమారు రూ.40 లక్షలు మంజూరు చేయించి పూడిక తీయించి మరమ్మతు చేయించారు. దీంతో కట్టు కాలువ నుంచి పెద్ద చెరువుకు నీరు ప్రవహించడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత బాలాజీ నాయక్, రావుల సతీష్ ఆధ్వర్యంలో రైతులు ఆదివారం కట్టు కాల్వ వద్దకు వెళ్లి కాల్వ ప్రవాహ జలానికి పసుపు కుంకాల తో పూజలు చేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మురళి నాయక చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు మాట్లాడుతూ రైతుల కష్టాలు తీర్చడానికి ఎన్నికల ముందు ఎమ్మెల్యే మురళి నాయక్ మాట ఇచ్చి పట్టువదలని విక్రమార్కుడి లా సంబంధిత మంత్రి వద్దకు వెళ్లి సమాలోచనలు చేసి నిధులు విడుదల



చేయించారన్నారు. పనులు ప్రారంభించి ఆసాంతంవరకు ఎప్పటికప్పుడు పూడికతీత పనులను పరుగులు పెట్టించారని దీంతో వేగంగా కాలువ పనులు పూర్తయి చెరువులోకి నీరు వస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన కర్షకుల కట్టు కాలువ మరమ్మతు కల నెరవేరడంతో రైతుల ముఖాల్లో చిరునవ్వులు తొణికి సలాడుతున్నాయని,ఎమ్మెల్యే మురళి నాయక్ కు రుణపడి ఉంటామన్నారు. కట్టు కాలువతో



పెద్ద చెరువు నుండి దాని ద్వారా అనేక గొలుసు కట్టు చెరువులు నిండుతాయని దీంతో వందలాది ఎకరాల సాగు భూములు పచ్చని పంటలతో కళకళలాడుతాయన్నారు. బావుల్లో సైతం భూగర్భ జలాలు పెరిగి అటు సాగు,ఇటు త్రాగు నీటి సమస్య ఉత్పన్నం కాదని తెలిపారు. కార్యక్రమంలోకాచికల్ సర్పంచి ఇట్టె లీలా దేవేందర్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ రావుల సతీష్, కాంగ్రెస్ మండల యూత్ నేత మద్ది రాజేష్,కుమ్మరి కుంట్ల మౌనేందర్,వీరేష్ రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రామేశ్వర్‌పల్లి, అయ్యవారిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నూతన కమిటీల ఎన్నిక



**భిక్కనూర్ సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** భిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పీఏసీఎస్ చైర్మన్ శ్రీ బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భిక్కనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నరేందర్‌రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శ్రీరామ్ వెంకటేష్ గారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మద్ది కృష్ణారెడ్డి ని రామేశ్వర్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే భిక్కనూర్ మండల జనరల్ సెక్రటరీగా శ్రీ బత్తిని రాజేందర్, రామేశ్వర్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ ఒల్లెపు శశికుమార్, బీసీ సెల్ అధ్యక్షులుగా శ్రీ ధర్మస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా శ్రీ గడ్డం లింగం, కిసాన్ సెల్ అధ్యక్షులుగా శ్రీ పైల్ల రమేష్‌రెడ్డిని నియమించారు. అదేవిధంగా అయ్యవారిపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని కూడా ఏర్పాటు చేశారు. గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ బర్లా పెంటయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీ బర్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ లస్మయల స్వామి, కార్యదర్శిగా శ్రీ బర్ల స్వామి, కోశాధికారిగా శ్రీ బుచ్చయ్యలను నియమించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీలు సమష్టిగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ ఏనుగు శ్రీనివాసరెడ్డి, వీడీసీ అధ్యక్షులు శ్రీ మద్ది సూర్యకాంత్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీమతి చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ శ్రీ వినోద్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీ నాగర్తి రమేష్‌రెడ్డి, ఎండోమెంట్ డైరెక్టర్ శ్రీ నాగర్తి రమేష్‌రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ తక్కల బాపురెడ్డి, శ్రీ కందడి బాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడినే పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుదాం

- నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులకు మట్టి గణపతుల పంపిణీ
- రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పర్యావరణానికి ముప్పు: సాయి శ్రీనివాస్

**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 13 (మన సమగ్ర ప్రజావాణి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆర్మూర్ పట్టణంలో చౌలా సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ సభ్యుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు చౌలా సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన గణపతి విగ్రహాల వల్ల పర్యావరణంతో పాటు జలవనరులు తీవ్రంగా కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజాన్ని చైతన్యపరిచే పాత్రికేయుల ద్వారా పర్యావరణ




పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ హితమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేసి, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంగమోహన్, ప్రధాన కార్యదర్శి మ్యాకల దినేష్ కుమార్, షికారి శ్రీనివాస్, మంచిర్యాల నరేందర్, గడ్డడి అరుణ్, తిరుపతి, గణేష్ గౌడ్, శ్రావణ్, కర్త ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై రైతులు ధర్నా..

● ఈ సమస్యను పరిష్కరించకపోతే మరింత ఉధృత చేస్తాం




నారాయణఖేడ్,సెప్టెంబర్ 13,( ప్రజావాణి) నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రంలో రోడ్డు పై రైతులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని పంటలకు అత్యవసరంగా నీరు అందాల్సిన సమయంలోనే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎకరాల కొద్ది పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ కష్టార్జితం కళ్లముందే నాశనం అవుతుందని ఆవేదనతో రైతులు ఆందోళనకు దిగారు.రైతులు ఆరోపిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కరెంటు ఇవ్వక పంటలు ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు మండిపడ్డారు.నిరంతరాయ విద్యుత్ హామీ ఏమైంది. కనీసం 7 గంటల కరెంటు కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకుఅని నిలదీశారు.పంటలు ఎండిపోతుంటే, గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ 24 గంటల కరెంటు ఇస్తే, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 12 గంటల్లోనే కోత విధిస్తూ కేవలం 7 గంటలే ఇస్తోందని, అందులోనూ లో ఓల్టేజ్ సమస్య వేధిస్తోందని రైతులు అన్నారు. ఓల్టేజ్ సమస్యను వెంటనే తీర్చాలని, కోతలు లేని నిరంతరాయ విద్యుత్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలి

● వినాయక చవితి శుభాకాంక్షలు ● జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్



మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 13 (సంగారెడ్డి ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధిసంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించాలని ఎస్పీ సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డీజేలు, లౌడ్‌స్పీకర్ల విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. యువత అత్యుత్సాహానికి దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారని, నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ పారితోష్ పంకజ్ కోరారు.

# ప్రజలను అవమానించేలా బీఎల్ఓ ప్రవర్తన



దండేపల్లి, సెప్టెంబర్ 13 (సక్రమ ప్రజావాణి):దండేపల్లి మండలం మేదరపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఎస్ఐఆర్ దరఖాస్తుల పరిశీలన సందర్భంగా ఓ బీఎల్ఓ ప్రజలను అవమానించేలా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల సమక్షంలో కుర్చీపై కాళ్లు పెట్టుకుని కూర్చోవడంతో అక్కడికి వచ్చిన ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# కనుకుల నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధూకర్




రామగిరి,సెప్టెంబర్ 13రామగిరి మండలంలోని సుందిల్ల గ్రామానికి చెందిన కనుకుల నారాయణ ఇటీవల మృతి చెందగా, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి నారాయణ మృతికి గల కారణాలను ఆయన కుమారుడు కనుకుల కిరణ్ ని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాసరి రాజ లింగు,గ్రామ శాఖ అధ్యక్షుడు బొగిరి భాస్కర్,వార్డు సభ్యులు ఎరుకల చందు,స్థానిక నాయకులు,గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చేపలు ఉన్న చెరువులో వినాయక నిమజ్జనం అడ్డుకుంటాం

● ధ్వంసలాపూరం పెద్ద చెరువు మత్స్యకారులు




ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి చేపల పెంపకం జరుగుతున్న ధ్వంసలాపూరం పెద్ద చెరువులో మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించకుండా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని కొత్తగూడెం మత్స్యకారుల సొసైటీ సభ్యులు పగడాల మల్లేష్ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిమజ్జనం వల్ల చేపలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చెరువులో చెపల పెంపకానికి ప్రభుత్వాని పన్ను చెల్లిస్తున్నామని చెరుపై ఆదారాపడి సుమారు 80 కుటుంబాల వారు జీవిస్తున్నారని చెరువులో చెపల పెంపకానికి సభ్యులు ఒక్కొక్కరు లక్ష పైన అప్పులు తెచ్చి సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసామని, గతంలో ఖమ్మం నగరంలోని కలుషిత నీరు చెరువు లోకి రావడంతో టన్నుల కొద్దీ చేపలు చనిపోవడం జరిగిందని గత మూడు సంవత్సరాలుగా చేపలు పట్టెందుకు వీలులేకుండా మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చెరువంతా గుర్రపుడెక్కతో నిండిపోయిందని మత్స్యకారులు తలపట్టుకుంటుంటే ఇప్పుడు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేస్తే విగ్రహిల వల్ల చెరువులో నీళ్ళు విషపూరితమై చేపలన్ని మృత్యువాత పడతాయని మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాకధం ఏర్పడుతుందని అదేవిధంగా విగ్రహాలలో ఉండే ఇనుప సువ్వలు మత్స్యకారులకు కుచ్చుకొనె ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు.పంట పోలాలకు మూగజీవాలకు నిమజ్జనం వలన ప్రమాదమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు వాడే గ్రౌండ్ వాటర్ విషపూరితమయ్యే ప్రమాదం లేకపోలేదని అన్నారు. ప్రభుత్వం వినాయక నిమజ్జనం ధ్వంసలాపూరం పెద్ద చెరువు కాకుండా వేరే ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు. చేపలు ఉన్న చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాల్సి వస్తే, ముందుగా మత్స్యకారుల కు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకుండా చెరువులో నిమజ్జనం చేపడితే తాము నిమజ్జనాన్ని అడ్డుకుంటామని ధ్వంసలాపూరం మత్స్యకారుల కొత్తగూడెం సొసైటీ సభ్యులు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ జీవనోపాధికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు పగడాల శ్రీను, కార్యదర్శి పోతురాజు వెంకటేశ్వర్లు, సభ్యులు నాగటి శేషయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, రాంబాబు, చాగంటి శ్రీను, దుగ్యాల వెంకన్న, గొడుగు రాము, నాగటి వెంకన్న, పగడాల వెంకటేశ్వర్లు, లింగనబోయిన బాబు, నాగటి హనుమంతరావు, సలెంద్ర గోపి, మాకనబోయిన పార్వతి, దంతాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొలువుదీరనున్న గణపయ్యలు

● భక్తి శ్రద్ధలతో స్వాగతానికి సిద్ధమైన భక్తులు.




ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):- విఘ్నాలు తొలగించే వినాయకుడు నేడు భూలోకానికి విచ్చేస్తున్నాడు. నేడు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గణనాథుడి ఆగమనానికి ఘనంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. గల్లీ గల్లీలో, వాడ వాడలో మండపాలు సిద్ధమయ్యాయి. ఇంటింటా మట్టి గణపయ్యలను పూజించేందుకు భక్తులు సిద్ధమయ్యారు.మట్టితో చేసిన గణపతినే పూజించడం శ్రేష్టమని పండితులు చెబుతున్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడినే ప్రతిష్టించాలని అధికారులు పిలుపునిస్తున్నారు. ఉదయాన్నే శుభ ముహూర్తంలో గణపతిని ఇంటికి తీసుకువచ్చి, గంగాజలంతో శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి కొలువుదీర్చాలి.

9 రోజులు.. 9 ప్రత్యేకతలు:

వినాయక నవరాత్రులు కేవలం పూజకే కాదు.. భక్తి, జ్ఞానం, క్రమశిక్షణకు ప్రతీక.

మొదటి రోజు (చవితి): ఆవాహనం, ప్రాణ ప్రతిష్ట, ఉండ్రాళ్లు, గరికతో తొలి పూజ. కోరికలు తీర్చమని వేడుకోవాలి.

రెండో రోజు: విద్యా గణపతిగా ఆరాధన. చిన్నారుల చేత పలకలపై ఓం శ్రీ గణేశాయ నమః అని రాయించాలి. చదువులో విజయం చేకూరుతుంది.

మూడో రోజు: ధనలక్ష్మి గణపతిగా పూజ. ఉద్యోగ, వ్యాపార అభివృద్ధికి పసుపు, కుంకుమలతో అర్చన చేయాలి.

నాలుగో రోజు: ఆరోగ్య గణపతిగా భావించి, 21 రకాల ఆకులతో పూజ చేస్తే ఆరోగ్య సమస్యలు తొలగుతాయని నమ్మకం.

ఐదో రోజు: సంతాన గణపతిగా పూజ. దంపతులు జంటగా పూజిస్తే సంతాన భాగ్యం కలుగుతుందని ప్రతీతి.

ఆరో రోజు: శత్రు సంహార గణపతిగా కొలిస్తే, శత్రు బాధలు, గ్రహ దోషాలు తొలగుతాయని పండితుల మాట.

ఏడో రోజు: వివాహ గణపతిగా పూజ. పెళ్లి కాని యువతీ యువకులు పూజిస్తే త్వరగా వివాహం జరుగుతుందని నమ్మకం.

ఎనిమిదో రోజు: దుర్గా గణపతిగా అలంకరించి శక్తి పూజ చేయాలి. అన్నదానం, వస్త్రదానం చేయడం మంచిది.

తొమ్మిదో రోజు: మహా గణపతిగా చివరి పూజ. లడ్డూ నైవేద్యం, నిమజ్జనంతో వీడ్కోలు పలుకుతూ.. మళ్లీ రావయ్యా బాప్పా అంటూ భక్తితో సాగనంపాలి.

ఈ 9 రోజులు డీజేలకు దూరంగా, భక్తి పాటలు, భజనలతో, పర్యావరణాన్ని కాపాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కాకుండా మట్టి విగ్రహాలతో పండుగను జరుపుకోవాలి. పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాల విలువను తెలియజేయాలి. అదే నిజమైన గణపతి పూజ.గణపతి బప్పా మోరియా!

Score: ములుగు జిల్లా ప్రతినిధి గొల్లపెల్లి శ్రీకాంత్

# సంగారెడ్డిలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ గట్కా సెలెక్షన్స్ అట్టహాసంగా




సెప్టెంబర్ 13, (ప్రజావాణి )సంగారెడ్డి: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని మైత్రి గ్రౌండ్‌లో గట్కా క్రీడా సెలెక్షన్స్ అట్టహాసంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు గట్కా క్రీడాకారుల ఎంపికలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తదుపరి దశకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 20న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న గట్కా క్యాంప్‌కు హాజరు కానున్నారని గట్కా అసోసియేషన్ ఆఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కిండిదొడ్డి ప్రేమ్ కుమార్మరియు వైపు ప్రెసిడెంట్ యం. ధర్మేందర్ తెలిపారు. అదేవిధంగా గట్కా జూనియర్, సీనియర్ విభాగాల్లో రాష్ట్రస్థాయి సెలెక్షన్స్ కూడా నిర్వహించారు. రాష్ట్రస్థాయి సెలెక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారు. వీరు సెప్టెంబర్ 28, 29 తేదీల్లో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి గట్కా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో సాయి కుమార్, రాజు మాస్టర్, శాస్త్రి మాస్టర్ పాల్గొని ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గట్కా అసోసియేషన్ ఆఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కిండిదొడ్డి ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్, తిప్పన, ట్రెజరర్ కిషోర్ ప్రత్యేకంగా కృషి చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ కుమార్, అనుముల తికారం సహకారం అందించారు. ఈ సందర్భంగా గట్కా అసోసియేషన్ ఆఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కిండిదొడ్డి ప్రేమ్ కుమార్ ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ క్యాంప్‌కు ఎంపికైన క్రీడాకారులు ఎల్‌బీ స్టేడియంలో జరిగే క్యాంప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయికి ఎంపిక కావాలని, జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన క్రీడాకారులు జమ్మూ కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించి సంగారెడ్డి జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు ఎస్సై హరిత బదిలీ

● పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా బదిలీ వీడ్కోలు కార్యక్రమం

● హరిత సేవలను కొనియాడిన సీఐ మురళి



ముదిగొండ సెప్టెంబర్ 13 ప్రజావాణి ప్రతినిధి ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించి ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అవుతున్న గుమ్మడి హరితకు పోలీస్‌స్టేషన్‌లో వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళి, ఎస్సైలు కృష్ణ ప్రసాద్, అశోక్‌తో పాటు ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా హరిత అందించిన సేవలను అభినందించారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించారని తెలిపారు. బదిలీపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు వెళ్తున్న ఆమెకు భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేబుల్ వైర్ దొంగతనం చేసిన పాత నేరస్తుడి అరెస్ట్: అడవిదేవులపల్లి ఎస్ఐశేఖర్

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 13 అడవిదేవులపల్లి:** వ్యవసాయ భూమిలో కేబుల్ వైర్ దొంగతనానికి పాల్పడిన పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అడవిదేవులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శేఖర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... ముదిమాణిక్యం గ్రామానికి చెందిన గువ్వల రామయ్య (తండ్రి: వెంకటేశ్వర్లు) తన వ్యవసాయ భూమిలో సుమారు 100 మీటర్ల కేబుల్ వైర్ దొంగతనం జరిగిందని ఈ నెల 10వ తేదీన అడవిదేవులపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి దరఖాస్తు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన



పోలీసులు, దొంగతనానికి పాల్పడిన పాత నేరస్తుడు పిల్లి

మణికంఠను ఆదివారం (సెప్టెంబర్ 13) అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, నిందితుడు పిల్లి మణికంఠ 2024లో కూడా కేబుల్ వైర్ దొంగతనం కేసులో జైలుకు వెళ్లొచ్చాడని ఎస్ఐ పేర్కొన్నారు. జైలు నుంచి వచ్చినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాకుండా మళ్లీ వరుస దొంగతనాలకు అలవాటు పడ్డాడని తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా రైతుల మోటార్ వైర్లను దొంగిలించినా, ఇతర అక్రమాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

# పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం






**భిక్కనూర్ సెప్టెంబర్ 13(ప్రజావాణి)** బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో 13వ వార్షికోత్సవం సందర్భంగా చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ పౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్, పెరమాళ్లు గౌడ్, ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చున్నారు. పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరూ పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, తిరుపతి గౌడ్, కుమ్మరి అశోక్, మెజీషియన్ సంతోష్. సురేష్ రెడ్డి, నవీన్, నాగరాజు, చత్రపతి ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు, వార్డ్ సభ్యులు భక్తులు పాల్గొన్నారుద

# పరిగి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై భగ్గుమన్న బట్లచందారం రైతులు..

- భూములు ఇస్తామని ఎప్పుడు చెప్పామో ఎమ్మెల్యే నిరూపించాలి..
- నిండు అసెంబ్లీలో అబద్ధాలు మాట్లాడడం సిగ్గుచేటు..
- ప్రాణాలు పోయినా సరే భూములు ఇచ్చేది లేదు..

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 13:**వికారాబాద్ జిల్లా దోమ మండలానికి చెందిన బట్లచందారం రైతులు పరిగి ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమ మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మూడు గ్రామాల రైతులు



స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఇటీవల అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను బట్లచందారం రైతులు తీవ్రంగా ఖండించారు. ?తాము ఎక్కడ, ఎప్పుడు భూములు ఇస్తామని చెప్పామో ఎమ్మెల్యే నిరూపించాలని రైతులు సవాల్ విసిరారు. నిండు అసెంబ్లీ సాక్షిగా ఇలాంటి అబద్ధపు మాటలు మాట్లాడడానికి కొంచెం కూడా సిగ్గుండాలనిపించడం లేదా అని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము భూములపై ఆధారపడి జీవిస్తున్నామని, ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇస్తున్నామంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. తమ ప్రాణాలు పోయినా సరే, ఏ పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేది లేదంటూ రైతులు తేల్చిచెప్పారు.

ఎమ్మెల్యే ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకుని, అసత్య ప్రచారాలు మానివేయాలని హెచ్చరించారు. ప్రాణాలు పోయినా భూములు ఇవ్వమని తేల్చి చెప్పడం జరిగింది.

## చేగుంట మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు: మాసుల శ్రీనివాస్-చేగుంట మాజీ ఎంపీపీ...

- చేగుంట మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు
- మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- చేగుంట మండల ప్రజలకు సుఖసంతోషాలతో ఉండాలి
- చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చేగుంట మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం,సుఖసంతోషాలు వెల్లివిరియాలని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆకాంక్షించారు. వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. విఘ్నేశ్వరుడి కృపతో చేగుంట మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆకాంక్షించారు.

# పేట్రేగిపోతున్న ఎక్సైజ్ కమిషనర్ అవినీతి అక్రమాలు

- ప్రభుత్వ నిబంధనలకు పాతర... కాసులు ఇచ్చిన వారికి పోస్టింగ్స్
- గంజాయి కేసులోనూ కమీషనర్ నాటకాలు...!
- కోటి రూపాయలిస్తే కోర్టును మోసం చేసిన వారిని కాపాడటమేనా?
- ఒక్క గంజాయి కేసు.. పంచనామా ఫోర్జరీలు.. కోట్ల రూపాయల బదలాయింపు
- ఈగల్ టీంలు పెట్టినా.. ఈ అవినీతి రాబందుల నుంచి రక్షణ ఏదీ?
- ఎక్సైజ్ కమిషనర్ తీరుపై రాచాల యుగంధర్ గౌడ్ ధ్వజం

**తేది::13/9/26:: బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, హైదరాబాద్...**ఇటీవల ఎక్సైజ్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.

ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచాల మాట్లాడుతూ..... రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తీవ్ర అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతని అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆయనను రాష్ట్రం నుంచి సాగనంపాలని డిమాండ్ చేశారు.

ఇటీవల జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తు డబ్బులు ఇచ్చిన వారికే మంచి పోస్టింగ్స్ ఇచ్చారని



విమర్శించారు. ఆయా పోస్టులను బట్టి ఒక్కో పోస్టుకు రూ. 30 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు ముడుపులు తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

ఈ అవినీతి బాగోతంలో కమిషనర్ తో పాటు మంత్రి సహాయకులు, గతంలో పనిచేసిన కొందరు ఉన్నతాధికారులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి రూ.కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. దీంతోపాటు ఖమ్మం జిల్లా భద్రాచలంలో ఏసి ఎన్ఫోర్స్ మెంట్ ఒక గంజాయి కేసును పట్టుకొని పంచనామ రిపోర్టుతో సహా ఇద్దరు నిందితులను సీఐకి అప్పగిస్తే, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇచ్చిన పంచనామాను సిఐ చింపేసి, ఇద్దరు నిందితుల్లో ఒక్కరినే చూపించి అధికారుల సంతకాలను తానే ఫోర్జరీ చేసి కోర్టుకు నివేదించారని పేర్కొన్నారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ విచారణ జరిపి కమిషనర్ గారికి రిపోర్టు చేస్తే కంటితుడుపు చర్యగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను అటాచ్ చేయడంతో పాటు సీఐని, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో కూడా సీఐని డిస్మిస్ చేయకుండా కమిషనర్ దాదాపు రూ. కోటి లంచం తీసుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుందన్నారు. ఫోర్జరీ సంతకాలు చేసిన సీఐపై ఎందుకు ఫోర్జరీ కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈమె గతంలో కూడా పట్టుకున్న గంజాయిని తక్కువగా చూపించి మిగిలిన గంజాయిని అమ్ముకుని రూ.కోట్లు దండుకున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు ప్రభుత్వం ఈగల్ టీమ్ లను ఏర్పాటు చేసి డ్రగ్స్ నివారణ చర్యల కోసం కృషి చేస్తుంటే... ఇలాంటి అవినీతి రాబందుల నుంచి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టించిన అవినీతి అధికారులను కమిషనర్ ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు.

ఎక్సైజ్ అధికారుల అవినీతి బాగోతానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమవద్ద ఉన్నాయని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, డిజి విజిలెన్స్ ను కలిసి పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని, అంతేకాకుండా రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న కమిషనర్ హరికిరణ్ ను తిరిగి ఆంధ్ర ప్రాంతానికి సాగనంపే వరకు బీసీ పొలిటికల్ జెఏసి పోరాటం సాగిస్తోందని స్పష్టం చేశారు. మరి ఎక్సైజ్ శాఖలో ఇంత జరుగుతున్న కూడా సంబంధిత శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు మౌనం వహిస్తున్నారని, ఇదంతా మంత్రికి తెలిసి జరుగుతుందా? తెలియకుండా జరుగుతుందా? బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, మహేందర్ నాయుడు, గోటూరి రవీందర్ గౌడ్, బత్తుల జితేందర్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, కృష్ణప్రసాద్, కవాలి శ్రీధర్, సారా సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ప్రజలకు మొలుగు ఆనంద్‌రావు వినాయక చవితి శుభాకాంక్షలు





**కూకట్పల్లి విలేజ్ (ప్రజావాణి) సెప్టెంబర్ 13** కూకట్‌పల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ప్రజలందరికీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొలుగు ఆనంద్‌రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో కూకట్‌పల్లి ప్రజల ఇళ్లలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను ప్రశాంతంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

# సెప్టెంబర్ 14న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం సెప్టెంబర్ 21కు వాయిదా

- హందాని MPDO అడవిదేవులపల్లి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 13**సెప్టెంబర్ 14వ తేదీ (సోమవారం), 2026న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం వినాయక చవితి పండుగ సందర్భంగా వాయిదా వేయబడింది. కావున దరఖాస్తుదారులు మరియు ప్రజలు ఈ మార్పును గమనించి, సెప్టెంబర్ 21వ తేదీ (సోమవారం), 2026న నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిందిగా హందాని MPDO అడవిదేవులపల్లి అని అన్నారు .

# భారీ వర్షం..తెగిన రోడ్డు వాహనాలు మళ్లింపు..

- తొర్రూరు మానుకోట రాకపోకలకు అంతరాయం



**ప్రజావాణి,నెల్లికుదురు:**భారీ వర్షంతో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం కాచికల్లు,రామన్నగూడెం శివారు ఏరియాలో తొర్రూరు నెల్లికుదురు ప్రధాన రహదారి తెగిపోయింది. దీంతో వాహనాలకు తీవ్ర అంతరాయం కలగడంతో తొర్రూరు మహబూబాబాద్ కు వెళ్లే వాహనాల



రాకపోకలను దారి మళ్ళించారు. బస్సులతో పాటు ఇతర వాహనాలు బొడ్లాడ స్టేజి మీదుగా బ్రాహ్మణ కొత్తపల్లి, నెల్లికుదురు మీదుగా జిల్లా కేంద్రం మహబూబాబాద్ కు వెళ్లి వస్తున్నాయి. తొర్రూరు మహబూబాబాద్ నేషనల్ హైవే మార్గం రోడ్డు పనులు జరుగుతున్న క్రమంలో వరద నీరు వెళ్లడానికి చిన్న మెమొరీ వేయడంతో భారీ వర్షం మూలంగా అందులో నీరు పట్టకపోవడం తో వరదకు రోడ్డు తెగిపోయింది.

రావిరాల స్టేజి వద్ద రోడ్డుపై భారీ వరద

రావిరాల స్టేజి సమీపంలోని లో లెవెల్ బ్రిడ్జ్ పై నీటి ప్రవాహ దాటికి ఆదివారం ఉదయం రాకపోకల కు అంతరాయం కలిగింది. ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి నీరు రహదారి లో లెవెల్ బ్రిడ్జి పైనుంచి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తొర్రూరు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై వెళ్లే బస్సులు ఇతర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు చాలాసేపు వేచి చూడాల్సి వచ్చింది. వరద తీవ్రత తగ్గిన అనంతరం వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. కాగా రావిరాల గ్రామం నుంచి తొర్రూరు,జిల్లా కేంద్రం మహబూబాబాద్ ప్రధాన రహదారి మధ్యలోనే లో లెవెల్ బ్రిడ్జి వద్ద వర్షం నీరు వేగంగా ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు బందయ్యాయి. గ్రామం నుంచి ఎక్కడికి ప్రయాణం చేయాలన్న ఇదే రోడ్డుపై వెళ్లాల్సి ఉండడంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యారు.

# సీపీఎం నాయకుడికి ఘన నివాళి



**ముదిగొండ సెప్టెంబరు 13 ప్రజావాణి ప్రతినిధి** సీపీఎం 1వ శాఖ సభ్యుడు పారుపల్లి నాగేశ్వరరావు (38) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయన భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు మందరపు పద్మావతి, రాయల వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర నాయకుడు బండి రమేష్, పొన్నం వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, ముదిగొండ గ్రామ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్, ఉప సర్పంచ్ చెరుకూరి పార్వతి తదితరులు నాగేశ్వరరావు భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు మంకెన దామోదర్, ఇరుకు నాగేశ్వరరావు, బట్టు రాజు, 1, 2 శాఖల కార్యదర్శులు పఠాన్ దస్తగిరి, మెట్టెల సతీష్, నాయకులు మందారపు వెంకయ్య, పుచ్చకాయల సురేష్, నాయని నరేష్, అల్లిక హరికృష్ణ, తోటకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## చేగుంట మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు: చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి...

- చేగుంట మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు
- మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- చేగుంట మండల ప్రజలకు సుఖసంతోషాలతో ఉండాలి
- చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి ...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చేగుంట మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం,సుఖసంతోషాలు వెల్లివిరియాలని రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి ఆకాంక్షించారు.వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు.ప్రకృతిని కాపాడే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.విఘ్నేశ్వరుడి కృపతో చేగుంట మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు, బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి ఆకాంక్షించారు.

## ఆత్మగౌరవ భవనానికి భూమిపూజకు తరలిన వైశ్య కుటుంబ సభ్యులు



**దండేపల్లి, సెప్టెంబర్ 13 (సక్రమ ప్రజావాణి):**ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిర్వహిస్తున్న భూమిపూజ కార్యక్రమానికి ఆర్యవైశ్య యువజన విభాగ కార్యదర్శి వెలుగూరి వేణు ఆధ్వర్యంలో దండేపల్లి మండలం నుంచి వైశ్య కుటుంబ సభ్యులు హైదరాబాద్కు తరలివెళ్లారు. కార్యక్రమాన్ని

## బంగారుకుంటతండాలో ఘనంగా బొడ్రాయి పండుగ

- మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 13**అడవిదేవులపల్లి:మండల పరిధిలోని బంగారుకుంటతండా గ్రామపంచాయతీలో బొడ్రాయి పండుగను ఆదివారం ప్రజలు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు గ్రామ ఆచారం ప్రకారం నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ కొర్ర శ్రీను మాట్లాడుతూ.. గ్రామం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, రైతులకు మంచి పంటలు పండాలని కోరుకుంటూ ప్రతి ఏటా ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఊరి ప్రజలందరూ ఒకటై భక్తిశ్రద్ధలతో ఈ వేడుకను విజయవంతం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

## ఆకట్టుకుంటున్న వెదురు బొంగు కర్రల వినాయకుడు




**రాయికల్: సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** మట్టి గణపతులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులకు భిన్నంగా వెదురు బొంగులతో తయారు చేసిన వినాయకుడు ప్రస్తుతం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఆకట్టుకుంటున్నాడు.రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన కళాకారుడు ఊరే నర్సయ్య రూపొందించిన వెదురు బొంగు కర్రల వినాయకుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాడు. పూర్తిగా వెదురు బొంగులు,సన్నని కర్రలతోనే 7 అడుగుల విగ్రహాన్ని అద్భుతంగా తయారు చేశారు.ప్రకృతిని ప్రేమిస్తూ, అంతరించిపోతున్న సాంప్రదాయ కళలను కాపాడుతూ,100శాతం పర్యావరణహితంగా వెదురు వినాయకుడిని రూపొందించినట్లు కళాకారుడు నర్సయ్య పేర్కొన్నారు. దీనికి ఎలాంటి రసాయన రంగులు వాడలేదని,నిమజ్జనం తర్వాత నీటి కాలుష్యం ఉండదని తెలిపారు.ఈ విగ్రహ తయారీకి సుమారు రూ. 12,000 ఖర్చయిందని, కోరుట్ల పట్టణంలోని ఓ వినాయక మండప నిర్వాహకుల ఆర్డర్ పై తయారు చేసి ఇచ్చినట్లు ఆయన వివరించారు.మట్టి గణపతులను ప్రోత్సహించాలని ప్రభుత్వం పిలుపునిస్తున్న వేళ, వెదురుతో ఇలా వినూత్నంగా గణపతిని తయారు చేయడం పట్ల స్థానికులు, పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్13(మన సమగ్ర ప్రజావాణి):-**ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ తో పాటు శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమంలో అవగాహన లోపం కారణంగా పలువురు అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయలేకపోతున్న అంశంపై ప్రధానంగా చర్చించారు.ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటు హక్కు ఎంతో కీలకమని,అందువల్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి,ఓటరు నమోదు మరియు సంబంధిత ప్రక్రియపై అవసరమైన సహకారం అందించాలని నాయకులు సూచించారు.ప్రతి అర్హుడి ఓటు నమోదు --- ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షణ" అనే లక్ష్యంతో నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

# సాంస్కృతిక సారథిలో ఉద్యోగం ఏది 12 ఏళ్లుగా ఎదురుచూపులేనా

- తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం

**చేర్యాల సెప్టెంబర్ 13 ప్రజావాణి** చేర్యాల మండల కేంద్రంలో ఆదివారం రోజు తెలంగాణ ఉద్యమ కళాకారుల మాట్లాడుతూ.... ఇక మాటలు కాదు.. చేతలు కావాలి అని ""తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం""" రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.
తెలంగాణ ""సాంస్కృతిక సారథి"""లో ఉద్యమ కళాకారులకు తక్షణమే ఉద్యోగ అవకాశం కల్పించాలి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ కళను ఆయుధంగా మార్చుకుని, ""పాట"""ను ""పోరాటం"""గా మలిచి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కళాకారులు నేడు ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులతో, కుటుంబాలను పోషించుకోలేక, ఆత్మహత్యల పాలవుతూ... అగమ్యగోచరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారని అన్నారు, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం కన్నీటి ఆవేదన వ్యక్తం చేసింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికే పన్నెండున్నర సంవత్సరాలు పూర్తయినా, తెలంగాణ కోసం తమ జీవితాలను, కళను, శ్రమను సమయాన్ని అంకితం చేసిన ఉద్యమ కళాకారుల జీవితాల్లో మాత్రం మార్పు రాలేదని సంఘం పేర్కొంది.రాష్ట్ర సాధన ఉద్యమంలో ""పల్లె నుంచి పట్నం""" వరకు, ""గల్లి నుంచి ఢిల్లీ""" వరకు రాస్తారోకో,వంట వార్పు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ ,సాగరహారం, బహిరంగ సభల వరకు తెలంగాణ ఆకాంక్షను పాటల ద్వారా, డప్పుల ద్వారా, ధూంధాం ప్రదర్శనల ద్వారా, ప్రజల్లోకి తీసుకెళ్లిన ""కళాకారులు""" ""నేడు కనీసం తిండి లేని పరిస్థితుల"""లో ఉపాధి కోసం, ఎదురుచూడాల్సిన దుస్థితి రావడం , ""తెలంగాణ ప్రభుత్వాని"""కి మా దయనీయమైన పరిస్థితి కనిపించకపోవడం,చాలా బాధాకరమని అన్నారు ఉద్యమ కళాకారుల ఆవేదనను ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకుని శాసనసభ, శాసనమండలి వేదికలపై వారి గొంతుకను వినిపించడం ద్వారా తమకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం కలుగుతుంది. కానీ అవి మాటలకే



పరిమితం అయిపోతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన దగ్గర నుండి ""గత ప్రభుత్వం"""లో ""కాలయాపన""" చేసి మమ్మల్ని ""మోసం""" చేసిన విషయాన్ని గ్రహించి, ఆ ప్రభుత్వాన్ని గద్దించటం జరిగింది.""""ఈ ప్రభుత్వం"""" మీద ""ఆశలు"""" పెట్టుకొని బతుకుతున్నాంఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం చేసిన విధంగా కాలయాపన చేస్తుందేమో అన్న ఆలోచన కలుగుతున్నదని, ""ఉద్యమ కళాకారుల సంఘం ప్రతినిధులు""" ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రభుత్వం వస్తే తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని చెప్పినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం లేకపోవడం, ఉద్యోగాల విషయంలో కాలయాపన కొనసాగడం ఉద్యమ కళాకారుల్లో తీవ్ర నిరాశకు కారణమవుతోందని పేర్కొంది.
ఇక హామీలు వద్దు.. ఆచరణ కావాలి అన్నారు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అనుఓజు వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్ కుమార్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ,రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి దాసు, జిల్లా ఉపాధ్యక్షులు తునికి రాజు తదితరులు కోరారు

# మధిర 100 పడకల ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం..?

- సగం సెలైన్ కింద కారుతున్నా
  పట్టించుకోని సిబ్బంది...?
- ఇది నా డ్యూటీ కాదు' అంటూ
  తప్పించుకుంటున్న వైద్యులు
- మధిరలో అధ్వానంగా మారిన ప్రభుత్వ వైద్యం..
- ఫొటోలకే పరిమితమైన కలెక్టర్ తనిఖీలు..
  వైద్యం శూన్యం!
- నిన్న జిల్లా కలెక్టర్ సందర్శన..
  నేడు వెలుగులోకి నిర్లక్ష్యం..?





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** మధిర నియోజకవర్గ కేంద్రం మధిరలో పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్య ధోరణి పరాకాష్టకు చేరింది. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చిన రోగులను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న తీరుపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
సెలైన్ కింద కారుతున్నా పట్టని నర్సింగ్ సిబ్బంది
ఆసుపత్రిలో కనీస సేవల పట్ల సిబ్బంది ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం రోగుల ప్రాణాలతో చెలగటం.
అనారోగ్యంతో వచ్చిన ఓ రోగికి సెలైన్ బాటిల్ ఎక్కిస్తుండగా, అది సగం వరకు కిందకు కారిపోతున్నా గమనించని దుస్థితి నెలకొందని బంధువులు బాధితులు ఆరోపిస్తున్నార
రోగి బంధువులు ఈ విషయాన్ని గుర్తించి వార్డులో ఉన్న నర్సును అడగ్గా, అక్కడికి వచ్చిన హెడ్ నర్స్ సమస్యను సరిదిద్దాల్సింది పోయి ఎదురు దాడికి దిగడం విస్మయానికి గురిచేసింది. "ఏమి.. రెండు చుక్కలేగా కింద పడేది, దానికింత గొడవా?" అంటూ నిర్లక్ష్యంగా, వెటకారంగా సమాధానం చెప్పడంతో రోగులు, వారి బంధువులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని సమాచారం.
ఈ విషయంపై బాధితులు ఓ డాక్టర్ను ప్రశ్నించగా
'నా డ్యూటీ కాదు' అంటూ వైద్యుల దాటవేత ప్రభుత్వ ఆస్పటల్ నిర్వహణ తీరును స్పష్టం చేస్తుందని పలువురు మధిర స్థానిక ప్రజలు బాధితులు ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
నొప్పి, బాధతో అల్లాడుతూ చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన బాధితులను పరీక్షించడంలో వైద్యులు తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి.
"ఇది నా డ్యూటీ కాదు, వేరే డాక్టర్ వస్తారు వారినే అడగండి" అంటూ బాధ్యతారహితంగా సమాధానం ఇస్తూ దాటవేస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో వచ్చినా నిమిషాల వ్యవధిలో చికిత్స అందించాల్సిన వైద్యులే ఇలాంటి సమాధానాలు చెప్పడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనాన్ని పెంచుతోంది.
ఫొటోలకే పరిమితమైన అధికారుల పర్యటనలు
వంద పడకల ఆసుపత్రి విస్తరణ, మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులు పర్యటనలు చేయడం, ఆసుపత్రి ప్రాంగణంలో ఫొటోలు దిగి వెళ్లడానికే పరిమితమవుతోందని స్థానికులు మండిపడుతున్నారు.క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సమీక్షలు లేకపోవడంతో ఆసుపత్రిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని, అధికారుల పర్యటనల వల్ల ఫలితం శూన్యంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు.
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలోనే ప్రభుత్వ ఆసుపత్రి ఇంత దారుణంగా మారడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఈ విషయంపై మధిర హాస్పిటల్ సూపరిండెంట్ రవి మన ప్రజావాణి ప్రతినిధితో మాట్లాడుతూ ఏ పేషెంట్ కు ఎప్పుడు ఇబ్బంది జరిగింది సేవలు అందలేదు అనే విషయం తన దృష్టికి రాలేదని నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపించిన వాళ్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి తనకు అందించాలని అన్నారు. ఓ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెంట్ వివరణతో బాధితులు రోగులు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా జరగడానికి నష్టం జరిగిన తర్వాత రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే అప్పుడు విచారణ చేసి బాధిత కుటుంబాలకు జరిగిన నష్టం తర్వాత న్యాయం చేస్తామన్నట్లుగా ఉన్నదని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు వెచ్చించి పేద నిరుపేద మధ్యతరగతి వర్గాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించే లక్ష్యంతో కేటాయించిన కోట్లాది రూపాయలు నిరుపయోగంగా మారి ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందని పలువురు హక్కుల సంఘాల కార్యకర్తలు బాధితులు మధిర పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.
మరికొన్ని సమగ్ర వివరాలతో రేపటి కథనం..2లో.. వేచి చూడండి వేచి చూడండి...!

# తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ చైర్మన్గా సాముల రామిరెడ్డి

- ఒక్క ఓటు తేడాతో ఘన విజయం.
- అభినందనలు తెలిపిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఈడ్పుగంటి సుబ్బారావు.

**హుజూర్నగర్ సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ చైర్మన్గా సాముల రామిరెడ్డి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో స్వల్ప ఆధిక్యంతో చైర్మన్గా ఎన్నికైన ఆయనకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ఈడ్పుగంటి సుబ్బారావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈడ్పుగంటి సుబ్బారావు మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణతో పాటు బార్ అసోసియేషన్ అభివృద్ధికి సాముల రామిరెడ్డి నాయకత్వం దోహదపడుతుందని ఆకాంక్షించారు. చైర్మన్గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్కు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఒక్క ఓటు తేడాతో సాధించిన ఈ విజయం న్యాయవాద వర్గాల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ఫలితాలు వెలువడిన అనంతరం సాముల రామిరెడ్డికి పలువురు న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎరగాని నాగన్న గౌడ్, తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు పాల్గొని సాముల రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం, బార్ అసోసియేషన్ బలోపేతం, న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో కొత్త చైర్మన్ సాముల రామిరెడ్డి సమర్థవంతమైన పాత్ర పోషిస్తారనే ఆశాభావాన్ని ఈ సందర్భంగా నాయకులు వ్యక్తం చేశారు.



# చట్టసభల్లో యాదవులకు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

**రాయికల్; సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** చట్టసభల్లో యాదవులకు, బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు.ఆదివారం రాయికల్ మండల కేంద్రంలోని పట్టణ యాదవ సంఘం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సీ, ఎస్టీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించినట్లుగానే ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా యాదవులకు, బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.రాజ్యాధికారం ద్వారానే బీసీల, యాదవుల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. దేశరక్షణ, జాతీయ భావన అందరిలో ఉండాలని, దేశం, ధర్మం బాగున్నప్పుడే అన్ని కులాలు, అన్ని వర్గాలు బాగుంటాయని, దేశం, ధర్మం బాగాలేనప్పుడు ఏ కులం ఎవరినీ కాపాడలేదని అన్నారు.అలాగే యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు, యాదవ ఉద్యోగులకు కూడా పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాశవేని రాజేష్ యాదవ్, గన్నవేని మహేష్ యాదవ్, కాశవేని హర్షిత్ యాదవ్, జక్కుల రాజేష్ యాదవ్, ఎల్లంల తిరుపతి యాదవ్, ఆసరి బన్ని యాదవ్, దానవేని మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ నిబంధనలు తీసికట్టు: "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి"

## ఎమ్మార్పీ లూటీపై ప్రశ్నిస్తే వైన్స్ సిబ్బంది దురుసు ప్రవర్తన!

- జీవో నంబర్లు 93, 391, 109లను కాలరాస్తున్న వ్యాపారులు... జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాలని డిమాండ్!

**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** మండల కేంద్రంలో మద్యం సిండికేట్ నిర్వాహకుల అక్రమ దోపిడీ, అహంకార వైఖరి పరాకాష్టకు చేరింది. ప్రభుత్వ ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండటాన్ని ప్రశ్నించిన సామాన్య వినియోగదారులపై వైన్ షాపు సిబ్బంది తీవ్ర దురుసుతనంతో ప్రవర్తిస్తున్నారు. "తీసుకుంటే తీసుకోండి... లేకపోతే పొండి! ఎమ్మార్పీ ధరకు ఇచ్చేది లేదు... ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి!" అంటూ బహిరంగంగానే సవాల్ విసురుతుండటంతో బాధితులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ధృవ, హర్ష వైన్స్‌ల అడ్డగోలు దందా -- కోట్ల రూపాయల లూటీ!

ముఖ్యంగా వెంకటాపురంలోని ధృవ వైన్స్, చొక్కాలాలోని హర్ష వైన్స్ యాజమాన్యాలు ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాయి. సామాన్య, పేద ప్రజల ధన దాహాన్ని ఆసరాగా చేసుకుని ప్రతి మద్యం బాటిల్‌పై భారీగా అదనపు సొమ్ములు దండుకుంటూ కోట్ల రూపాయలు పక్కదారి పట్టిస్తున్నాయి.

ప్రభుత్వ జీవోలను కాలరాస్తున్న సిండికేట్!

ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నంబర్ 93 (రెవెన్యూ ఎక్సైజ్ శాఖ) మరియు దానికి అనుబంధంగా ఉన్న జీవో ఎంఎస్ నంబర్ 391, జీవో ఎంఎస్ నంబర్ 109 ల ప్రకారం మద్యం అమ్మకాల్లో కఠినమైన నియమావళిని అమలు చేయాల్సి ఉంది.

ఎమ్మార్పీ ఉల్లంఘన: జీవో నిబంధన 22 ప్రకారం సీసాపై ఉన్న ధర (ఎమ్మార్పీ) కంటే ఒక్క రూపాయి ఎక్కువ లేదా తక్కువ వసూలు చేసినా తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968 లోని సెక్షన్ 36(బి), 41 ప్రకారం నేరం. అయినా ధృవ, హర్ష వైన్స్‌లలో ప్రతి



క్వార్టర్‌పై రూ. 20 నుండి రూ. 50 వరకు అదనంగా దండుకుంటున్నారు.

పర్మిట్ రూములు శూన్యం -- బహిరంగంగానే తాగుడు: జీవో ప్రకారం వైన్స్ నిర్వాహకులు వినియోగదారుల కోసం ప్రత్యేకంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఈ నిబంధనను పూర్తిగా గాలికి వదిలేయడంతో మందుబాబులు రోడ్లపై, షాపుల ముందే బహిరంగంగా తాగుతూ బాటసారులకు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు.

బిల్లింగ్ యంత్రాలు నిల్: నిబంధన 26 ప్రకారం ప్రతి దుకాణంలో డిజిటల్ బిల్లింగ్ మిషన్ ద్వారా కచ్చితమైన ప్రింటెడ్ బిల్లు ఇవ్వాలి. కానీ ఈ షాపుల్లో బిల్లులు ఇవ్వడం లేదు.

లైసెన్స్ హోల్డర్లు గైర్హాజరు: ఎక్సైజ్ నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన వ్యక్తి లేదా అధీకృత ప్రతినిధి మాత్రమే దుకాణంలో ఉండాలి. కానీ ఇక్కడ లైసెన్స్ దారులు లేకుండా, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏది?: నిబంధన 27 ప్రకారం కేంద్ర కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన 3 సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాల్సి ఉండగా, పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది.



GOVERNMENT OF TELANGANA

ORDER:

The following notification will be published in an Extra-ordinary issue of the Telangana Gazette dated 14.08.2025.

NOTIFICATION

ALLOTMENT OF RETAIL LIQUOR (A4) SHOPS FOR LICENCE PERIOD 2025-27

Government hereby formulates the following guidelines in relation to allotment of retail liquor (A4) shops for the licence period 2025-27:-

1. Period:

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

సరిగ్గా నిబంధనలు పాటించని వైన్ షాపులను సీజ్ చేయాలి!

అధికారిక జీవోలు, చట్టబద్ధ నిబంధనల్లో ఏ ఒక్కటి కూడా సరిగ్గా పాటించకుండా ప్రజల సొమ్మును దోచుకుంటూ, వినియోగదారులతో దురుసుగా ప్రవర్తిస్తున్న ధృవ వైన్స్ (వెంకటాపురం), హర్ష వైన్స్ (చొక్కాలా) యాజమాన్యాలపై ములుగు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కలెక్టర్ మరియు ఎక్సైజ్ ఉన్నతాధికారులు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు చేయించి, నిబంధనలు ఉల్లంఘించిన ఈ వైన్ షాపులను వెంటనే సీజ్ చేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కోటగిరి పరిధిలో అక్రమ ఇసుక రవాణా వాహనం పట్టివేత



**కోటగిరి/ప్రజావాణి:**–ఉమ్మడి కోటగిరి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతంగల్ గ్రామ శివారులో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని అదుపు లోకి తీసుకున్నారు. ఆదివారం కోటగిరి పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అందులో ఇసుకను గమనించి ప్రభుత్వ అనుమతి పత్రాలు కోరగా డ్రైవర్ ఎలాంటి పత్రాలు చూపలేకపోయాడు. దీంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కోటగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో 5 రోజుల ఉచిత ఈ ఎన్ టి సర్జరీ మెగా ఆరోగ్య శిబిరం




**జమ్మికుంటసెప్టెంబర్ 14 ప్రజావాణి** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ ఆర్ శ్రవణ్ కుమార్. ఎం బి బి ఎస్ ఎం ఎస్ (ఈ ఎన్ టి) సేవలతో 15 సెప్టెంబర్ నుండి 19 సెప్టెంబర్ తేదీలలో ప్రత్యేక ఈ ఎన్ టి సర్జరీ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించిందిఈ శిబిరంలో చెవిలో నొప్పి లేదా వినికిడి తగ్గడం, తరచుగా జలుబు లేదా ముక్కు బ్లాక్ అవ్వడం, గొంతు నొప్పి లేదా మింగేటప్పుడు ఇబ్బంది అవడం తలనొప్పి, సైనసైటిస్ చెవిలో మోగుడు శబ్దం, ముక్కు నుంచి రక్తస్రావం వంటి సమస్యలకు చూసి చికిత్స ఇవ్వబడును అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలుసలహాలు అవసరమైన చికిత్సఅందించబడుతుందిఆరోగ్య శిబిరంలో భాగంగా ఉచిత ఓపి, ఎండోస్కోపి పరీక్ష,వినికిడి పరీక్ష, థైరాయిడ్ పరీక్ష,మరియు రక్త పరీక్షల పైన 50% డిస్కౌంట్ ఇవ్వబడును. ఈ శిబిరం 15 సెప్టెంబర్ నుండి19 సెప్టెంబర్ తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కొత్తపేట క్రాస్ రోడ్ ఆరెపల్లి, వరంగల్ లో నిర్వహించబడుతుంది ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం.కోరిందిఅపాయింట్‌మెంట్ వివరాలకు 94598 75555.

# తెలంగాణ క్రికెట్ జట్టుకు కాచాపూర్ కు చెందిన శ్రీనిధి ఎంపిక

- గ్రామీణ ప్రతిభకు దోమకొండ ట్రస్ట్ అండ.. టీసీఏ మహిళా జట్టులో చోటు

**భిక్కనూర్ సెప్టెంబర్ 13 ( ప్రజావాణి):** గ్రామీణ ప్రాంత యువతలో ప్రతిభకు కొదవ లేదని మరోసారి నిరూపించింది కాచాపూర్ గ్రామానికి చెందిన యువ క్రికెటర్ మర్రి శ్రీనిధి. భిక్నూర్ మండలం కాచాపూర్‌కు చెందిన శ్రీనిధి తెలంగాణ క్రికెట్ సంఘం (టీసీఏ) మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికై గ్రామానికి, కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

హైదరాబాద్‌లోని టి.కె.ఆర్. తిగల కృష్ణారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 3న నిర్వహించిన మహిళా క్రికెట్ ఎంపికల్లో శ్రీనిధి ప్రతిభ కనబరిచి టీసీఏ జట్టులో స్థానం సంపాదించింది. కాచాపూర్‌కు చెందిన మర్రి లక్ష్మయ్య కుమార్తె అయిన శ్రీనిధి క్రికెట్‌పై ఉన్న ఆసక్తితో నిరంతరం సాధన చేస్తూ, అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైంది.

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన దోమకొండ ట్రస్ట్

శ్రీనిధి క్రికెట్ ప్రయాణంలో ప్రోత్సాహం అందించిన దోమకొండ ట్రస్ట్ బాబ్జీ సర్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో ఇలాంటి సహకారం ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీనిధికి శిక్షణ అందిస్తూ ఆమె ప్రతిభను తీర్చిదిద్దిన రామకృష్ణ సర్ కృషిని గ్రామస్థులు అభినందించారు.






క్రమశిక్షణతో కూడిన శిక్షణ, నిరంతర సాధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే శ్రీనిధి ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు.

గ్రామంలో అభినందనల వెల్లువ

శ్రీనిధి టీసీఏ మహిళా జట్టుకు ఎంపిక కావడంతో కాచాపూర్‌లో ఆనందం వ్యక్తమవుతోంది. ఆమె అన్నలు మహిపాల్, లక్ష్మిపతి, స్వామి, కుటుంబ సభ్యులు, గ్రామ యువకులు, పెద్దలు శ్రీనిధిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. "గ్రామం నుంచి మైదానానికి.. మైదానం నుంచి తెలంగాణ క్రికెట్‌కు.." శ్రీనిధి సాగించిన విజయ ప్రస్థానం గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

కాచాపూర్ వంటి గ్రామం నుంచి రాష్ట్రస్థాయి మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని, శ్రీనిధి భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించి గ్రామానికి, జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నేడు కోటగిరి మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ.





**కోటగిరి/ప్రజావాణి:**-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంతో పాటు ఎత్తొండ, ఎత్తొండ క్యాంప్ గ్రామాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేయనున్నట్లు మండల పార్టీ నాయకులు తెల్ల రవికుమార్,మోరే కిషన్ తెలిపారు. ఉదయం 8:00 గం.లకు మండల కేంద్రంలోని పెద్ద బజారులో ఈ మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు పేర్కొన్నారు. అలాగే ఎత్తొండ,ఎత్తొం డ క్యాంప్‌లలోనూ స్థానిక నేతల ఆధ్వర్యంలో పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్,బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మోరల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి సహకరించాలని వారు కోరారు. మట్టి గణపతులు అవసరమైన వారు ఉదయం పెద్ద బజారుకు వచ్చి ఉచితంగా మట్టి విగ్రహాలను తీసుకువెళ్లాలని వారు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

- మాదిగలు బీసీలు ఏకం కావాలి
- మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు
- రాజ్యాధికారం దక్కాలంటే మాదిగలు, బీసీలు కులాలు ఏకం కావాలని
- మాదిగ మహాశక్తి వ్యవస్థా పక అధ్యక్షుడు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు.





**జమ్మికుంట సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా.జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్ లో మాదిగల బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు మాదిగ మహాశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కుపల్లి నర్సింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూరాజ్యాధికారం దక్కాలంటే మాదిగలు, బీసీ కులాలుఏకంకావాలన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి రెడ్డి కులస్తులు ముఖ్యమంత్రులు అవుతున్నారని,వారు తిన్న తర్వాత వాళ్ళ కులానికి పంచుకోని మనకు సంక్షేమ పథకాలు ఇస్తున్నారని అని అన్నారు. 119అసెంబ్లీ సీట్లలో 43సీట్లు ఒక్క రెడ్డి కులస్తులే తీసుకున్నారనిమన జాతుల్లో ఐకమత్యం లేకనే ఇలాంటివి జరుగుతున్నాయని వెల్లడించారు. ఎమ్మెల్సీ పదవిలో ఉండి తాతా మధు స్పీకర్ పై వాఖ్యలు చేయడాన్ని ఖండించారువేరే కులపు వాళ్లను అలా తిట్టలేదు, దళితుడు కాబట్టే తిట్టాడని ధ్వజమెత్తారు 22ఏ జీవో కింద రాష్ట్రంలోని అన్ని భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాక్కున్నాడని అన్నారు. లబ్ధిదారులకు రెండవ విడత దళితబంధు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా రాజకీయంగా మాదిగలకు, బీసీలకు, రావలసిన హక్కులను పదవులను దక్కించుకోవాలని అన్నారు.

# రబీ సీజన్ పై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి లైవ్ వెబ్‌కాస్ట్

- జమ్మికుంట కేవీకేలో రైతులకు ప్రత్యక్ష ప్రసారం




**జమ్మికుంట సెప్టెంబర్ 13 (ప్రజావాణి )** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలోకేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి పృధ్వీరాజ్ చౌహాన్ లైవ్ వెబ్‌కాస్ట్ కార్యక్రమాన్ని, స్థానిక రైతులకు శనివారం రోజున ప్రత్యక్ష ప్రసారం చేశారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు పురుష, మహిళా రైతులు ఆసక్తిగా పాల్గొని ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి వ్యవసాయంలో పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు మరియు మార్గదర్శకాలను రైతులకు వివరించారు. రబీ సీజన్‌లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే పంట వంగడాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలనివిత్తనశుద్ధిని తప్పనిసరిగా పాటించాలని మంత్రి సూచించారుఅలాగే నేల పరీక్షల నివేదికల ఆధారంగానే సమతుల్య ఎరువులను వాడాలని వనరులను పొదుపుగా వాడుకుంటూ సహజ వ్యవసాయం జల సంరక్షణ పద్ధతులను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్ వంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వెబ్‌కాస్ట్ అనంతరం రైతులు ఎదుర్కొంటున్న పలు సందేహాలకు కేవీకే శాస్త్రవేత్తలు తగిన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారుఈ కార్యక్రమంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ వివిధ విభాగాల విషయ నిపుణులు సిబ్బంది పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు...

- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సెప్టెంబర్ 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికీ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ శాంతులు , ఆయు రారోగ్యాలు , సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో, పరస్పర సహకారం , ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు , మండపాల నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి , పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్ , అగ్ని ప్రమాదాలు , ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని , ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించాలని నియోజకవర్గ ప్రజలందరినీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు.

# యాదాద్రి జిల్లా ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు...

- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.




**సెప్టెంబర్ 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్క రించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజ లందరికీ జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సు లతో ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, ఆయు రారోగ్యాలు , శాంతి , సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతా వరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు , భక్తులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. యువత క్రమశిక్షణతో వ్యవ హరిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వ హించాలని సూచించారు. ప్రజల శాంతి , భద్రతల పరిరక్షణకు నిర్మల్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ తెలిపారు.

# దళితుల జోలికొస్తే ఖబర్దార్!

- 80 ఏళ్ల స్వాతంత్ర భారతంలో దళితుల స్థానం ఎక్కడ?
- బోడుప్పల్లో 395వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలపై నిరసన
- పాల్గొన్న మందుల సూర్య కిరణ్,బొమ్మ కళ్యాణ్ కుమార్,పోగుల దిలీప్ రెడ్డి





**మేడిపల్లి సెప్టెంబర్ 13( మన ప్రజావాణి)** తెలంగాణ సమాజానికి తలవంపులు తెచ్చేలా ఉందని, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల అలంకరణ చేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకునే కార్యక్రమం జరిగింది.ఈ ఆదివారం 395వ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి పిసిసి ఎస్ సి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందుల సూర్య కిరణ్,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,నత్తి మైసయ్య హాజరై బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు అధికారం కోల్పోయిన అహంకారం ఇంకా తగ్గలేదని,ఇంకా దొరల పెత్తనం చెల్లాయించాలని చూడడం సిగ్గుచేటని మండిపడ్డారు.అత్యున్నత స్థానంలో ఉన్న స్పీకర్ ఒక దళితుడైనందువల్లే అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇది యావత్ తెలంగాణ దళితులకు వర్తిస్తుందని దళితులతో పెట్టుకుంటే, కొరివితో తల గోక్కున్నటు నని, బేషరతుగా తాత మధు దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.80 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ఇంకా దళితులు అనగదొక్కబడుతూ,అవమా నించబడుతున్నారని, భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దళితుడు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,అరుంధతి మాదిగ సంక్షేమ సంఘం బోడుప్పల్ అధ్యక్షుడు గరుగుల యాకయ్య, రొయ్య లక్ష్మీనారాయణ, రాపోలు వెంకటేష్,యేసు రాజు,గుంజి శ్రీనివాస్,చిల్ల అంజయ్య,సగ్గు నర్సింహ్మా,జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

- జైపూర్ ఎస్సై భూమేష్ హెచ్చరిక
- నిర్వాహకులకు బైండోవర్



**జైపూర్, సెప్టెంబర్ 13,ప్రజావాణి:** గణేశ్ శోభాయాత్ర, నిమజ్జన మహోత్సవాల నేపథ్యంలో మండలంలో డీజేల వినియోగంపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసేందుకు డీజేల ఏర్పాటును పూర్తిగా నిషేధించినట్లు జైపూర్ ఎస్సై భూమేష్ స్పష్టం చేశారు.ఈ మేరకు మండల పరిధిలోని డీజే నిర్వాహకులు, యజమానులను మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పస్రాలో శాంతి కమిటీ సమావేశం

- పసర ఎస్సై తాజుద్దీన్.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** గోవిందరావుపేట మండల పరిధిలోని గ్రామలలో నేడు జరిగే వినాయక చవితి పండుగ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముస్లిం పెద్దలు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా మత సామరస్యం, ఐక్యతతో మెలగాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపు, నిమజ్జనం సమయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దని, అనుమానాస్పద విషయాలు ఏమైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. దీనికి ముస్లిం పెద్దలు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం

- సొంత డబ్బుతో హనుమాన్ ఆలయానికి భజన సామాగ్రి అందజేసిన చైర్మన్ దాసరి గంగాధర్



**రాయికల్; సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** భక్తుల ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో రాయికల్ పట్టణంలోని హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ తన సొంత నిధులతో ఆలయానికి భజన సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. భజన కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావన, భక్తి, ఐక్యత మరింత పెంపొందుతుందని తెలిపారు.సొంత నిధులతో భజన సామాగ్రి అందించిన ఆలయ చైర్మన్‌ను ఆలయ అర్చకులు, పాలకవర్గ సభ్యులు, భక్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్ శర్మ, శ్రీ వీరాంజనేయ భజన మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్, ఆర్గనైజర్ అందె శంకర్, శ్రీరాముల లక్ష్మీనారాయణ, జోగ గంగారాజం, సదుల అశోక్, కల్లెడ ధర్మపురి, సామల్ల సతీష్, తన్నీరు వంశీ, వడ్లకొండ గంగాధర్, ఎలిగేటి రమేష్, సుతారి కిషన్, రాజేందర్, కాకర లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్య పిల్లల హాస్పిటల్ ప్రారంభోత్సవం

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలో బొమ్మల గుడి శివాలయం ఎదురుగా డాక్టర్ దేవేందర్ రెడ్డి వాత్సల్య పిల్లల హాస్పిటల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతా వాసులకు చిన్న పిల్లలు అనారోగ్యం చెందిన వారు జిల్లా స్థాయి హాస్పిటల్ కు వెళ్లకుండా మన జమ్మికుంటలోనే అన్ని రకాల సదుపాయాలతో అందుబాటులోకి రావడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ఇంద్రసేనారెడ్డి పలువు డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

- మండపాల నిర్వాహకులకు పొత్కపల్లి పోలీసుల సూచనలు
- సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ)
- పొత్కపల్లి పోలీస్ స్టేషన్
- రామగుండం కమిషనరేట్



**పొత్కపల్లి, సెప్టెంబర్ 13:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పొత్కపల్లి పోలీసులు సూచించారు. భక్తి భావంతో పాటు భద్రత, క్రమశిక్షణ, సామాజిక సామరస్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు

అనుమతులు తప్పనిసరి: అనుమతి పొందిన స్థలాల్లోనే గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలి. ప్రార్థనా మందిరాలకు ఆనుకుని, వివాదాస్పద స్థలాల్లో లేదా రహదారులకు ఆటంకం కలిగించే విధంగా మండపాలు ఏర్పాటు చేయరాదు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పొత్కపల్లి పోలీసులకు ముందస్తు సమాచారం అందించాలి.విద్యుత్ భద్రత: అనధికారిక విద్యుత్ కనెక్షన్లు, అతుకులు లేకుండా నాణ్యమైన విద్యుత్ తీగలను ఉపయోగించాలి. విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణలోనే విద్యుత్ పనులు పూర్తి చేయాలి.

అగ్నిమాపక జాగ్రత్తలు: అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ప్రతి మండపం వద్ద నీటితో నిండిన డ్రమ్‌తో పాటు మూడు బ్యాగుల ఇసుకను సిద్ధంగా ఉంచాలి.పర్యవేక్షణ, భద్రత: మండపం వద్ద 24 గంటలూ కనీసం ఇద్దరు నిర్వాహకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. భద్రత కోసం మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావులేదు: మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట, పందాలు లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం నేరమని పోలీసులు హెచ్చరించారు. మండపాల వద్ద నిర్వహించే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను రాత్రి 10 గంటలలోపు ముగించాలి.పరిశుభ్రతకు ప్రాధాన్యం: అన్నదానం, ప్రసాద వితరణ అనంతరం ఏర్పడే వ్యర్థాలను వెంటనే తొలగించేలా స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.

నిమజ్జన శోభాయాత్రలో పాటించాల్సిన నిబంధనలు

డీజేలకు అనుమతి లేదు: సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని పోలీసులు స్పష్టం చేశారు.

సమయపాలన పాటించాలి: నిమజ్జనం రోజున మధ్యాహ్నం 2 గంటలకే విగ్రహాన్ని తరలించే వాహనాన్ని సిద్ధం చేసుకోవాలి. సాయంత్రం 4 గంటలకే మండపం నుంచి శోభాయాత్ర ప్రారంభించి, ప్రశాంతంగా నిమజ్జన ప్రదేశానికి చేరుకునేలా ముందస్తు ప్రణాళిక చేసుకోవాలి.

చిన్నారుల భద్రత: గణేష్ విగ్రహాన్ని తరలించే వాహనాలపై చిన్న పిల్లలను ఎక్కించరాదు. మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించిన వ్యక్తులను శోభాయాత్రలో పాల్గొనకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి.సామాజిక సామరస్యం కాపాడాలి: ఇతర మతాల ప్రార్థనా మందిరాల సమీపంలో వివాదాస్పద వ్యాఖ్యలు, పాటలు, నృత్యాలు చేయరాదు. ఎలాంటి పరిస్థితుల్లోనూ రంగులు చల్లకుండా ఇతరుల మనోభావాలను గౌరవించాలి.

నిమజ్జన ప్రాంతంలో క్రమశిక్షణ: పోలీసులు సూచించిన 'ఓ' పద్ధతిని పాటిస్తూ, మైక్ ద్వారా చేసే సూచనలను తప్పనిసరిగా అనుసరించాలి. క్రేన్ల వద్ద విగ్రహాలను క్రమపద్ధతిలో, అత్యంత జాగ్రత్తగా సురక్షితంగా నిమజ్జనం చేయాలి.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, భద్రత, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని పొత్కపల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు పోలీసుల సూచనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించాలని కోరారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం హనుమాన్ దేవాలయ కమాన్ నిర్మాణం

- స్వర్గీయ తోట రాయలింగు ఆగమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి సంతానం
- సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్



**జమ్మికుంట సెప్టెంబర్ 13 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో నితనుగుల గ్రామానికి చెందిన స్వర్గీయ తోట రాయలింగు ఆగమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి సంతానం తనుగుల హనుమాన్ దేవాలయానికి రోడ్ ద్వారం వద్ద ఐరన్ 24000 వేల రూపాయలతో కమాన్ చేయించి వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిలపడం జరిగింది. గతంలో మెయిన్ రోడ్ నుండి గుడి వరకు సిమెంట్ రోడ్ వేస్తున్న సందర్భంలో గ్రామ పెద్దల కోరిక మేరకు రోడ్ నిర్మాణానికి కొంత స్థలాన్ని ఇవ్వడం జరిగింది. సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ వీరి కుటుంబ సభ్యులు గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చి ఈ పనులు చేయించడం ఎంతో అభినందనీయమన్నారు సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ గతములో స్కూల్ విద్యార్థులు అందరికీ మధ్యన భోజనం ప్లేట్లు అందించడం, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కే కిరణ్ సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ గ్రామ పురోహితులు వల్లూరి పవన్ కుమార్ విష్ణు అయ్యగారు వాసాల సుధీర్ దేవేందర్ రెడ్డి వెంకట్ రెడ్డియాదకిషన్ రాజుదాసారపు రాజయ్య ప్రశాంత్ సంజీవ్ సంపత్ కొమురయ్యగ్రామ పంచాయతీ సిబ్బందిదాత కుటుంబసభ్యులు తోట రాజు సరిత లక్ష్మీ ప్రియఈశ్వర్ కార్తీక్ స్వరూప కౌటమ్ రాజ్ కుమార్ అంజలి తదితరులు పాల్గొన్నారు

# ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



**సెప్టెంబర్ 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలేరు నియోజకవర్గ 8 మండలాల ప్రజలందరికీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ శాంతులు , ఆయు రారోగ్యాలు , సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో, పరస్పర సహకారం , ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు , మండపాల నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి , పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్ , అగ్ని ప్రమాదాలు , ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని , ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించాలని నియోజకవర్గ ప్రజలందరినీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య కోరారు.

# మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు

- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ



**ఓదెల, సెప్టెంబర్ 13:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓదెలలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొత్కపల్లి ఎస్ఐ సనత్ రెడ్డి, మరో అతిథిగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ హాజరై మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు అందజేశారు.

సమాజ హితం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా సదాశయ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు పలు సామాజిక, పర్యావరణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగానే ఈసారి పర్యావరణహిత వినాయక చవితిని ప్రోత్సహించేందుకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత పద్ధతులను పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

మండపాల వద్ద ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలకు బదులుగా స్టీల్ గ్లాసులు, ప్లాస్టిక్ పూత కలిగిన విస్తర్లకు బదులుగా అరటి ఆకులు, మోదుగు ఆకులు, స్టీల్ ప్లేట్లను వినియోగించాలని సూచించారు. అలాగే డీజే శబ్దాలు, బాణాసంచాను నివారించి తక్కువ శబ్దంతో భజనలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

భక్తులు పూజా సామగ్రిని తీసుకురావడానికి ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లకు బదులుగా స్టీల్ లేదా వెదురు బుట్టలను వినియోగించాలని తెలిపారు. మండపాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పర్యావరణహిత మండపాలకు సన్మానం**

పర్యావరణహితంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే మండపాల నిర్వాహకులను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అతిథుల చేతుల మీదుగా సత్కరించనున్నట్లు డాక్టర్ భీష్మాచారి తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మందిలో పర్యావరణ స్పృహ పెంపొందుతుందని అన్నారు.ఓదెల మండల ప్రజలు ప్రతి సంవత్సరం సదాశయ ఫౌండేషన్ కార్యక్రమాలకు అందిస్తున్న సహకారాన్ని కొనసాగిస్తూ, ఈసారి కూడా వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించాలని డాక్టర్ భీష్మాచారి విజ్ఞప్తి చేశారు. ఓదెల మండలం పర్యావరణహిత వినాయక ఉత్సవాల నిర్వహణలో ఇతర మండలాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల ప్రతినిధులు క్యాతం మల్లేశం, డాక్టర్ వేణు, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, అల్లం సతీష్, మేరుగు సారంగం, సంతోష్, తుమ్మ మధుకర్, నవీన్, కానుగంటి శంకరయ్య, బ్రాహ్మణపల్లి రవీంద్రచారి, దేవకి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, సెప్టెంబర్ 13:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి నివాసంలో శ్రీమతి తమ్మన్నగారి ఉమా రామ్మోహన్ రెడ్డి,ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తమ్మన్న ఉమా రామ్మోహన్ రెడ్డి,యువ నాయకులు,టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణ,కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు.

# ముురికివాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

- రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలి
- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్ డిమాండ్



**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరో హనుమకొండ, సెప్టెంబర్ 13:** గ్రేటర్ వరంగల్ నగరంలోని మురికివాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు, హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు.హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 49వ డివిజన్‌లోని నాగేంద్రనగర్, వాంబే కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కారల్ మార్క్స్ కాలనీలోని గుడిసెలను సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను పరిశీలించారు. వర్షాలు కురిసిన సమయంలో ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, విద్యార్థులు, ప్రయాణికులు, రోజువారీ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మురికివాడల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వంటి కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రాలు అందించడంతో పాటు సర్వేలు, పత్రికా ప్రకటనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినా సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో మురికివాడల అభివృద్ధిపై అనేక హామీలు ఇస్తున్న పాలకులు.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. కనీసం శాస్త్రీయ పద్ధతిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.

ఇప్పటికైనా గ్రేటర్ వరంగల్ నగరంలోని మురికివాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, స్థానికంగా నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని మంద సంపత్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు పకిడే రాణి, పొట్లపల్లి రాజు, నకరికంటి సుకర్ణ, తుపాకుల సుధాకర్, ఎండీ రజియా, సుభద్ర, మౌనిక, రజిత, భారతి, రమేష్, అంజయ్య, చిన్న తదితరులు పాల్గొన్నారు.కావాలంటే దీనిని ఇంకా కుదించి సాక్షి పేపర్‌లో వచ్చే చిన్న వార్త ఫార్మాట్‌లో కూడా తయారు చేస్తాను.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ప్రతిష్టనే మార్గం!



**రాయికల్; సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** పర్యావరణాన్ని కాపాడుకుంటూనే భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలనే సదుద్దేశంతో రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఐలేని కృష్ణారెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గ్రామంలోని యువకులకు, భక్త మండళ్లకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన గణపతుల వల్ల నిమజ్జనం తర్వాత చెరువులు, కుంటలు తీవ్రంగా కలుషితమవుతున్నాయి. ఆ నీరు పంట పొలాల్లోకి వెళ్లి భూమిని, పంటలను కూడా కలుషితం చేస్తోంది. దీనివల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. దీనిని అరికట్టాలంటే మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్టించాలి" అని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈ చిన్న ప్రయత్నం చేస్తున్నానని, గ్రామంలో ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, వార్డు సభ్యులు విష్ణు, తిరుపతి రెడ్డి, నాయకులు భీమారెడ్డి, ఐలేని రాజు, ఏనుగంటి రాజు, సుకిత్, మల్లారెడ్డి, రాజేందర్, మహేందర్, బాలల సంక్షేమ సంఘం సభ్యులు మేదాంశ్ రెడ్డి, హిమాన్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అకృత్యాలను ప్రజలు గమనిస్తున్నారు

- కార్యకర్తలంతా రెండేళ్లు కష్టపడితే వచ్చేది బీఆర్ఎస్సే
- మేడేపల్లిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ భరోసా
- భారీ కాన్వాయ్ తో ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు





**ముదిగొండ సెప్టెంబర్ 13 ప్రజావాణి ప్రతినిధి** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన లో శాసనసభ సమావేశాల ద్వారా అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలేయాలని వెళుతున్న శాసనసభ్యులు శాసనమండలి సభ్యులను పోలీసుల ద్వారా అడ్డుకున్న ప్రభుత్వ అకృత్యాలను ప్రజల గమనిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తీవ్రంగా విమర్శించారు తన అనని మాటలను స్పీకర్ ఆపాదిస్తూ విషయనంతటిని పక్కదారి పట్టించిన ప్రభుత్వానికి ప్రజలే తగు గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు రెండేళ్లు మన కార్యకర్తల కష్టపడి పనిచేస్తే అధికారం మనదేనని ఆయన మనోధైర్యాన్ని ఇచ్చారు ప్రజా సమస్యలపై అలుపు ఎరగకుండా పోరాటాన్ని సల్పాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ పాటుపడిన విషయాలను ఇటీవల శాసనసభ సమావేశాల సందర్భంగా జరిగిన పరిణామాలను కార్యకర్తలకు కులం కుశంగా వివరించారు

**సరస్వతి పొదిల దేవేంద్రనాథ్ కు నివాళులు**

ముదిగొండ మండలంలోని మేడేపల్లి ఖానాపురం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ దివంగత నేత సతీమణి సరస్వతి ఇటీవల మరణించిన సంగతి వివిధమే అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పొదిల దేవేంద్రనాథ్ మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఖమ్మం రూరల్ మాజీ మండల అధ్యక్షులు బెల్లం వేణు తిరుమలయపాలెం మాజీ మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న రూరల్ మాజీ జెడ్పిటిసి వరప్రసాద్ ఖమ్మం నగర నాయకులు బలుసు మురళి ఈయన వెంట పార్టీ మాజీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మాజీ మండల కార్యదర్శి గడ్డం వెంకటగౌడ్ రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ పో ట్ల వెంకటప్రసాద్ సీనియర్ నాయకులు బంక మల్లయ్య ఎస్సీ బీసీ మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం తోట ధర్మారావు షేక్ కాజా సమన్వయ నాయకులు బత్తుల వెంకట్రావు మండల నాయకులు పచ్చ సీతారామయ్య కోటి అనంత రాములు మందరపు ఎర్ర వెంకన్న పునుకుల కోటేష్ యాదవ్ కొమ్మూరి రమేష్ కోడె బాబు షేక్ లాలు మల్లేపల్లి శంకర్ కొత్తపల్లి నాగార్జున సామినేని నాగభూషణం పాము సిలవరాజు పడిశాల భద్రయ్య సంజీవరెడ్డి రంగా రెడ్డి సమరబోయిన వీరబాబు వడ్డెల్లి కిరణ్ వీరయ్య నెల్లూరి హనుమంతరావు తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాత మధుసూదనకు ముదిగొండలో ఘన స్వాగతం పలికారు ఆయన వెంట భారీ కానువాయిని ఏర్పాటు చేశారు

# వరద చేరిన ఇంటిని పరిశీలించిన సర్పంచి



**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని నైనాల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఆకుల ప్రమీల ఇంటిలోకి వర్షపు వరద నీరు చేరింది. దీంతో నిత్యావసర సరుకులతో పాటు ఇతర వస్తువులు తడిసిపోయాయి.విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచి యాసం సంధ్య రమేష్ సంబంధిత ఇంటిని సందర్శించి వరద ఇంటిలోకి చేరిన పరిస్థితిపై ఆరా తీశారు.కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన నష్టం ప్రభుత్వ దిష్టికి తీసుకువెళ్లి సహాయం అందించేలా ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. సర్పంచి వెంట ఆమె భర్త బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ ఉన్నారు.

# నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు..

- రాచర్ల లక్ష్మణ్ కుటుంబానికి అభినందనల వెల్లువ



**ఓదెల, సెప్టెంబర్ 13:** మరణించిన అనంతరం కూడా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలనే మహోన్నత ఆశయంతో ఓదెలకు చెందిన రాచర్ల లక్ష్మణ్ కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నేత్రదాన కార్యక్రమం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే అవకాశం లభించింది.

ఓదెల నివాసి రాచర్ల లక్ష్మణ్ మృతి చెందిన అనంతరం, ఆయన బంధువు డాక్టర్ వేణు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. నేత్రదానం ద్వారా మరణించిన వ్యక్తి చూపు మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని వివరించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించారు. అనంతరం వాసన్ ఐ బ్యాంక్ సాంకేతిక నిపుణుడు చందు సహకారంతో లక్ష్మణ్ కార్నియాలను సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంకుకు పంపించారు.ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించి మానవత్వాన్ని చాటిన లక్ష్మణ్ భార్య రాచర్ల కొమురమ్మ, కుమారుడు--కోడలు రాజు, సోనీ, కుమార్తెలు--అల్లుళ్లు జూలపల్లి లత--తిరుపతి, శ్యామల--గోపాల్, ప్రియాంక తదితర కుటుంబ సభ్యులను సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.నేత్రదానం చేయడం ద్వారా లక్ష్మణ్ మరణానంతరం కూడా ఇద్దరి జీవితాల్లో వెలుగుగా నిలిచారని వారు పేర్కొన్నారు. ఒక మనిషి జీవితం ముగిసినా, ఆయన కళ్ల ద్వారా మరో ఇద్దరు ప్రపంచాన్ని చూడగలగడం అత్యంత గొప్ప మానవతా సేవ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొంద్ర లక్ష్మణ్, ఆర్. సారయ్య, అనిల్ కుమార్, తరుణ్, బెజ్జాల రమేష్, కొంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం, మేరుగు సారంగం, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, సంతోష్, నవీన్, అల్లం సతీష్ తదితరులు కుటుంబ సభ్యులను అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

మరణం అంతిమం కాదని.. మనం చేసిన మంచి పని ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని రాచర్ల లక్ష్మణ్ కుటుంబం చాటిచెప్పింది. నేత్రదానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని, మరణానంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఠాకూర్ భవాని సింగ్ మృతి





**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 13. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని భూపతిపేట గ్రామానికి చెందిన, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఠాకూర్ భవానిసింగ్ అనారోగ్యంతో ఆదివారం రోజు ఉదయం మృతి చెందారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. ఆయన గతంలో ఉమ్మడి భూపతిపేట గ్రామ పంచాయితీ (సీతానగరం, చిన్నాఎల్లపురం, వెంగంపేట, కొబలతండా) సర్పంచ్ గా, గూడూరు సొసైటీ చైర్మన్ గా, భూపతిపేట ఎంపీటీసీ గా, గూడూరు మండలం వైస్ ఎంపీపీ గా, మండల కో ఆప్షన్ మెంబర్ గా ఉన్నతమైన పదవులను చేపట్టారు. ఠాగూర్ భవాని సింగ్ మృతి పట్ల పలువురు నాయకులు తమ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వ్యాఖ్యానించారు. అతని మృతి కాంగ్రెస్ పార్టీకి, భూపతి పేట గ్రామానికి తీరనిలోటని కితాబిచ్చారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని అన్ని విధాలుగా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. నాకు భగవాన్సింగ్ ముక్తితో భూపతి పేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బెజ్జంకి మండలంలో బీజేపీ నూతన కమిటీ ఏర్పాటు

- 45 మందితో మండల కార్యవర్గం..
- వివిధ మోర్చాలకు అధ్యక్షుల నియామకం

**బెజ్జంకి, సెప్టెంబర్ 13 (ప్రజావాణి)** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల బీజేపీ నూతన కమిటీని మండల అధ్యక్షులు కొలిపాక రాజు, ఉపాధ్యక్షులుగా గుగ్గిళ్ల మల్లయ్య,గైని రాజు, లెంకల కిషన్‌రెడ్డి, గుగ్గిళ్ల, అడుగని వీరేశం,ప్రధాన కార్యదర్శులుగా బుర్ర మల్లేశం,సంగ రవి, కార్యదర్శులుగా బామండ్ల జ్యోతి,బీరంచంద్రారెడ్డి, జెల్ల అనిల్,గుంటి రాజమల్లు, కోశాధికారిగా వడ్లూరి సాయిలును నియమించారు.బెజ్జంకి మండల మోర్చాల అధ్యక్షులుగా యువ మోర్చా--బుర్ర వినీత్ గౌడ్, మహిళామోర్చా--బండిపెల్లి సునీత,కిసాన్ మోర్చా--సీత భూమయ్య, ఓబీసీ మోర్చా--నూనె అంజయ్య, దళిత మోర్చా--బెజ్జంకి రాజమల్లు,ఎస్టీ మోర్చా--బండి సంతోష్‌లను నియమించారు.మొత్తంగా 45 మందితో మండల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొలిపాక రాజు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ రైతులు,యువత, మహిళలు,బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి గ్రామంలో బీజేపీని బలోపేతం చేసి, ప్రజలకు సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించాలని కోరారు.

# కమలానగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన

- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,



**మేడిపల్లి సెప్టెంబర్ 13( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని కమలానగర్ కాలనీలో ?20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ కాలనీ ప్రజలకు సామాజిక,సాంస్కృతిక, కాలనీ సమావేశాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, కాలనీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,వివిధ కాలనీల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,కమలానగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విషాద కుటుంబానికి ఆర్థిక భరోసా

- బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ కూరాకుల చినరామయ్య

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 13** అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన సిగపట్ల వెంకటేశ్వర్లు గారు ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న అడవిదేవులపల్లి గ్రామ సర్పంచ్ కూరాకుల చినరామయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ. 10,000 /- ఆర్థిక సహాయం అందించారు.ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని సర్పంచ్ కూరాకుల చినరామయ్య హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట వార్డు మెంబర్ బండి ఆంజనేయులు గారు, గ్రామ పెద్దలు రాపోలు పుల్లయ్య గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# యర్రవరం గ్రామంలో ఘనంగా ముస్లిం సోదరుల వనభోజనాలు

- ఆత్మీయంగా కలుసుకున్న కుటుంబాలు.. వెల్లివిరిసిన సోదరభావం





**కోదాడ సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** కోదాడ మండలం యర్రవరం గ్రామంలో ముస్లిం సోదరులు నిర్వహించిన వనభోజనాల కార్యక్రమం సందడిగా, ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. రోజువారీ జీవితంలో బిజీగా ఉండే వారంతా ఒకచోట చేరి ఆత్మీయంగా ముచ్చటించుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలను ఆస్వాదిస్తూ పరస్పరం ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం మరింత సందడిగా మారింది. ఒకరినొకరు పలకరించుకుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు.గ్రామంలో మత సామరస్యం, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి ఆత్మీయ కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండటం ద్వారా గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు.వనభోజనాల సందర్భంగా రుచికరమైన వంటకాలను సిద్ధం చేసి అందరూ కలిసి భోజనం చేశారు. అనంతరం సరదాగా గడుపుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ వనభోజన కార్యక్రమం గ్రామంలోని ముస్లిం సోదరుల మధ్య పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని నిర్వాహకులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్ డి.మస్తాన్ షాల్బి, సర్దార్ , ఖాసీం,ఎస్ డి.లతీఫ్,లాల్మియా ,ఎస్ కె. మౌలాలి సివో , షేక్ నాగులు మీరా, మస్తాన్,మున్నా,సైదా, మొహిన్,నాగుల్ మీరా రఫీ,లషావలి ,జానీపాషా, అఫ్జల్, మీరాసా,రహీమతుల్లా మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల క్రికెట్ సమరం.. హుజూర్‌నగర్‌దే పైచేయి

- పిఆర్సీ అమలు, CPS సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఏ ల సాధన కోసం ఉపాధ్యాయుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

**కోదాడ, సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** పిఆర్సీ అమలు, సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఏ లను వెంటనే మంజూరు చేయాలనే డిమాండ్ల సాధనకు ఉపాధ్యాయుల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు క్రీడాస్ఫూర్తిని చాటేందుకు కోదాడలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల ఉపాధ్యాయుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. కోదాడ క్రికెట్ అకాడమీ గ్రౌండ్‌లో జరిగిన ఈ పోటీలో హుజూర్‌నగర్ టీచర్స్ జట్టు విజేతగా నిలిచింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల విద్యాధికారి మహమ్మద్ సలీం షరీఫ్, పిఆర్టియు టిఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయుల్లో స్నేహభావం, ఐక్యత, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీనునాయక్, టిఎస్ సిపిఎస్ఈ యూ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్, పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పిన్ని మధు, కోదాడ నియోజకవర్గ కెప్టెన్ షేక్ జబ్బార్, హుజూర్‌నగర్ నియోజకవర్గ కెప్టెన్ నూక కుతోటి శ్రీను,పిఆర్టియు టిఎస్ మేళ్లచెరువు అధ్యక్షులు నాగల నరసింహారెడ్డి, కోదాడ మండల అధ్యక్షులు సాదె లక్ష్మీనారాయణ, చింతలపాలెం అధ్యక్షులు దొంగరి లక్ష్మీనారాయణ, కోదాడ మండల ప్రధాన కార్యదర్శి పిడమర్తి అంకులయ్య, మునగాల ప్రధాన కార్యదర్శి సుల్తాని శంకర్, కోచ్ సిద్ధిక్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బాధ్యులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో హుజూర్‌నగర్ టీచర్స్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టును నిర్వాహకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.



# అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

- 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత
- 60 బ్యాగుల్లో బియ్యం గుర్తింపు
- TS 01 UB 7014 ఆటో స్వాధీనం
- ముగ్గురిపై కేసు నమోదు
- ఎస్ఐ డి.సాగర్ ఆధ్వర్యంలో దర్యాప్తు

**కొమురంభీమ్/సిర్పూర్ (టీ), సెప్టెంబర్ 13, (ప్రజావాణి ప్రతినిధి)** సిర్పూర్(టి): అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సిర్పూర్(టి) పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం వెంపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్ వద్ద తనిఖీలు నిర్వహించగా TS 01 UB 7014 నంబర్ ఆటోలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న 60 బ్యాగుల బియ్యం గుర్తించారు. ఈ వ్యవహారంలో ఆటో డ్రైవర్ షేక్ షఫీ, అటెండర్ ఎండీ అహ్మద్, రైస్‌మిల్ యజమాని తుడురు వెంకటరమణపై కేసు నమోదు చేశారు. బియ్యంతో పాటు ఆటోను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ డి.సాగర్ హెచ్చరించారు.







# ఆర్యవైశులు సౌమ్యులు ఆత్మాభిమానం అధికంగా ఉన్నవాళ్లు

- ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- ఉప్పల్ సభలో ముఖ్య మంత్రి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్న వాళ్లని,ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలున్నప్పటికీ ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్ట పడరని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం ఉప్పల్ భగయత్ లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్,ఎంఎల్ ఏ లు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, బండారి లక్ష్మారెడ్డి,ప్రకాష్ గౌడ్,మల్ రెడ్డి రంగా రెడ్డి,నవీన్ యాదవ్,ఎంఎల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, మాజీ ఎంపీ మధు యాష్కీ,ఆర్యవైశ్య ప్రముఖులు లక్ష్మి నారాయణ జిల్లా డి సి సి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరైనారు ముఖ్యమంత్రి మాట్లాడుతూ కష్టాలు, బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్య వైశ్యులని, నేను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషి నేనని అన్నారు.గ్రామంలో ఎంత పేదవాడు పోయినా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరుల నీ గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులే అని తెలిపారు.
ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు అవి వ్యవసాయం, వ్యాపారం మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యని అన్నారు
శాసనమండలిలో దూకుడుగా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తావని ఆశీర్వదించారు నన్ను ముందు గుర్తించింది రోశయ్య రోశయ్య విమర్శించే వారు కాదు, తిట్టే వారు కాదు రోశయ్య చురకలు వేసేవారు అన్నారు రాష్ట్రం విడిపోయినా రోశయ్య గౌరవాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేశామన్నారు.రోశయ్య విగ్రహం ఏర్పాటు పైన కొంతమంది విమర్శలు చేశారు నాలుగు దశాబ్దాల క్రితమే నేను హైదరాబాద్‌కు వచ్చాను మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాద్ అని రోశయ్య తెలిపారని,ఆయన మాటలను గౌరవించి విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు
ఆర్యవైశ్యులను వివిధ ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలుస్తారు
ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కరు మహాత్మా గాంధీ
ప్రపంచంలో ఏ దేశం పోయినా మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వారు ఉండరు, భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ అని వివరించారు.ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వ కారణం అన్నారు అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు పొట్టి శ్రీరాములు పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది దేశ సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలు ఇస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారన్నారు.ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదని,
ఆర్యవైశ్యుల పట్ల మా ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగ పడాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు ఆర్యవైశ్యులందరూ కలిసి ఉంటేనే మీకు బలం సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తే అందరూ గౌరవిస్తారని స్పష్టం చేశారు ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చాం, కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారు రాజకీయాల్లో మీ వాటా మీరు తీసుకోవాలి.. కలిసి కట్టుగా ఉన్నప్పుడు ఇది సాధ్యమవుతుందన్నారు









# బీఎంఎస్ బలోపేతంలో కార్యకర్తలు భాగస్వాములు కావాలి.....రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్

- బీఎంఎస్ జిల్లా కో కన్వీనర్ గా మండవ మధు.

**కోదాడ, సెప్టెంబర్ 13/ ప్రజావాణి** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని బీఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పట్టణంలో జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం బీఎంఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. కార్మికులు లేనిదే ఏ వ్యవస్థ ముందుకు సాగదని, దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్మికులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం సూర్యాపేట జిల్లా కో-కన్వీనర్‌గా కోదాడకు చెందిన మండవ మధును, కోదాడ ట్రావెల్స్ యూనియన్ కోదాడ కన్వీనర్‌గా బూర రమణను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మధు, రమణ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్, జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు బూర శ్రీకాంత్, వినయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా సంకల్ప్ అభియాన్ చిన్నంబావి మండల కార్యా శాల

● సేవా సంకల్ప అభియాన్లో నెలరోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు.







**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 13** చిన్నంబావి మండల పరిధిలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కుర్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీఆధ్వర్యంలో""సేవా సంకల్ప అభియాన్"కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్ నాగేందర్ గౌడ్ హాజరయ్యారుఈ సందర్భంగా ముఖ్య అతిథి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన సంకల్ప అభియాన్ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈనెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు నెల రోజులపాటు ప్రజాసేవ, సామాజిక సేవ, సంక్షేమం తదితర అంశాల కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు కార్యచరణ రూపొందించునున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం సాధిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకి మరింత చెరువు కావడమేఈ అభియాన్ అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి సంపత్ సేవా సంకల్ప అభియాన్ కో కన్వీనర్ గోపాల్ నాయుడు నాయకులు వెంకటయ్య. గోపాల్. నారాయణ. భగవంతు. ఆంజనేయులు లింగస్వామి. టైలర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా సామల రామ్‌రెడ్డి

● కోదాడ బార్ అసోసియేషన్ అభినందనలు....
● గ్రామీణ ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎదిగిన రామ్‌రెడ్డి..
● న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్ష..



**కోదాడ, సెప్టెంబర్ 13/ ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన సాముల రామ్‌రెడ్డికి కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని గ్రామీణ ప్రాంతం (హుజూర్ నగర్ ప్రాంతం) నుంచి వచ్చి, ప్రముఖులను ఎదుర్కొని హైదరాబాద్‌లో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రామ్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని న్యాయవాదుల సంక్షేమం, గౌరవం మరియు హక్కుల పరిరక్షణకు మరింత కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. న్యాయవాదులతో పాటు అందరికీ ఆయన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ రామిశెట్టి రామకృష్ణ,సీనియర్ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి , మేకల వెంకట్రావు, కొండల్ రెడ్డి తదితరుల న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

● ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీరప్ప గడ్డ డివిజన్లోని కళ్యాణపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీ ఈస్ట్ కళ్యాణపురిలో కాలనీల అసోసియేషన్ ల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళ్యాణ్పురి రాఘవేందర్ నగర్ కాలనీ, ఈస్ట్ కళ్యాణపురి మరియు సాయిరాం నగర్ కాలనీల అసోసియేషన్లు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో కాలనీ సభ్యులకు మట్టి వినాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని అన్నారు పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఈనాడు పర్యావరణాన్ని మనము కాపాడితే పర్యావరణం మన భావి తరాలను కాపాడుతుందని అన్నారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకాన్ని తగ్గించాలన్న ఒక గొప్ప సంకల్పంతో మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జిహెచ్ఎంసి ద్వారా మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా జిహెచ్ఎంసి 150 డివిజన్లో డివిజన్ కి సుమారు 5000 మట్టి విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టేదని గుర్తు చేశారు. ముఖ్యంగా యువత, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో కళ్యాణ్పురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వికాస్, GS గణేష్, మాధవి, శ్వేత, స్వప్న, ఏఎస్ఎన్ మూర్తి,శంకర్, ప్రదీప్, మరియు వారి కమిటీ సభ్యులు రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు టి జి గౌడ్ , మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాజేశం, అదేవిధంగా ఈస్ట్ కళ్యాణపురి సభ్యులు రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు ముకుంద రావు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ బాలకృష్ణ గౌడ్, శ్యామ్,అదేవిధంగా కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలుష్యానికి చెక్.. ఎకో గణపతికి జై!

● మెగాయూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పర్యావరణహిత విగ్రహాల పంపిణీ




**చందానగర్, సెప్టెంబర్13 (ప్రజావాణి):** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మెగాయూత్ ఫోర్స్ తెలంగాణ వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. అను ఫర్నిచర్ పక్కన మెగాయూత్ ఫోర్స్ తెలంగాణ వెస్ట్ జోన్ కన్వీనర్ డి.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.దంగేటి ప్రజ్ఞన్ కృష్ణ మరియు చైతన్య కృష్ణ చేతుల మీదుగా భక్తులకు పర్యావరణహిత గణపతి విగ్రహాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, పర్యావరణహిత విగ్రహాలను వినియోగించాలని నిర్వాహకులు సూచించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున పర్యావరణహిత గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిక్కిరెడ్డి విష్ణుమూర్తి, సుంకర శ్రీనివాస్, బెజవాడ వెంకట్రావు, పైడిపర్తి వెంకటేశ్వరరావు, కె. ప్రసాద్, జి. గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు.. నిర్వహిద్దాం..

● కోదాడ నియోజకవర్గ గణేష్
● ఉత్సవ కమిటీ సమావేశంలో అధ్యక్షులు కోదుమూరి ప్రవీణ్, వోరుగంటి పురుషోత్తం..
● 11 రోజుల ఉత్సవాల యాక్షన్ ప్లాన్, షెడ్యూల్ ఖరారు.





**కోదాడ, సెప్టెంబర్13/ ప్రజావాణి** కోదాడ నియోజకవర్గవ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా, అత్యంత భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయాలని నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోదుమూరి ప్రవీణ్, టౌన్ అధ్యక్షులు వోరుగంటి పురుషోత్తం పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడలో నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నవరాత్రుల్లో చేపట్టాల్సిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలపై కమిటీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించి, రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు.సమావేశంలో పాల్గొన్నవారు:ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు జల్ల జనార్ధన్ రావు, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి, కనగాల నారాయణ, నూన సులోచన, వి. లక్ష్మి, శైలజ, కట్టకొడు నాగేంద్రాచారి, చిలుకూరి శ్రీను, రాయపూడి వెంకట నారాయణ, చల్లా విజయ శేఖర్, ఉడత విశ్వనాథం, బెలిదే అశోక్, సుదర్శన్, ఎపూరి గణేష్, బడావోతు రమేష్ నాయక్, వంగోడతు రమేష్ నాయక్, మునగాల నరేష్ యాదవ్, గద్దెల శ్రీనివాస్, వోరుగంటి ప్రభాకర్, అంబాడి సుధాకర్ రెడ్డి, జి. సోమయ్య, కోదుమూరి విశ్వేశ్వర్, చల్లా వెంకటేశ్వర్లు, చల్లా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

● కులమత విభేదాలకు తావులేకుండా వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి
● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి



**మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి, సెప్టెంబర్ 13: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**సంగారెడ్డి పట్టణ ప్రజలకు వినాయక చవితి పర్వదినం సందర్భంగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి పండుగను కులమత విభేదాలకు తావులేకుండా, భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అలాగే తొమ్మిది రోజులపాటు జరిగే వినాయక ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు అన్ని వినాయక మండపాలను సందర్శించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.వినాయకుని కృపతో సంగారెడ్డి పట్టణ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తూర్పు జయప్రకాశ్ రెడ్డి తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు భక్తితో జరుపుకుందాం.. బాధ్యతతో నిర్వహిద్దాం: వెంకటాపురం సీఐ ఎం. రమేష్

● అనుమతులు తప్పనిసరి -- డిజేలకు అనుమతి లేదు!
నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: పోలీసుల హెచ్చరిక







**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 13 (ప్రజావాణి):**వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని వెంకటాపురం సీఐ ఎం. రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.

ఉత్సవ నిర్వాహకులకు పోలీసుల మార్గదర్శకాలు:

ఆన్‌లైన్ అనుమతులు తప్పనిసరి: గణేష్ మంటపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల అధికారుల నుంచి ముందస్తు అనుమతులు పొందాలని, ప్రతి నిర్వాహకుడు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ ఇబ్బందులు ఉండకూడదు: ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను అనుకూలమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ భద్రత: మండపాల వద్ద విద్యుత్ వైరింగ్, కనెక్షన్ల విషయంలో తగిన ప్రమాణాలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

డిజేలపై పూర్తి నిషేధం: గణేష్ ఉత్సవాల సందర్భంగా డిజే సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డిజేలు ఏర్పాటు చేసినా, తీవ్ర శబ్ద కాలుష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భద్రతా చర్యలు: మండపాల వద్ద రాత్రి వేళల్లో భద్రతా చర్యలు చేపడుతూ నిర్వాహకులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.యువత, నిర్వాహకులు, భక్తులు సంయమనం పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సీఐ రమేష్ కోరారు. భక్తితో వినాయకుని ఆరాధిస్తూ, బాధ్యతతో ఉత్సవాలను నిర్వహించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ కే. తిరుపతిరావు, నవరాత్రి ఉత్సవాల కమిటీ నిర్వాహకులు మరియు పురప్రముఖులు పాల్గొన్నారు.

# వసూళ్ల ఆరోపణలపై ఎస్సైకి స్థానచలనం

● రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంలో ఎస్సైపై చర్యలు
● బెజ్జూరు ఎస్సై సర్దాజ్ పాషాపై ఆరోపణలు
● పోలీస్‌స్టేషన్ బాధ్యతల నుంచి తప్పింపు
● జిల్లా కేంద్రానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు
● ఈ నెల 11న ఉత్తర్వులు జారీ
● వసూళ్ల ఆరోపణలపై విచారణ
● ఆరోపణలు నిర్ధారణ కావడంతో చర్యలు తీసుకున్నట్లు సమాచారం
● తదుపరి శాఖాపరమైన చర్యలపై ఉత్కంఠ



**కొమురంభీమ్/బెజ్జూరు, సెప్టెంబర్ 13, (ప్రజావాణి ప్రతినిధి)**బెజ్జూరు: రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంలో బెజ్జూరు ఎస్సై సర్దాజ్ పాషాపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. స్టేషన్ బాధ్యతల నుంచి తప్పించి జిల్లా కేంద్రానికి అటాచ్ చేస్తూ ఈ నెల 11న ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. వసూళ్లకు పాల్పడ్డారనే ఫిర్యాదులపై విచారణ జరిపిన అధికారులు ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై తదుపరి శాఖాపరమైన చర్యలు ఉంటాయా అన్నది చర్చనీయాంశంగా మారింది.

సోమవారం, సెప్టెంబర్ 14, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

15

# పెయింటింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజావాణి సెప్టెంబర్ 13** కమలాపూర్ మండల కేంద్రంలో పెయింటింగ్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమలాపూర్ మండల పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇనుగాల సమ్మయ్య ఉపాధ్యక్షునిగా గొర్రె అశోక్ అంకిల సాంబరావు ప్రధాన కార్యదర్శిగా నాగపురి కోటి స్వక్త కార్యదర్శిగా ముత్యాల రమేష్ కోశాధికారి చిలువేరు లక్ష్మణ్ గౌరవ సలహాదారులు జయకర్ సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ పెయింటింగ్ అసోసియేషన్ లో దాదాపు 175 మంది సభ్యులు కలరు

# మత్తడి పోస్తున్న బయ్యారం పెద్ద చెరువు

- ఆనందంలో రైతులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 12(ప్రజా వాణి )** మహబూబాబాద్ జిల్లాలోని చారిత్రాత్మక బయ్యారం పెద్ద చెరువు భారీ వర్షానికి నిండి మత్తడి పోస్తుండటంతో స్థానిక రైతులు,ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాకతీయుల కాలం నాటి బయ్యారం పెద్ద చెరువు సుమారు 900 ఎకరాల విస్తీర్ణంలో ఉండి ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు పారుతోంది.చెరువు మత్తడి దూకడంతో భూగర్భ జలాలు పెరుగుతాయని, సాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.చెరువు అలుగు పారే దృశ్యాలను చూసేందుకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.వరద ఉధృతి నేపథ్యంలో పోలీసులు అలుగు వద్ద తగు భద్రతా చర్యలు, ఆంక్షలు ఏర్పాటు చేశారు.

# మళ్లీ అక్రమానికి రంగం సిద్ధం..?

- రక్షణ కవచం తొలగింపు...?
- వార్తా కథనంపై ఆరా..?
  ప్రశ్నించే గొంతుకల ఆక్రోషం...?
- ఆ...పరిధీ ఈ పరిధి అంటూ నిర్లక్ష్యంగా
  వ్యవహరిస్తున్న తహసిల్దార్లు..?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం..3







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం చిన్న మండవ మున్నేరు పరివాహక ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా లక్షలాది రూపాయల ఇసుక అక్రమ రవాణా పై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఇటీవల వార్తా కథనాలకు తాత్కాలికంగా బ్రేక్ వేసిన అక్రమార్కులు వార్త కథనాలకు స్పందనగా స్థానిక గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు మున్నేరులోకి వెళ్లకుండా బారికెట్లను ఏర్పాటు చేసినప్పటికీ గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసినట్లు స్థానిక గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. మన ప్రజావాణి తెలుగు దినపత్రిక వార్తా కథనాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారిన నేపథ్యంలో అక్రమార్కులు కొంతకాలం ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా బంద్ చేసి మళ్లీ రవాణా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఈ మేరకు లోకల్ నాన్ లోకల్ అంటూ కొందరు ప్రశ్నించే గొంతుకలు రంగ ప్రవేశం చేసి ఇటీవల ఓ ప్రాంతంలో కీలక సమావేశం నిర్వహించినట్లు సమాచారం అందింది. ఈ సందర్భంగా కొందరు మన ప్రజావాణి వార్త కథనాలపై ఆరా తీసి వార్త కథనాలు రాయడంపై కొంత అసహనం వ్యక్తం చేసి అక్రమార్కులకు వెన్నుదన్నుగా మాట్లాడినట్లు తెలిసింది. గతంలో ఇదే వ్యవహారంపై ప్రశ్నించని కొందరు కన్నెత్తి చూడని మరికొందరు ప్రజావాణి కథనాలపై రాద్ధాంతం చేయటం విశేషమని స్థానిక ప్రజలు కొందరు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. కాగా మున్నేరు ప్రాంతంలోని భూములు ఎక్కువ భాగం ముదిగొండ ప్రాంతంలో ఉన్నాయని చింతకాని మండలంలో రాకపోకలు సాగించడానికి అనుకూలంగా ఉందని గతంలో తాహ సిల్దార్ పత్రిక ముఖంగా వ్యాఖ్యానించారు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈనాటి వరకు కూడా సరిహద్దులు నిర్ణయించి సర్వే చేయకపోవడం వెనుక పలు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ మైనింగ్ అధికారులు స్పందించి ముదిగొండ చింతకాని మండలాలకు సంబంధించిన భూముల వివరాలు సమగ్ర సర్వే చేసి బహిర్గతం చేయాలని ముదిగొండ చింతకాని మండలాల ప్రజలు ప్రజాసంఘాల కార్యకర్తలు కోరుతున్నారు.

# ఘనంగా ఆర్ కృష్ణయ్య 72వ జన్మదిన వేడుకలు

- బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ సందేళ్ళ వెంకన్న



**ప్రజావాణి సెప్టెంబర్ 13** బిసి జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య 72వ జన్మదిన వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గం బిసి జేఏసీ అధ్యక్షులు సందెల వెంకన్న ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక జేఎస్ఎస్ కార్యాలయంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా బిసి జేఏసీ గౌరవ అధ్యక్షుడు చెందుపట్ల జనార్దన్ పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు చెందుపట్ల జనార్ధన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నటువంటి ఆర్ కృష్ణయ్య గారి సేవలను కొన్ని యాడారు 1994వ సంవత్సరంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘాన్ని స్థాపించి బలహీన వర్గాల బిడ్డలను చైతన్య పరుస్తూ వారు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదుగుటకు తన వంతు కృషి చేస్తూ బీసీల ఆశాజ్యోతి గా వెలుగుతున్న ఆర్.కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకొని బీసీ అందరూ ఏకమై స్థానిక సంస్థలు చట్టసభల్లో 50% రిజర్వేషన్ సాధించేంతవరకు ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు అదేవిధంగా పోరాట పార్టీ బీసీల ముద్దుబిడ్డగా బీసీల రాజ్యాధికారం కొరకు నడుం బిగించారని విజ్ఞప్తి చేసినారు కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్ప కాయల సాగరం మంచికట్ల మురళి బుర్ర కుమార్ ఆకుల సదానందం మామునూరు ప్రవీణ్ కుమార్ మంద బిక్షపతి కన్నెబోయిన రాజయ్య సబ్బని రాజేందర్ పిట్ట శ్రీనివాస్ ఎండి బాబా గుండాల రాజారాం మంచి కట్ల విజయ్ పొంగు సమ్మయ్య తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు అందజేసినారు

# 391 లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...

- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**సెప్టెంబర్ 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 391 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బీర్ల అయిలయ్య ఆదివారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా చెక్కుల వివరాలు ఇలా ఉన్నాయి.. బొమ్మల రామారం మండలం-60 చెక్కులు , తుర్కపల్లి మండలం-30 చెక్కులు ,రాజాపేట మండలం-33 చెక్కులు , యాదగిరిగుట్ట మండలం-82 చెక్కులు , మోటకొండూరు మండలం - 33 చెక్కులు , ఆలేరు మండలం-39 చెక్కులు ,ఆత్మకూరు మండలం-44 చెక్కులు , గుండాల మండలం-33 చెక్కులు హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు-37 చెక్కులను అందజేశారు.ఈ సందర్భం గా బీర్ల అయిలయ్య మాట్లా డుతూ , అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద , మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ వారి కష్టాల్లో తోడుగా ఉంటోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలు , రైతులు , మహిళలు , యువత , విద్యార్థులు , నిరుద్యోగులు , కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు , రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగ వంతం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ , మహాలక్ష్మి పథకం ద్వారా మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ , రూ. 500కే గ్యాస్ సిలిండర్ , ఇందిరమ్మ ఇళ్లు , కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ , ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలుగుతోందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో కూడా సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని , నియోజక వర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. సీఎంఆర్యఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించడం వల్ల ఎంతో ఊరట లభించిందని పేర్కొన్నారు.

# మాజీ డైరెక్టర్ భీమయ్య కన్నుమూత

- సర్పంచి,జేఎంఎం జాతీయ నేత ఘన నివాళి



**ప్రజావాణి,నెల్లికుదురు:**మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఆసోద భీమయ్య(58) కన్నుమూత బాధాకరమని స్థానిక సర్పంచి చిర్ర యాకాంతంగౌడ్, మాల మహానాడు జాతీయ కార్యదర్శి విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన భీమయ్య పార్థివ దేహాన్ని వారు ఆదివారం సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు భీమయ్య కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రయత్నం చేసి పరామర్శించారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ భీమయ్య మృతితో కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.భాస్కర్ మాట్లాడుతూ భీమయ్య కన్నుమూతతో ఉద్యమానికి తీరని లోటు అన్నారు.వారి వెంట పిఏసీఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్,గ్రామస్తులు తాళ్ల రామిరెడ్డి, చిర్ర వెంకట్, పిడుగు మురళి ఎస్ కె అజీమ్,నాగ మురళి పలువురు గ్రామ పెద్దలు ఉన్నారు

# నిర్మల్ పోలీసులపై నిరాధార ఆరోపణలు సరికాదు

- స్వార్థపూరిత శక్తుల తప్పుడు ప్రచారాన్ని ఖండించిన పోలీస్ అధికారుల సంఘం.. ఎస్పీ డా. జి. జానకికి సంపూర్ణ మద్దతు


NIRMAL DISTRICT POLICE OFFICERS ASSOCIATION

PRESIDENT Dandekar Sai Kumar Cell : 9963453004 | Reg No. | SECRETARY S. Srikanth Cell : 8500977402

VICE PRESIDENTS M. Krishna Cell : 8712659514 K. Sai Krishna Cell : 8712659576

ORGANIZING SECRETARY B. Ramniranjan Rao Cell : 8712659570

JIONT SECRETARY K. Santosh Cell : 9494313007

TREASURER M. Madhav Cell : 9491558545

EXECUTIVE COMMITTEE MEMBERS Bitla Persis Cell : 8712566295 V. Mahender Reddy Cell : 9490739471 J. Sai Kiran Cell : 9063759820 K. Shambhu Dev Cell : 9182180766 T. Venkataramana Cell : 9849985873 P. Gangadhar Cell : 9676668695

(PRESS RELEASE)
నిర్మల్ జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం
నిర్మల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం

తేదీ:13.సెప్టెంబర్.2026 స్థలం: నిర్మల్

నిర్మల్ పోలీసుల ముసుగులో స్వార్థపూరిత శక్తులు చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తూ — జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS గారికి పోలీస్ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు.

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 13:--**నిర్మల్ జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిపై కొందరు చేస్తున్న నిరాధార ఆరోపణలను నిర్మల్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. స్వార్థపూరిత ప్రయోజనాల కోసం పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీసేలా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సంఘం విజ్ఞప్తి చేసింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి ఆధ్వర్యంలో పోలీస్ శాఖలో సంక్షేమం, పారదర్శకత, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంది.పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎస్పీ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని సంఘం తెలిపింది. సిబ్బంది సెలవులు, బదిలీలు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొంది. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపింది.పోలీసు సిబ్బందికి సంబంధించిన ఆర్థిక సమస్యల పరిష్కారంలో భాగంగా సహకార రుణాల విషయంలోనూ చర్యలు తీసుకుంటున్నట్లు సంఘం వెల్లడించింది.సిబ్బంది తీసుకున్న రుణాలకు సంబంధించి చెల్లింపులు, జీతాల నుంచి మినహాయింపులు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సహకారం అందిస్తున్నారని పేర్కొంది.అదేవిధంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సత్వరమే స్పందించేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని సంఘం తెలిపింది. ఆరోగ్య సమస్య లతో బాధపడుతున్న సిబ్బందికి అవసరమైన వైద్య సహాయం అందించడంతో పాటు, పోలీసు కుటుంబాల సంక్షేమానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది. నిర్మల్ జిల్లా పోలీసు శాఖ పరిధిలోని విద్యా సంస్థలు, ముఖ్యంగా ××ు బాసరలో చదువుతున్న విద్యార్థుల భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సంఘం తెలిపింది. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని, వారి భద్రతకు సంబంధించిన అంశాల్లో పోలీసులు అవసరమైన సహకారం అందిస్తున్నారని పేర్కొంది. సిబ్బందిపై వచ్చే ఫిర్యాదులను కూడా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిశీలిస్తున్నారని, విధుల్లో ఎవరైనా తప్పు చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే విధానం కొనసాగుతోందని సంఘం స్పష్టం చేసింది. అదే సమయంలో నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిపై వ్యక్తిగత కక్షలు, స్వార్థ ప్రయోజనాలతో తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొంది. పోలీసు అధికారుల సంఘం ఎన్నికలు, సిబ్బంది సంక్షేమం,బదిలీలు తదితర అంశాల్లోనూ పారదర్శకత పాటిస్తున్నట్లు సంఘం తెలిపింది. పోలీస్ శాఖలో క్రమశిక్షణకు విఘాతం కలిగించేలా లేదా అధికారుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేయడాన్ని సహించబోమని స్పష్టం చేసింది. మహిళా పోలీసు అధికారులపై, ముఖ్యంగా ఐపీఎస్ అధికారి పట్ల కూడా నిరాధార ఆరోపణలు,తప్పుడు ప్రచారం చేయడం సరికాదని సంఘం పేర్కొంది. ఇలాంటి ప్రచారాల వల్ల పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగే అవకాశం ఉందని, వాస్తవాలను తెలుసుకోకుండా ఎలాంటి ఆరోపణలను నమ్మవద్దని ప్రజలకు సూచించింది. పోలీసు శాఖలోని అధికారులు, సిబ్బంది సంక్షేమం, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఎస్పీ డా. జి. జానకి పనిచేస్తున్నారని, ఆమెకు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని సంఘం అధ్యక్షుడు దండేకర్ సాయి కుమార్, కార్యవర్గ సభ్యులు ప్రకటించారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి: గూడెం మహిపాల్ రెడ్డి

- సాయికృపా, సాయిభగవాన్ కాలనీల్లో నూతన వినాయక షెడ్ల ప్రారంభం





**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయికృపా కాలనీ, సాయిభగవాన్ కాలనీలలో నూతనంగా నిర్మించిన వినాయక షెడ్లను ఆదివారం ఉదయం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహిస్తూ భక్తిభావాన్ని చాటుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, బోయిని బాలమణి బాలరాజు, కొల్లూరి మల్లేష్, నవనీత జగదీష్, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం

- పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 13. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా. గూడూరు మండల కేంద్రం పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన, దారావత్ విజయ, అప్పారాజుపెల్లి ఏఎన్ఎం గా విధులు నిర్వాస్తున్నది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతతూ.. పెద్ద కర్మకు హాజరు అయి వారి కుటుంబానికి 1991-92 సంవత్సరంలో, గూడూరు ఉన్నత పాఠశాలలో చదివిన 10వ, తరగతి పూర్వ విద్యార్థులు మిత్రుల సహకారంతో 50.000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి, ధారావత్ విజయ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోరే పాపయ్య, దారవాత్ భద్రు, బత్తుల లక్ష్మణ్, నూకల ఉపేందర్, ఈసం రమేష్, చుంచ బాలయ్య, రజిత, సుజాత, బెతం లక్ష్మి నారాయణ, ఎండీ. రహమాత బాబా, సీతారాం, చెన్న బోయిన లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా శివదాసు శ్రీహరి నియామకం

**సూర్యాపేట, సెప్టెంబర్ 13 ( మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా శివదాసు శ్రీహరి నియమితులయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం, హక్కుల పరిరక్షణ, భద్రత, ఐక్యతే లక్ష్యంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ను సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఈ నియామకం చేపట్టినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు శెట్టి అశోక్, జాతీయ ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీహరి నియామకం జరిగింది. శెట్టి వెంకటేష్ గౌడ్ సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక సీఈవోగా, తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కోలా వెంకట జనార్ధన్ రావు గరుడ ఐ మీడియా సీఈవోగా పనిచేస్తున్నారు. తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కంభంపాటి సోమయ్య బాధ్యతలు



నిర్వహిస్తుండగా, ఆయన సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్‌గా కూడా కొనసాగుతున్నారు. తాజాగా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన శివదాసు శ్రీహరి సూపర్ టీవీలో జిల్లా కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, వృత్తి భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలు, అవగాహన, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం పనిచేస్తోందని నాయకులు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతను పెంపొందించడం, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అవసరమైన సందర్భాల్లో సమష్టిగా స్పందించడం అసోసియేషన్ ప్రధాన లక్ష్యాల్లో భాగమని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, మండలాల వారీగా తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేయాలనే ఆసక్తి ఉన్న జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు అసోసియేషన్‌లో చేరి తమ వంతు సహకారం అందించాలని నాయకులు కోరారు. సూర్యాపేట జిల్లా నియోజకవర్గాలు, మండలాల వారీగా తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీల్లో బాధ్యతలు స్వీకరించేందుకు ఆసక్తి ఉన్న వారు జాతీయ ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్ గౌడ్‌ను 9052045435 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల దినోత్సవం

- ఆదివాసీ హక్కులకు రక్షణ ఏది
- ఆదివాసీ హక్కులు బిక్ష కాదు? భారత రాజ్యాంగం అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు గుర్తించిన హక్కులు
- కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ హక్కులు అమలు చేయడం లో విఫలం - తుడుందెబ్బ

**కొత్తగూడ మండల ప్రతినిధి సెప్టెంబర్ 13. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, ఎకొత్తగూడ మండల కేంద్రం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. తదానంతరం తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 13 న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే అఫ్ ఇండైజెనౌస్ రైట్స్ / ఉండ్రిప్ అన్నివెర్సర్య్ ) గా పాటిస్తారు. ఐక్యరాజ్య సమితి ఆదివాసి ప్రజల హక్కుల ప్రకటన ఉండ్రిప్ ( అన్ డిక్లరేషన్ ఆన్ థ రైట్స్ అఫ్ ఇండైజెనౌస్ ప్యూపిల్స్ ) 2007 సెప్టెంబర్ 13న ఐక్యరాజ్య సమితి ఈ ప్రకటనను ఆమోదించింది. ప్రపంచ వ్యాప్తంగా 144 దేశాలు ఈ సమావేశం లో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఉండ్రిప్ ఆదివాసి ప్రజలకు సామూహిక హక్కులు భూమి సహజ వనరులు సంస్కృతి సాంప్రదాయాలు భాష స్వయంపాలన అభివృద్ధి లో భాగస్వామ్యం వివక్షకు వ్యతిరేక రక్షణ వంటి అంశాలకు అంతర్జాతీయ ప్రమాణాన్ని ఏర్పరుస్తుంది. ఈ ప్రకటన లలో మొత్తం 46 హక్కులు ఉన్నాయి. అందువల్ల సెప్టెంబర్ 13 కేవలం ఒక వేడుక రోజు కాకుండా ఆదివాసీల హక్కులు, చట్టాలు, భూమి, అడవి సంస్కృతి, సాంప్రదాయాలు, స్వయంపాలన అంశాలపై ఆదివాసి సమాజంలో అవగాహన పెంచాలని, ఈ రోజును ఆదివాసి సంఘాలు సంస్థలు పాటిస్తున్నాయి. ఆదివాసి హక్కులు బిక్ష కాదు భారత రాజ్యాంగం అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు గుర్తించిన హక్కులు జల్ జంగిల్ జమీల్ భాషా సంస్కృతి సాంప్రదాయం



స్వయంపాలన గౌరవం సమానత్వం ఇవన్నీ ఆదివాసి హక్కుల పరిరక్షణలో కీలకమైన అంశాలు. సెప్టెంబర్ 13న అధికారికంగా ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం వరల్డ్ ఇండి జీనియస్ పీపుల్స్ రైట్స్ డే గా ప్రత్యేకంగా ప్రకటించిందని చెప్పడం కంటే, 2007 సెప్టెంబర్ 13 న ఉండ్రిప్ ఆమోదించబడిందని చెప్పడం చాలా ప్రత్యేకంగా ఉంటుంది. భారతదేశంలోని అనేక ఆదివాసి సంఘాలు సంస్థలు ఆ రోజున ఆదివాసీ హక్కుల దినంగా పాటిస్తున్నాయి. భారతదేశంలో ఆదివాసి హక్కుల చర్చకు భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 1/70,పేసా చట్టం 1996, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006 ఆదివాసి హక్కులు అలాగే ఇతర రక్షణ చట్టాలు ముఖ్యమైనవి ప్రత్యేకంగా 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ఏరియాలో గ్రామసభ ప్రాంత భూమి రక్షణ అటవీ హక్కులు స్థానిక స్వయంపాలన వంటి అంశాలు ఆదివాస హక్కుల ఉద్యమంలో కీలకంగా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ప్రజల హక్కులు చట్టాలు అమలుచేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆదివాసీల హక్కులు, చట్టాలు అమలు కాకపోవడంతో ఆదివాసీలు అణిచివేతకు, దోపిడీకి గురువుతున్నారని ఆవేదన చెందారు. ఆగస్టు 09 నీ ఐక్య రాజ్య సమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ప్రకటించింది. సెప్టెంబర్ 13 నీ ఉండ్రిప్ (అన్ డిక్లరేషన్ ఆన్ థ రైట్స్ అఫ్ ఇండైజెనౌస్ ప్యూపిల్స్) ఆమోదించిన రోజును ఆదివాసీ హక్కుల దినం గా పాటించిది. ప్రభుత్వాలు అలాగే ఆదివాసి ప్రజల ప్రతినిధుల మధ్య రెండు దశాబ్దాలకు పైగా జరిగిన చర్చలు అనంతరం 2007 సెప్టెంబర్ 13న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆదివాసి ప్రజల హక్కుల ప్రకటన ను ఆమోదించడాన్ని న్యాయానికి అలాగే మానవ గౌరవానికి లభించిన విజయంగా, మానవ హక్కుల హై కమిషన్ స్వాగతించారు. ఆదివాసి జీవన విధానం పర్యావరణం అడవులు అక్కడ ఉండే సహజ వనరులు మొదలైన వాటితో ముడిపడి ఉంది. కానీ సమాజం వారి హక్కుల నుండి దూరం చేసే సంక్షోభం నుండి వీరిని రక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. 1994 లో ఐక్య రాజ్య సమితి ఆగస్టులో 09న ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించారు. కానీ మానవ ఆదిమ జాతుల హక్కులు వాటి రక్షణకై దైవంగా ఆదివాసుల హక్కుల రక్షణకు వారు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ.. ఐక్యరాజ్యసమితి స్థానిక ప్రజలపై కొనసాగుతున్న హింస మీద 2006 జూన్ 29న ప్రపంచ మానవ హక్కుల కౌన్సిల్ ఆదివాసీల హక్కుల రక్షణకై ఒక తీర్మానం జరగాలని సూచించింది. అప్పుడు మానవ హక్కుల కౌన్సిల్ యు ఎన్ ఓ లు కలిసి, ఆదివాసీల హక్కుల రక్షణకు తీర్మానించాయి. ఈ తీర్మానం ప్రకారం జనరల్ అసెంబ్లీ 2007 సదస్సులో ప్రతి ఏటా సెప్టెంబర్ 13 తేదీ ని ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీ హక్కుల దినం జరుపుకోవాలని ప్రకటించింది. దీనిని వర్కింగ్ గ్రూప్ సమావేశంలో చర్చించి ఆదివాసుల హక్కుల చట్టాలు, భాషలు, సంస్కృతి, సాంప్రదాయాలు ఆదివాసులు వివక్ష నుండి స్వతంత్రత పొంది, శాశ్వతంగా స్వేచ్ఛ పొందడానికి అమలు చేయవలసిన ముఖ్య అంశాలను వెల్లడించింది. దీనిలో ఆదివాసీల కోసం 46 హక్కులను కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు, మల్లెల రాము, తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్, తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుడుం దెబ్బ నాయకులు మల్లెల లక్ష్మన్, సిద్దబోయిన లక్ష్మినారాయణ, మొండ్రాయి గూడెం గ్రామ ఉపసర్పంచ్ బంగారి నరేష్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు బంగారి విజయ్, తుర్స మధు, మోకాళ్ళ కృష్ణ, తాటి అనిల్, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకుడు, రచయిత గుమ్మడి లక్ష్మి నారాయణ, వాసం నర్సయ్య, బంగారి నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో యూత్ కాంగ్రెస్ భారీ ధర్నా - బిఆర్ఎస్ తీరుపై మండిపాటు

- ప్రజా సమస్యలు వదిలి రాద్ధాంతం చేస్తున్న బిఆర్ఎస్ - యూత్ కాంగ్రెస్ ఫైర్



**రేగొండ, సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** భూపాలపల్లి–పరకాల ప్రధాన రహదారిపై రేగొండ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. రేగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతిఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో టిఆర్ఎస్ నాయకుల తీరుపై నాయకులు మండిపడ్డారు.
ధర్నాలో ప్రధాన డిమాండ్లు:
"రాజకీయ కక్షలు కాదు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
అశాంతి కాదు – అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
అవమానం కాదు – ప్రతి వర్గానికి గౌరవమే కాంగ్రెస్ విధానం"
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులు వేస్తుంటే, దీ=ూ నాయకులు అసెంబ్లీని వేదికగా చేసుకుని ప్రజల దృష్టిని మరల్చేందుకు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంది. సభా నియమాలను ఉల్లంఘిస్తూ, స్పీకర్ పదవిని అవమానించేలా ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. BRS దళిత వ్యతిరేక చర్యలను మానుకోవాలి" అని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:రేగొండ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్నం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కొండమల్ల అనిల్, ముదమళ్ళ నరేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మొలుగూరి శ్రీను, టౌన్ ఉపాధ్యక్షులు సామల సురేందర్, బోయిన తిరుపతి, జగ్గయ్యపల్లె గ్రామ యూత్ అధ్యక్షులు, దమ్మన్నపేట గ్రామ యూత్ అధ్యక్షులు ఐలి మధుకర్, నారాయణపూర్ యూత్ అధ్యక్షులు గణపాక కోటి, రంగేపల్లి ఉపాధ్యక్షులు బొచ్చు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి లో మట్టి వినాయక విగ్రహాలు ను పంపిణి చేసిన మల్లా రెడ్డి

- మాజీ మంత్రి మేడ్చెల్ ఎం ఎల్ ఏ చామకూర మల్లా రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి లో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణి కార్యక్రమంలో పాల్గోని పంపిణి చేయడం జరిగింది. నాగారం మాజీ



కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్ఠిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి విగ్రహాల వినియోగంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి విగ్రహాలను ప్రజలకు అందజేయడం అభినందనీయం. మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి పర్యావరణహితమైన వినాయక చవితిని నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి సందేశాన్ని అందించవచ్చు.

# చిన్నంబావి మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ

- కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి పగిడాల శ్రావణి



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 13** చిన్నంబావి:మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండాను కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి పగిడాల శ్రావణి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుంట్ల కవితను ముఖ్యమంత్రిగా చేయడమే తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తల ప్రధాన లక్ష్యమన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని గ్రామగ్రామన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సామర్థ్యం ఉన్న బలమైన యువ నాయకులు, మహిళలు ముందుకు రావాలని సూచించారు. రాజకీయంగా ఎదగాలనుకునే వారికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని ఆమె ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ వలసలు ఆగలేదని, నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని విమర్శించారు. పార్టీ ప్రకటించిన 'పంచజన్యం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

# రైతులకు మార్గదర్శకత్వం.. హింగే భాస్కర్‌కు స్వర్ణనంది పురస్కారం.

**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్‌లో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువందనం, ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళలు, సాహిత్యం, సంస్కృతి, సేవా రంగాల్లో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి హాజరై పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, కళాకారులు, సాంస్కృతిక రంగ ప్రముఖులను గౌరవిస్తూ గురువందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో రైతులకు సేవలందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, రైతులకు మార్గదర్శకత్వం అందిస్తున్న రైతు సంఘాల నాయకులు హింగే భాస్కర్ సేవలను గుర్తించి స్వర్ణ




నంది పురస్కారంతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా హింగే భాస్కర్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు విశేష సేవలందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న హింగే భాస్కర్‌కు స్వర్ణ నంది పురస్కారం లభించడం పట్ల పలువురు ప్రముఖులు, రైతు సంఘాల నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారంతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్‌లో రైతులు, సమాజం కోసం తన వంతు సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాంస్కృతిక, సాహిత్య, సేవా కార్యక్రమాలను వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. తనకు స్వర్ణ నంది పురస్కారం అందజేసి ఆత్మీయంగా సత్కరించిన కళానిలయం సాంస్కృతిక సంఘ సంస్థ నిర్వాహకులు, ఏ. సురేందర్కు హింగే భాస్కర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, కళానిలయం సభ్యులు, ఉపాధ్యాయులు, కళాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్వంత పత్రికలకు మాదిగ జర్నలిస్టులు యజమానులు కావాలి

- ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి జర్నలిస్టు సంఘాల్లో పనిచేయొద్దు
- జాతి సమస్యలకు విలువ ఇవ్వని పత్రికల్లో కొనసాగొద్దు

**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 13**మాదిగ జర్నలిస్టులు ఆత్మగౌరవంతో పనిచేస్తూ స్వంత పత్రికలకు యజమానులుగా ఎదగాలని టీఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బూరుదల నాగేంద్రం పిలుపునిచ్చారు తమ జాతి సమస్యలకు ప్రాధాన్యం విలువ ఇవ్వని పత్రికల్లో కొనసాగాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. కోఠిలోని బీసీ సాధికార సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీఎంజేఎఫ్) రాష్ట్ర 3వ మహాసభలు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య హాజరయ్యారు. మాట్లాడుతూ.. జర్నలిజం రంగంలో మాదిగ జర్నలిస్టులు తమ ప్రతిభను చాటుకోవడంతో పాటు స్వయం ప్రతిపత్తి సాధించాలన్నారు.



ఇతరుల ఆధిపత్యంలో పనిచేస్తూ ఆత్మగౌరవాన్ని కోల్పోవద్దని సూచించారు. తమ హక్కులు, సమస్యలు, సామాజిక అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సొంత మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.




మాదిగ జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవం, ఐక్యత కోసం టీఎంజేఎఫ్ మరింత బలంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
మహాసభలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మాదిగ జర్నలిస్టులు పాల్గొని జర్నలిజం రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

# సొంత నిధులతో నూతన కమాన్ నిర్మాణం

- మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

**అమీన్‌పూర్,సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీ నుంచి వెంకటేశ్వర స్వామి గుడి గుట్టకు వెళ్లే ప్రధాన రహదారిపై నూతన కమాన్ నిర్మించారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోక అనిరుధ్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన ఈ కమాన్‌ను ఆదివారం మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులు, స్థానికు లకు స్వాగత





సూచికగా కమాన్ నిలుస్తుందని, ప్రాంత అభివృద్ధికి ఇది ప్రతీకగా ఉంటుందని తెలిపారు. సొంత నిధులతో కమాన్ నిర్మించి స్థానిక అభివృద్ధికి సహకరించిన గోక అనిరుధ్ రెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో బీరంగూడ గుట్ట ఈఓ దేవానందం, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజలు, యువత, పాల్గొన్నారు.

సోమవారం, సెప్టెంబర్ 14, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



# రాయపోల్ మండలోనిగ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.

● బి.ఆర్ .ఎస్ .పార్టీ. నాయకులు రాజిరెడ్డి



**రాయపోల్.సెప్టెంబర్ 13: (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలోని ప్రజలకు వినాయక చవితి పర్వదినం సందర్భంగా బి ఆర్ ఎస్. పార్టీ నాయకులు రాజిరెడ్డి. హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి పండుగను కులమత విభేదాలకు తావులేకుండా, భక్తిశ్రద్ధలతో, సోదర భావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అలాగే తొమ్మిది రోజులపాటు జరిగే వినాయక ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు అన్ని వినాయక మండపాలను సందర్శించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.వినాయకుని కృపతో రాయపోల్. మండలోని ప్రజలు.ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# బీరంగూడలో బలప్రదర్శన.. వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్

● విజేతలకు షీల్డులు, నగదు బహుమతులు అందజేసిన షికారి రవి



**బీరంగూడ, సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా బీరంగూడ డివిజన్ పరిధిలోని మజిల్ టెక్ జిమ్‌లో వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్ ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగా.. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు షీల్డులు, నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా యువ నాయకులు షికారి రవి మాట్లాడుతూ.. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. వెయిట్ లిఫ్టింగ్ వంటి క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు భవిష్యత్తులోనూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని రవి సూచించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెంపొందించుకోవడంతో పాటు అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఇలాంటి సెలక్షన్స్ నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ డబ్ల్యూపీసీ ప్రెసిడెంట్ రేఖ ఇంటూరి, చైర్మన్ కుమారి, హైదరాబాద్ ప్రెసిడెంట్ మజార్ ఖాన్, మేడ్చల్ ప్రెసిడెంట్ సద్దామని సాయి తేజ, వీటీడీ ఫిట్‌నెస్ ఎండీ రెడ్డి సత్య వరప్రసాద్, పవర్ లిఫ్టర్ ఎస్.సత్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెడతాం సోమాచారి



**జవహర్ నగర్ సెప్టెంబర్ 13( ప్రజావాణి ప్రతినిధి వెంకటేష్ గౌడ్)** నగరపాలక సంస్థ కీసర సర్కిల్, జవహర్ నగర్ బీసీ ఐక్యవేదిక కార్యాలయంలో ఆదివారం రోజున జవహర్ నగర్ బీసీ ఐక్యవేదిక సమావేశం ఆ సంఘ అధ్యక్షుడు మారోజు సోమచారి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం బీసీ ఐక్య వేదిక జవహర్ నగర్ అధ్యక్షులు మారోజు సోమాచారి మాట్లాడుతూ బీసీల అందరం ఐక్యంతో ఉండి బీసీల ఆత్మగౌరవ ప్రతిక అయినా. సామాజిక విప్లవకారుడు బీసీ ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జంట విగ్రహాలను జవహర్ నగర్ లో అతి తొందరలో ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెడతామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు,ఈ సమావేశంలో హాజరైన బిసి ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కొండల్ ముదిరాజ్, పిన్నోజు సుధాకర్ ఆచారి, ప్రధాన కార్యదర్శి శనిగారం నరసింహ,ఉపాధ్యక్షులు గొడుగు వేణు, బండ కింది ప్రసాద్ గౌడ్ ,రాజు యాదవ్, మారోజు రమేష్ బాబు, కర్నే సురేందర్, కార్యదర్శులు రాం బ్రహ్మాచారి, పుల్లయ్య చారి, వల్లపు మల్లేష్ వడ్డెర, దుర్గేష్, గాలయ్య చారి, విశ్వబ్రాహ్మణ సీనియర్ నాయకులు సదానంద చారి, ఆదర్శ్ నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామర్ చారి,నవీన్ చారి, విశ్వకర్మ హక్కుల సాధన సమితి, వడ్ల యాదగిరి చారి, దిగో జు బ్రహ్మాచారి,కోశాధికారి యాదగిరి చారి, నాగరాజు చారి, భైరవ చారి, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు

# భిక్కనూర్ మండల ప్రజలందరికీ మహా గణపతి వినాయక చవితి శుభాకాంక్షలు




**భిక్కనూర్ సెప్టెంబర్ 13 (ప్రజావాణి):** భిక్కనూర్ మండల ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని శ్రీ మహాగణపతిని మనసారా ప్రార్థిస్తున్నాము.ఈ మహా గణనాథుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించుకుందాం.మండప నిర్వాహకులు, ఆర్గనైజర్లు, గ్రామ పెద్దలు మరియు యువత పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించగలరు.
ముఖ్యంగా ఐజీ నిర్వాహకులకు హెచ్చరిక
ఎట్టి పరిస్థితుల్లోనూ ఐజీలను ఉపయోగించవద్దు
అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్‌ను వినియోగించరాదు.
ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉత్సవాలను నిర్వహించాలి.
పోలీస్ శాఖ సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.
విద్యుత్ తీగలు, విద్యుత్ పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
తడి ప్రదేశాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి.
అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలి.
భక్తి భద్రత శాంతి మన వినాయక ఉత్సవాల ప్రత్యేకతగా నిలవాలి.శ్రీ మహాగణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ... వినాయక చవితి శుభాకాంక్షలు మీ ఎస్సై S.అనిల్ భిక్కనూర్ పోలీస్ స్టేషన్

# రైతులను పరామర్శించేందుకు వెళితే అక్రమంగా అరెస్టు చేస్తారా..

● కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం



**ప్రజా వాణి వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 13:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అక్రమ అరెస్టులు, అణిచివేత పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దౌర్జన్యంగా భూములను లాక్కోవడమే కాకుండా, బాధితుల గోడును వినేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ?ఆదివారం నాడు కద్మాపూర్ గ్రామ రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని, అక్రమంగా అరెస్టు చేసి కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వంపై, పోలీసుల తీరుపై మహేష్ రెడ్డి విమర్శలు ?అప్రజాస్వామిక అరెస్టులు: రైతుల సమస్యలను తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పడానికి వెళ్తున్న తనను అరెస్టు చేయడం ప్రభుత్వ భయానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును, పరామర్శించే స్వేచ్ఛను కూడా కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని,ప్రతిపక్ష నాయకుల గొంతుకనొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతుల పక్షాన నిలబడిన వారిపై అక్రమ కేసులు బనాయించడం తగదని హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యేపై అన్ని అసత్య ప్రచారాలే.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రజలను మోసగించేలా అబద్ధపు మాటలు, అసత్య ప్రచారాలకు తెరలేపారని మండిపడ్డారు. ప్రజల భూములను లాక్కుంటూ,మరోవైపు మోసపూరిత మాటలతో మభ్యపెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ?రైతులకు అండగా నిలబడే వరకు తమ పోరాటం ఆగదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడిన వెనకడుగు వేసేది లేదని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
● ఎస్సై రామన్‌గౌడ్





**చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబర్ 13** చిన్నంబావి మండలం వివిధ గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామన్‌గౌడ్ హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి గణపతి మండపాల నిర్వాహకులు, ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు.వినాయక మండపాల వద్ద ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సౌండ్ సిస్టమ్‌వినియోగంలోశబ్దపరిమితులను తప్పనిసరిగా పాటించాలని, రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ వినియోగించరాదు అన్నారు. మండపాల వద్ద భక్తి గీతాలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని, అసభ్యకర పాటలు, నృత్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. పరిమిత శబ్దంతోనే వినియోగించాలని, పోలీసుశాఖ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్సై రామన్‌గౌడ్ మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో చిన్నంబావి మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఐక్యతతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగను ప్రశాంతంగా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జరుపుకోవాలని కోరారు.మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, గొడవలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. 'మీ భద్రతే మా ప్రాధాన్యం' అని ఎస్సై రామన్‌గౌడ్ పేర్కొన్నారు.

# విదేశాల్లో ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి కోట్లు కొట్టేశారు

- లబోదిబో మంటున్న బాధితులు
- విదేశాల్లో చిక్కున్న బాధితులను స్వదేశానికి రప్పించాలని బాధితు లు కోరుతున్నారు .
- ఆధార్ కార్డులు ఇస్తామని నమ్మబలికి లక్షల్లో డబ్బులు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు
- నకిలీ ఆధార్ కార్డులు ఇచ్చి తమను మోసము చేశారని బాధితులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు













**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దానం ప్రాంతము లో ఉపాధి లేక పోవడము వల్ల దళారులు వద్దకు ఉపాధి ఉద్యోగాలు విదేశాల్లో ఇస్తామని నమ్మించి మధ్య దళాలు విదేశాలకు ఆశావహులు ను పంపించారని బాధితులు ఆవేదన వ్యక్తము చేస్తున్నారు. పర్యాటక వీసా ఇచ్చి తమను మోసము చేయడం వల్ల విదేశాల్లో చిక్కున్నమని బాధితులు తెలిపారు. వీరంతా ఉద్దానము ప్రాంతానికి చెందిన వారే అని సమాచారము ఉంది ఎంతో ఆశతో విదేశాలు కు వెళ్ళిన తమకు అన్యాయము చేశారని బాధితులు విచారము వ్యక్తం చేస్తున్నారు. లక్షల్లోఇచ్చామని అయితే అక్కడ ఉపాధి లేక పోవడము వల్ల బాధితులు ఆవేదన వ్యక్తము చేస్తున్నారు. పర్యాటక వీసా లు ఇచ్చి తమకు మోసం చేశారని బాధితులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.దీంతో పాటు ఇటీవల ప్రభుత్వము ఫెన్షన్ల పథకము అమలు కోసము ,నకిలీ ఆధార్ కార్డులు ఇస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి వద్ద ఐదు వేల రూపాయలు నుంచి పదివేల వరకు వసూలు చేశారని బాధితులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.
నకిలీ ఆధార్ కార్డులు ఇస్తామని నమ్మబలికి ఇవకుండా మోసము చేసిన నకిలీ ఆధార్ కార్డులు ముఠా పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు
ప్రభుత్వము ఇచ్చే ఫెన్షన్ కోసము ఆధార్ కార్డులు పై అనుమానాలు ?
కొత్తగా కూటమి సర్కారు ఇచ్చే ఫెన్షన్ కోసము వచ్చే ఆధార్ కార్డులను రద్దు చేయడము పై బాధితులు ఆవేదన వ్యక్తము చేస్తున్నారు
ఉపాధి కోసం విదేశాల్లో ఇరుక్కున్న శ్రీకాకుళం జిల్లా వాసులు
ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయి, అక్కడ వీసాల గడువు ముగిసి లేదా కంపెనీల వేధింపుల వల్ల శ్రీకాకుళం జిల్లాకు చెందిన వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
ఇటీవలి కాలంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన పలువురు యువకులు మలేషియా, సౌదీ అరేబియా, ఒమన్, మరియు ఇరాన్ వంటి దేశాలలో చిక్కుకుపోయిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి.
వలస కార్మికుల తాజా పరిస్థితులు మరియు బాధితులకు అందుబాటులో ఉన్న సహాయక చర్యల వివరాలు కింద ఇవ్వబడ్డాయి విదేశాల్లో ఇరుక్కున్న తాజా ఘటనలు
మలేషియా: సెప్టెంబర్ 2026లో శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు విజిటింగ్ వీసాతో ఉద్యోగాల కోసం వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ అధికారుల వద్ద చిక్కుకుపోయారు.జూన్ 2026లో సంతబొమ్మాళి, ఆమదాలవలస, గార మండలాలకు చెందిన యువకులు ఇరాన్‌లోని హార్మోజ్ జలసంధి సమీపంలో నౌకల్లో చిక్కుకుని, జీతాలు లేక ఆకలితో అలమటించారు.
సౌదీ అరేబియా & ఒమన్: ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాలకు చెందిన పలువురు కార్మికులు ఏజెంట్ల ద్వారా సౌదీ, ఒమన్ వెళ్లగా... అక్కడ కంపెనీలు జీతాలు ఇవ్వకపోవడం, పాస్‌పోర్టులు లాక్కోవడం వంటి వేధింపులకు గురిచేశారు.

# ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

● ప్రజలు పర్యావరణ హిత మట్టి విగ్రహాలను పండుగలో వినియోగించండి



**అనంతపురము బ్యూరో సెప్టెంబర్ 13: ప్రజా వాణి** వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని, పండగ శుభాకాంక్షలను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ జిల్లా పల్లవి తెలిపారు.వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని, సామరస్య, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# 69 అడుగుల ఎకో ఫ్రెండ్లీ గణపయ్య - ఖైరతాబాద్ గణేశుడి విగ్రహ విశేషాలు ఇవే!



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఖైరతాబాద్ బడా గణేశుడు అంటే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. గణేశ్ నవరాత్రులు అంటే అందరి చూపు ఈయనపైనే ఉంటుంది. విగ్రహ తయారీ పనులు ప్రారంభం నుంచి వినాయకుడి ఆగమన్, నిమజ్జనం వరకు ప్రతి దశ ఎంతో కీలకంగా ఉంటుంది. ప్రతీ కైంకర్యం ఒక పండుగలా జరుగుతుంది. ఏటా సరికొత్త రూపంలో కొలువుదీరే ఈ బడా గణేశుడు ఈసారి పంచముఖ సంకటహర మహా గణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. అయితే ఈ భారీ విగ్రహం వెనక వందలాది మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. 3 నెలల పాటు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడి ఈ మహా విగ్రహానికి జీవం పోస్తారు. అయితే ఈసారి ఖైరతాబాద్ బడా గణనాథుడి తయారీ, కళాకారుల శ్రమ ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఒక్క అడుగుతో ప్రారంభమై గణేశుడి నిర్మాణ పనులు మొదటగా నిర్జల ఏకాదశి రోజున కర్రపూజతో మొదలవుతాయి. అంటే వినాయక చవితికి మూడు నెలల ముందే గణేశ్ విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. గత కొన్నేళ్లుగా పర్యావరణహితమైన మట్టి గణపతినే ఉత్సవ సమితి తయారు చేయిస్తోంది. ప్రధాన విగ్రహంతో పాటు పక్కన నెలకొల్పే చిన్న విగ్రహాలను కూడా మట్టితోనే ఏర్పాటు చేస్తారు. 1954 నుంచి ఖైరతాబాద్? ఉత్సవాలు ఎంతో ఘనంగా కొనసాగుతూ వస్తున్నాయి.

ఒక్క అడుగుతో ప్రారంభమై 70 అడుగులకు పైగా విగ్రహం ఎత్తు పెంచుతూ తయారు చేశారు. అయితే కరోనా అనంతరం ఏటా క్రమంగా ఒక్కో అడుగు ఎత్తు తగ్గిస్తూ వస్తున్నారు. బడా గణేశుడికి రూపమిచ్చారిలా ఈ ఏడాది 69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతిని సిద్ధం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు ఈ నిర్మాణంలో భాగమయ్యారు. ముందుగా భారీ విగ్రహానికి అంతర్గత నిర్మాణాన్ని సిద్ధం చేశారు. స్టీల్ రాడ్లు, మెష్, కలపతో కూడిన సపోర్టింగ్ నిర్మాణంతో వినాయకుడి ఆకృతికి రు. ముందుగా భారీ విగ్రహానికి అంతర్గత పునాది వేశారు. ఆ తర్వాత ఎండిన వరి గడ్డిని పొరలుగా అమర్చి దానిపై మట్టి, ఇసుక మిశ్రమాన్ని పూస్తూ ఒక్కో అవయవానికి రూపం ఇచ్చారు. ఎకో ఫ్రెండ్లీ పదార్థాలతో తయారీగత కొన్నేళ్లుగా పర్యావరణ హితంగా విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. విగ్రహ తయారీ కోసం రాజస్థాన్ నుంచి తెచ్చిన సుమారు 1000 బ్యాగుల నేచురల్ రివర్ క్లే పౌడర్?ను హైదరాబాద్‌లో లభించే ఇసుకతో కలిపి వినియోగించారు. 30 టన్నుల స్టీల్, 22 టన్నుల కర్రలు, వందల మోపుల గడ్డి ఇలా ఎకో ఫ్రెండ్లీ పదార్థాలతో విగ్రహ తయారీ చేశారు. ప్రధాన గణేశుడే కాదు పక్కన ప్రతిష్ఠించే విగ్రహాలను కూడా ఇదే తరహాలో తయారు చేస్తారు. మొదటగా విడి భాగాలను స్టీల్ తో మౌల్డ్ తయారు చేసుకుని, తర్వాత మట్టి పనులు ప్రారంభిస్తారు. ఇలా ఒక్కో భాగాన్ని తీర్చిదిద్దడం వెనక ఎంతో నైపుణ్యం దాగి ఉంటుంది. మట్టి పగుళ్లు రాకుండా సుతిలి పొడి, ఇసుక, గడ్డి మిశ్రమంతో విగ్రహ పైభాగాన్ని సున్నితంగా తీర్చిదిద్దారు. చివరిగా వాటర్ కలర్స్?తో విగ్రహానికి తుది మెరుగులు దిద్దారు. చూడటానికి ఎంతో అందంగా కనిపించే ఈ 69 అడుగుల మహాగణపతి వెనక మూడు నెలల ప్రణాళిక, 150 మందికి పైగా శ్రామికులు శ్రమ, పలు రాష్ట్రాల కళాకారుల నైపుణ్యం దాగి ఉన్నాయి.

## పరిశుభ్రత ఒక్కరి బాధ్యత కాదు గ్రామ ప్రజలందరిది

● సర్పంచ్ సారంగి అనూష





**సెప్టెంబర్ 13 (ప్రజావాణి )**నారాయణఖేడ్ నియోజకవర్గం: కంగ్టి మండల పరిధిలోని ముర్కుంజాల్ గ్రామంలోఆదివారం గ్రామ పరిసరాల్లో పెరిగిన గడ్డిని తొలగించేందుకు గడ్డి మందు పిచికారీ చేయించిన. గ్రామ సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో మొక్కలు వేగంగా పెరగటం కొన్ని ప్రాంతాల్లో గడ్డి పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగిన ప్రాంతాల్లో మందును పిచికారీ చేశాము. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాలు, కాలనీల పరిసరాల్లో గడ్డి పెరగడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గడ్డి తొలగించడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విషపురుగులు, దోమలు, ఈగలు ఇతర కీటకాలను వంటి వాటి వ్యాప్తిని తగ్గించవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని పరిశుభ్రత ఒక్కరి బాధ్యత కాదు గ్రామ ప్రజలందరిది అని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆమె కోరారు.

## ఉద్యోగులు, మీడియాపై పోలీసుల దౌర్జన్యం.



**హైదరాబాద్** కుత్బుల్లాపూర్ జలమండలి విభాగంలో మీటర్ రీడర్‌గా పనిచేస్తున్న కిరణ్ అనే వ్యక్తి జీతాలు రాక గుండెపోటుతో మృతి చెందాడని తెలిసిందే. కొద్ది రోజులుగా జలమండలి కార్మికుల సమ్మెలో పాల్గొంటున్న కిరణ్.. అధికారుల వేధింపులు, జీతాలు రాకపోవడం, ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆవేదనకు గురైనట్లు తోటి ఉద్యోగులు తెలిపారు. రోజూ సమ్మెలో పాల్గొంటూ తెలంగాణ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని పోరాడుతున్న క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ -- బాలానగర్ సమీపంలోని ఫతేనగర్‌లో నిరసనలో పాల్గొని వచ్చాక గుండెపోటుతో చనిపోయిన జలమండలి మీటర్ రీడర్ కిరణ్ ముదిరాజ్ ఇంటి వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ప్రభుత్వ తీరు విరుచుకుపడుతూనే.. మరోవైపు ఉద్యోగులను గల్ల పట్టుకుని లాక్కెళ్లడం వీడియోలో చూడొచ్చు. పోలీసుల తీరుపై తీవ్ర అభ్యంతరం చేస్తున్నప్పటికీ వినకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం చూడొచ్చు. దీనికి సంబంధించిన వీడియో కాంగ్రెస్ సర్కార్‌లో ఖాకీల అరాచకం ఎలా ఉందో చెప్పకనే చెబుతోంది.

# వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు



**సిద్దిపేట జిల్లా, ఆగస్టు 13 :** విఘ్నేశ్వరుడు దేవుడే కాకుండా ప్రజలందరికీ మార్గదర్శకుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వినాయక విగ్రహాన్ని ఎంత పెద్దగా పెట్టామన్నది ముఖ్యం కాదని.. ఎంత భక్తిశ్రద్ధలతో పూజించామన్నదే ముఖ్యమన్నారు. ఊరికి ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజించాలని తాను గతంలో చెప్పానని గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా, వార్డులోనైనా ఒక్కటే ఒక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే తాను పర్మినెంట్ షెడ్డు నిర్మించి ఇస్తానని పిలుపునిచ్చారు...రసాయనాలతో కూడిన వినాయకులను చెరువులో నిమజ్జనం చేయడంతో నీళ్లలో ఉండే జీవరాశులు చనిపోవడంతోపాటు భూమి కలుషితమై ప్రజా ఆరోగ్యానికి కీడు చేసే క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు... వినాయకుడి రూపంలోనే మనకు ఎన్నో సందేశాలు ఉన్నాయి. ఆయన పెద్ద తల గొప్పగా ఆలోచించమని చెబుతుంది... పెద్ద చెవులు ప్రజల మాట వినాలని చెబుతాయి... చిన్న కళ్లు లక్ష్యంపై దృష్టి పెట్టాలని చెబుతాయి. ఆయన తొండం పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని నేర్పుతుంది. అందుకే గణపతి కేవలం పూజించే దేవుడు మాత్రమే కాదు... మన జీవితానికి మార్గదర్శకుడన్నారు..ప్రకృతిని ప్రేమించి, పుష్పాలను ప్రేమించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ వారిదన్నారు. దక్షిణ భారతదేశంలోనే అమర్నాథ్ అన్నా సేవ సమితి ప్రసిద్ధిగాంచిందన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో 16 సంవత్సరాలుగా మంచు కొండల్లో సేవలందించడం గొప్ప విషయమన్నారు. అలాగే ప్రకృతిని ప్రేమిస్తూ 16 సంవత్సరాలుగా సిద్దిపేటలో ప్రతి సంవత్సరం 10 వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మనం ఏ కార్యక్రమం చేపట్టిన ముందు విఘ్నేశ్వరుని పూజించే చేపడుతామని ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానారు. విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి. వినాయక చవితి పర్వదినం సందర్భంగా హరీశ్ రావు ప్రజలందరికి వినాయకచవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది, పూజించేది విఘ్నేశ్వరుడినే... ఆ దేవుడి అనుగ్రహంతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలన్నారు. నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలి.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు.. మట్టి గణపతి ప్రతిమను పూజించాలి 'మట్టి గణపతే మహా గణపతి అని అన్నారు.

# పోలీస్ కస్టడీకి ఆర్మీ ఆయుధాల చోరీ కేసు నిందితుడు - పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా తీయనున్న పోలీసులు



**హైదరాబాద్ :** సికింద్రాబాద్ బొల్లారం కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం వెలుగుచూసిన వెంటనే అప్రమత్తమైన ఆర్మీ, పోలీసులు, నిఘా వర్గాలు రంగంల ోకి దిగాయి. ఎట్టకేలకు చోరీకి గురైన 10 రోజు ల అనంతరం ఆయుధాలను ఇటీవల స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. 15వ తేదీ నుంచి పోలీస్ కస్టడీఇందులో భాగంగ ఆయుధాల కేసు ప్రధాన సూత్రధారిగా ఉన్న నిందితుడు మల్లేశ్‌ను సికింద్రాబాద్ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నిందితుడికి 7 రోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కోర్టు ఆదేశాలతో ఈనెల 15వ తేదీ నుంచి వారం రోజులపాటు నిందితుడిని పోలీసులు విచారించనున్నారు. అసలు కుట్రదారులెవరు :పటిష్ఠ భద్రత ఉన్న ప్రాంతం నుంచి ఏకంగా ఆర్మీ ఆయుధాలనే చోరీ చేయడంపై పోలీసులు ముమ్మ రంగా దర్యాప్తు చేయనున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కుట్రదా రులు ఎవరు దీని వెనుక ఉన్న ముఠా నెట్‌వర్క్ ఏంటి? ఆయుధాల ను ఎవరికి ఇవ్వాలనుకున్నారు? వంటి వివరాలను రాబట్టనున్నారు .కేవలం ఒకే కోణంలో కాకుండా, కేసులోని అనుమానితులనూ నిందితుడు మల్లేశ్‌తో ముఖాముఖి కూర్చోబెట్టి ఉమ్మడిగా విచారించాలని పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలాల్లోని తేడాలను బట్టబయలు చేస్తూ అసలు నిజాలను తెలుసుకొనేందుకు పక్కా ప్రణాళికతో వ్యవహరించనున్నారు. లోపలి వ్యక్తుల హస్తం ఉందా? అత్యంత భద్రత కలిగిన ప్రాంతం నుంచి ఆర్మీ ఆయుధాలను బయటకు తీసుకురావడం వెనుక లోపలి వ్యక్తుల హస్తం ఉందా? చోరీ వెనుక మొత్తం ఎంతమంది ఉన్నారనే వివరాలను పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా నిగ్గు తేల్చనున్నారు. నిందితుడు మల్లేశ్? నుంచి లభించే ఆధారంగా ఆధారంగా లోతైన దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మొత్తం దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అన్ని వివరాలను ఎన్?ఐఏ సహా ఇతర దర్యాప్తు సంస్థలకు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పోలీస్? కస్టడీలో భాగంగా మరిన్ని కీలక వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభం



**హైదరాబాద్:** డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభమైంది. తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ (ఆదివారం) ఆస్పత్రికి చేరుకుని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆయన పరిశీలించారు. వాటి వినియోగంపై నిపుణులను అడిగి తెలుసుకున్నారు. వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలను మరింత విస్తృతం చేయడం, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంపై రాజనర్సింహ చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ వాణి, టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, డాక్టర్ బీరప్ప, డాక్టర్ విమల థామస్, డాక్టర్ సుధీర్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్.. 50శాతం పెరిగిన బస్సు ఛార్జీలు!




**హైదరాబాద్ :**ఆర్టీసీ ప్రయాణికులు బిగ్ షాక్ తగిలింది.. వరుస పండగల సెలవుల నేపథ్యంలో బస్సు చార్జీలు భారీగా పెంచినట్టు తెలుస్తోంది. సాధారణ రోజులతో పోల్చుతే ప్రస్తుతం స్పెషల్ బస్సుల్లో ఛార్జీలు 50 శాతం అదనంగా వసూలు చేస్తోంది ఆర్టీసీ. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, ఖమ్మం, కరీంనగర్, సత్తుపల్లికి వెళ్లే స్పెషల్ బస్సుల్లో ఈ చార్జీలు అమల్లో ఉండనున్నట్టు ఆర్టీసీ పేర్కొంది. అలాగే డీలక్స్, సూపర్‌లగ్జరీ, రాజధాని బస్సుల్లో.. ఏసీ, ఆర్ నాన్ ఏసీ.. సర్వీస్‌ను బట్టి ఛార్జీలను వసూలు చేస్తోంది ఆర్టీసీ.ప్రస్తుతం పండుగ సీజన్‌లో నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోన్నట్టు ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ సర్వీసుల్లో ఛార్జీలను సవరిస్తున్నట్టు ఆర్టీసీ పేర్కొంది. 2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (+ూ వీం. చీశీ. 16) ప్రకారం, ఈ సర్వీసుల ఛార్జీలను సవరించినట్టు పేర్కొంది. పండుగ సమయాల్లో నడిపే ప్రత్యేక బస్సులకు సాధారణ ఛార్జీల కంటే గరిష్టంగా 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్టు ఈ జీవోలో స్పష్టం చేసింది.

# తెలంగాణలో దంచికొడుతున్న వానలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్



**హైదరాబాద్ :**తెలంగాణపై అల్పపీడన ప్రభావం.. రెండ్రోజులు వర్షాలే ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ గత 24 గంటల్లో పలుచోట్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదు ప్రాజెక్టులకు పెరుగుతున్న వరద నీరు.. అప్రమత్తమైన అధికారులు బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెల ంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస ్తున్నాయి. రానున్న రెండ్రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబా ద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం కూడా ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌తో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో అత్యధికంగా 9.35 సెం.మీ., ఖమ్మం జిల్లా కారేపల్లిలో 6.5 సెం.మీ. వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో ఏకంగా 13.55 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడించాయి. ఈ వర్షాల కారణంగా ఉత్తర తెలంగాణలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలోని వట్టివాగు, కుమరం భీం ప్రాజెక్టుల్లోకి 2,172 క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 1,378 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో రైతులు, ఉండాలని అధికారులు సూచించారు. ఇక హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

సోమవారం,
సెప్టెంబర్ 14, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ


# ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. కెప్టెన్‌గా సిరాజ్‌కి ప్రమోషన్.




భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌ను 2026-27 రంజీ ట్రోఫీ సీజన్‌కు హైదరాబాద్ జట్టు కెప్టెన్‌గా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నియమించింది. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టు తన తొలి మ్యాచ్‌ను త్రిపురతో తలపడనుంది.హైదరాబాద్ జట్టు ఎలైట్ గ్రూప్ బిలో ఉంది. ఈ గ్రూప్‌లో సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అస్సాం, త్రిపుర వంటి బలమైన జట్లు ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయాడు. గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతను, అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో మాత్రమే బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి కేవలం నాలుగు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు.రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్ అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని వివరించాడు. అయితే, దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో తిరిగి లయ అందుకున్న సిరాజ్, దేశం తరపున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు.జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాల్ ఉంది. నాయకత్వంతో పాటు బంతితోను సత్తా చాటేందుకు ఈ రంజీ సీజన్ అతనికి మంచి అవకాశాన్ని అందించనుంది.

# రూ.1 లక్ష ఎక్స్‌ట్రా పేమెంట్‌తో హోమ్ లోన్ టెన్షన్ కట్.. 30 ఏళ్ల లోన్ 11 ఏళ్లకే పూర్తి!



గృహ రుణ జువీ×లు దీర్ఘకాలికంగా ఉంటాయి. ముఖ్యంగా 20 లేదా 30 సంవత్సరాల కాలపరిమితి ఉన్న రుణాలపై గణనీయమైన మొత్తంలో వడ్డీ ఖర్చవుతుంది. అయితే, మీరు ప్రతి సంవత్సరం రుణంలో అదనంగా రూ.1 లక్ష జమ చేస్తే జువీ×తో పాటు రుణ కాలపరిమితిని గణనీయంగా తగ్గించుకోవచ్చు. దీనిని 8.5% వార్షిక వడ్డీ రేటును ఉపయోగించి లెక్కిస్తే.. ఈ అదనపు రూ.1 లక్షను ప్రతి సంవత్సరం చివరిలో చెల్లించాలి. ఈఎంఐని తగ్గించడానికి బదులుగా, ముందస్తు చెల్లింపు వల్ల కలిగే పూర్తి ప్రయోజనం రుణ కాలపరిమితిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.రూ.20 లక్షల గృహ రుణం: మీకు రూ.20 లక్షల గృహ రుణం ఉండి, మీరు ప్రతి సంవత్సరం అదనంగా రూ.1 లక్ష జమ చేస్తే, 15 సంవత్సరాల రుణాన్ని సుమారు 8 సంవత్సరాల 8 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. అంటే మీరు సుమారు 6 సంవత్సరాల 4 నెలల ముందే రుణ విముక్తి పొందవచ్చు.20 సంవత్సరాల రుణానికి ఈ కాలవ్యవధి సుమారు 10 సంవత్సరాలకు తగ్గుతుంది. అంటే రుణాన్ని సుమారు 10 సంవత్సరాల ముందే తీర్చేయవచ్చు. 30 సంవత్సరాల రుణంపై సంవత్సరానికి అదనంగా రూ.1 లక్ష చెల్లించడం ద్వారా రుణాన్ని సుమారు 11 సంవత్సరాలలోనే తీర్చేయవచ్చు. అంటే ఏకంగా 19 సంవత్సరాల ముందే.

రూ.30 లక్షల రుణంపై సంవత్సరానికి రూ.1 లక్ష ముందస్తు చెల్లింపు కూడా గణనీయమైన వ్యత్యాసాన్ని కలిగిస్తుంది. 15 సంవత్సరాల రుణాన్ని సుమారు 10 సంవత్సరాలలోనే తీర్చేయవచ్చు. దీనివల్ల దాదాపు 5 సంవత్సరాలు ఆదా అవుతాయి. 20 సంవత్సరాల రుణాన్ని సుమారు 11 సంవత్సరాల 9 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. 30 సంవత్సరాల రుణాన్ని సుమారు 13 సంవత్సరాల 10 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. దీనితో మొత్తం రుణ చెల్లింపు సమయం సుమారు 16 సంవత్సరాల 2 నెలలకు చేరుతుంది.సంవత్సరానికి రూ.1 లక్షతో ఇంత పెద్ద తేడా ఎందుకు?గృహ రుణ ఈఎంఐలలో సాధారణంగా మొదటి సంవత్సరాలలో వడ్డీ ఎక్కువగా ఉంటుంది. మీరు ప్రతి సంవత్సరం అదనంగా రూ.1 లక్ష జమ చేసినప్పుడు, ఈ మొత్తం నేరుగా చెల్లించాల్సిన అసలు మొత్తాన్ని తగ్గిస్తుంది. ఆ తర్వాతి నెలల్లో తగ్గిన అసలు మొత్తంపై వడ్డీ వసూలు చేస్తారు. ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఫలితంగా మీరు మీ రెగ్యులర్ ఈఎంఐలను చెల్లిస్తూ ఉండటంతో రుణ కాలపరిమితి వేగంగా తగ్గిపోతుంది.అత్యధిక ప్రభావం ఎక్కడ కనిపిస్తుంది?దీర్ఘకాలిక రుణాలలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు రూ.20 లక్షల 30 సంవత్సరాల రుణంపై సంవత్సరానికి అదనంగా రూ.1 లక్ష చెల్లించడం వల్ల, ఆ రుణాన్ని సుమారు 19

# ఆసియా కప్ 2027కి 6 జట్లు ఖరారు.. లక్కీ ఛాన్స్ పట్టేసిన నేపాల్ టీం..!




వన్డే ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్ 2027 (ూంఝు జబజూ 2027) టోర్నీలో పాల్గొనే మొత్తం 6 జట్ల వివరాలు అధికారికంగా ఖరారయ్యాయి. గతంలో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో 8 జట్లు బరిలో దిగగా, ఈసారి మాత్రం 6 జట్లకు మాత్రమే అవకాశం లభించింది. బంగ్లాదేశ్ (దీుఅస్త్రశ్రీుఎవంష్ట్ర) ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత క్రికెట్ జట్టు (ఝఎ ×అఎఝు) తో పాటు పాకిస్థాన్ ( శ్రీలంక (, అఫ్గానిస్థాన్ (ూటస్త్రష్ణుఅఱర్ఝుఅ) జట్లకు నేరుగా ప్రవేశం దక్కింది. ఈ జాబితాలో ఆఖరి స్థానం కోసం జరిగిన ఏసీసీ ప్రీమియర్ కప్ తుది పోరు అత్యంత ఆసక్తికరంగా సాగింది.మలేషియా లోని బాయుమాస్ ఓవల్ మైదానంలో 10 అసోసియేట్ దేశాల మధ్య ఈ టోర్నీ నిర్వహించారు. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 12 వరకు సాగిన ఈ సిరీస్‌లో నేపాల్ జట్టు ఫైనల్ చేరింది. తుది పోరులో యూఏఈ (ఖూజు) జట్టుపై 44 పరుగుల తేడాతో విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది.నేపాల్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ఆసిఫ్ షేక్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. కెప్టెన్ సందీప్) సారథ్యంలోని ఈ జట్టు స్థిరమైన ప్రదర్శనతో ఆసియా కప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది.నేపాల్ క్రికెట్ చరిత్రలో ఈ టోర్నీకి అర్హత సాధించడం కేవలం రెండోసారి మాత్రమే కావడం విశేషం. సరిగ్గా 2023వ సంవత్సరంలో తొలిసారిగా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన ఈ జట్టు, అప్పట్లో భారత్ అలాగే పాకిస్థాన్ జట్లతో తలపడింది.అప్పట్లో ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించలేకపోయినప్పటికీ, గడిచిన మూడేళ్ల కాలంలో ఆటతీరును మెరుగుపరుచుకుంది. ఇప్పుడు మరింత అనుభవంతో బరిలోకి దిగుతున్న నేపాల్ జట్టు, అగ్రశ్రేణి జట్లకు గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది.

# బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:




విషయంలో చాలా మంది ఈ పొరపాటు చేస్తారు. ఈఎంఐ మొత్తం చిన్న మొత్తమే కదా, ఒక నెల ఆలస్యంగా చెల్లించినా పెద్ద సమస్యేమీ కాదని వారు అనుకుంటారు. డబ్బు కొరత, తేదీని మర్చిపోవడం వంటి కారణాల వల్ల వారు జువీ× మొత్తాన్ని ఆలస్యంగా చెల్లించవచ్చు. కానీ ఈ చిన్న పొరపాటు పెద్ద నష్టాలకు కారణం కావచ్చు. ఇక్కడ నష్టం కేవలం డబ్బును కోల్పోవడం మాత్రమే కాదు. క్రెడిట్ స్కోర్‌లో తగ్గుదల కూడా ఒక పెద్ద నష్టమే. క్రెడిట్ కార్డ్ బిల్లు లేదా లోన్ వాయిదా చెల్లించేటప్పుడు ప్రజలు తరచుగా కేవలం రూ. 500 లేదా రూ. 1,000 వంటి చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటారు.ఇంత చిన్న మొత్తం మన ఆర్థిక పరిస్థితిలో ఏ పెద్ద మార్పు తెస్తుంది? అని చాలా మంది అనుకుంటారు. కానీ మీ 'క్రెడిట్ హెల్త్' విషయానికి వస్తే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. మీరు చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటే, మీరు తప్పు చేస్తున్నట్లే. ఒక చిన్న అజాగ్రత్త కూడా మీ ఆర్థిక భవిష్యత్తుపై చెడు ప్రభావాన్ని చూపి, మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గించగలదు.చెల్లించాల్సిన మొత్తం కంటే సమయమే ముఖ్యం:బకాయి ఉన్న బిల్లు మొత్తం కంటే అది ఎంతకాలంగా చెల్లించకుండా ఉంది అనేది చాలా ముఖ్యం. మీ చెల్లింపులు ఎంతకాలంగా ఆలస్యం అవుతున్నాయి అన్నదే అత్యంత ముఖ్యమైన అంశం. ఆలస్యంగా చెల్లింపులు చేయడం అలవాటుగా మారితే, అది నేరుగా మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గిస్తుంది. వాస్తవానికి, మీ తిరిగి చెల్లింపుల చరిత్రే మీ ఆర్థిక విశ్వసనీయతను నిర్ణయిస్తుంది. ఇందులో ఏవైనా లోపాలు ఉంటే, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల వద్ద మీ విశ్వసనీయత తగ్గుతుంది.భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ బ్యూరోలు ఉన్నాయి. అవి: ట్రాన్స్‌యూనియన్ సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సిఆర్ఐఎఫ్ హైమార్క్. ఈ కంపెనీలు వినియోగదారుల లావాదేవీలు, రుణ తిరిగి చెల్లింపుల రికార్డుల ఆధారంగా మీ క్రెడిట్ స్కోర్‌ను 300 నుండి 900 వరకు నిర్ణయిస్తాయి. చెల్లింపు సమయానికి చేయనప్పుడు ఆ సమాచారం ఈ బ్యూరోలకు నివేదిస్తాయి. దీంతో మీ స్కోర్ తగ్గడం ప్రారంభమవుతుంది.

బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:

మీరు వాయిదా చెల్లింపును మరచిపోతే నష్టాలను నివారించడానికి కొన్ని తక్షణ చర్యలు తీసుకోవాలి. మొదటిది, మీరు బకాయి ఉన్న బిల్లును ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి. దానిని మరుసటి రోజుకు ఎప్పుడూ వాయిదా వేయకూడదు. రెండవది బిల్లు చెల్లించిన తర్వాత ఏవైనా ఆలస్య రుసుములు లేదా జరిమానాలు ఉన్నాయేమో తనిఖీ చేయాలి. ఏవైనా అదనపు రుసుములు ఉంటే, వాటిని మీరు వెంటనే చెల్లించాలి.మూడవ ముఖ్యమైన విషయం ఏమిటంటే చెల్లింపు చేసిన తర్వాత రుణదాత రికార్డులను తనిఖీ చేసి, మీ ఖాతా అప్‌డేట్ అయినట్లు నిర్ధారించుకోవడం. నాలుగవ విషయం ఏమిటంటే ఏవైనా తప్పుడు నమోదులు ఉన్నాయేమో చూడటానికి మీ క్రెడిట్ రిపోర్ట్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం. ఐదవ, అత్యంత ముఖ్యమైన విషయం

# భారత క్రికెట్‌లో సంచలనం.. వయసు మార్చి దొరికిపోయిన యంగ్ ప్లేయర్.. బీసీసీఐ వేటు




:ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో సిరీస్‌కు సిద్ధమవుతున్న భారత యువ జట్టులో తీవ్ర కలకలం రేగింది. వయసు పెంపుదలలో తీవ్ర అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో యంగ్ క్రికెటర్ రోహిత్ యాదవ్‌ను బీసీసీఐ జట్టు నుంచి తక్షణమే తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ పరిధిలో ఏజ్ గ్రూప్ క్రికెట్ ఆడుతున్న రోహిత్ యాదవ్ వయసు సమాచారంలో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నట్లు అంతర్గత విచారణలో తేలింది. అతడి అసలు వయసుకు, సమర్పించిన ధ్రువీకరణ పత్రాలకు మధ్య ఏకంగా 27 నెలల వ్యత్యాసం ఉన్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (సిఏబి) గుర్తించింది. జనన ధ్రువీకరణ పత్రంలో పుట్టిన సంవత్సరాన్ని ఏకంగా మూడుసార్లు మార్చినట్లు విచారణాధికారులు ఆధారాలు సేకరించారు. ఇటీవల జరిగిన శ్రీలంక పర్యటనలోనూ రోహిత్ యాదవ్ భారత అండర్-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించడం గమనార్హం.

ఈ అవకతవకలపై స్పందించిన బీసీసీఐ జూనియర్ సెలక్షన్ కమిటీ రోహిత్ యాదవ్‌పై కఠిన చర్యలు చేపట్టింది. రాజ్‌కోట్, అహ్మదాబాద్ వేదికలుగా ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరగబోయే వన్డే, మల్టీ-డే సిరీస్‌లకు సెలక్ట్ చేసిన జట్టు నుంచి అతడిని తప్పించింది. రోహిత్ స్థానంలో వన్డే జట్టులోకి సౌరాష్ట్రకు చెందిన ఆర్యన్ సవసానిని, మల్టీ-డే మ్యాచ్‌ల కోసం హర్యానాకు చెందిన తన్మయ్ బలోదాను భారత సెలెక్టర్లు జట్టులోకి ఎంపిక చేశారు. వయసు మోసాలపై బీసీసీఐ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తుందని మరోసారి స్పష్టం చేసింది.ఆస్ట్రేలియాతో తలపడనున్న భారత సవరించిన జట్టు

సవరించిన భారత అండర్-19 వన్డే జట్టుకు లక్ష్య రాయ్‌చందాని సారథ్యం వహించనుండగా, యశ్‌బర్ధన్ చౌహాన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఈ జట్టులో ఆర్యవీర్ సెహ్వాగ్, అన్వయ్ ద్రావిడ్, వి.కె.వినీత్, కుషాగ్ర ఓఝా లాంటి ప్రతిభావంతులైన కుర్రాళ్లు ఉన్నారు. మల్టీ-డే మ్యాచ్‌ల జట్టుకు యశ్‌బర్ధన్ చౌహాన్ కెప్టెన్‌గా, లక్ష్య రాయ్‌చందాని డిప్యూటీగా వ్యవహరిస్తారు. ఈ జట్టులో సాగర్ విర్క్, అయాన్ అక్రమ్, మానవ్ కృష్ణ, ప్రణవ్ రాఘవేంద్ర చోటు దక్కించుకున్నారు.భారత్, ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ సెప్టెంబర్ 18న రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో ప్రారంభం కానుంది. రెండో వన్డే సెప్టెంబర్ 21న, మూడో వన్డే సెప్టెంబర్ 23న ఇదే మైదానంలో జరుగుతాయి. అనంతరం

# ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు




ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖజ (ఖఅశీష ౯శీబతీ జబర్‌శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖజ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ూమీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ? ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖజ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖజ లేదా ఖజ ఖజూఝవకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

# హౌస్‌మేట్స్ ఎంగిలి చేసిన గ్లాసులు కడిగిన నాగార్జున.. రోహిత్‌కు ఇచ్చిపడేశారుగా



బిగ్ బాస్ సీజన్ 10 ఆసక్తికరంగా సాగుతుంది. హౌస్ మేట్స్ మధ్య విభేదాలు తొలి రోజు నుంచే మొదలయ్యాయి. హౌస్ లో రెండు టీమ్స్ డివైడ్ చేశారు బిగ్ బాస్. అలాగే హౌస్ లో ఇప్పటికే ముగ్గురు హౌస్ మేట్స్ గా కన్ఫర్మ్ అయ్యారు. రోహిత్, వంశీ, రామ్ ప్రసాద్. ఇక శనివారం , ఆదివారం హోస్ట్ నాగార్జున వచ్చి హౌస్ మేట్స్ కు క్లాస్ తీసుకుంటారన్న విషయం తెలిసిందే. మొదటి శనివారం అంటే నేడు నాగ్ బిగ్ బాస్ స్టేజ్ మీదకు వచ్చారు. ఇందుకు సంబందించిన పప్రోమోను విడుదల చేశారు. అయితే ఈ ప్రోమోలో నాగ్ రోహిత్ కు గట్టిగానే ఇచ్చిపడేశారు. ముందుగా హౌస్ లో హౌస్ మేట్స్ అయినా ముగ్గురిని గార్డెన్ ఏరియాకు పిలిచారు. ముగ్గురికి కంగ్రాట్స్ చెప్పి ముగ్గురికి మిల్క్ షేక్స్ ఇచ్చారు. ఫాస్ట్ గా తాగేసేయమని చెప్పారు నాగ్. ముగ్గురు ఆ మిల్క్ షేక్స్ తాగిన తర్వాత ఆ గ్లాసులను స్టేజ్ పైకి తీసుకొచ్చారు.ఆ గ్లాసులను స్వయంగా నాగార్జున కడిగారు. స్టేజ్ పై నాగ్ హౌస్ మేట్స్ తాగిన ఎంగిలి గ్లాసులు కడటంతో అక్కడ ఉన్నవారు షాక్ అయ్యారు. నాగ్ చేసిన పనికి కంటెస్టెంట్స్ చప్పట్లు కొట్టారు. ఏ పని తక్కువ కాదు.. ఏ పని చిన్నది కాదు. ఎంగిలి గ్లాసులు , ప్లేట్స్ కడిగాను అని చెప్పడం కరెక్ట్ కాదు అని రోహిత్ కు క్లాస్ తీసుకున్నారు నాగార్జున. అలాంటి ఉద్దేశం ఉంటే హౌస్ లో ఉండొద్దు అని అన్నారు నాగార్జున. మీ ఎంగిలి ప్లేట్స్ నేను కడగాలి అనే ఆలోచనలు కరెక్ట్ కాదు అన్నారు నాగ్.అలాగే ఝూన్సీని లేపి నువ్వు ఏం విన్నావ్ అని అడగ్గా.. మీరు ఎంగిలి చేసినవి నేను ఎందుకు కడగాలి అని అన్నాడు అని చెప్పింది. ఆతర్వాత శాలినిని స్టోర్ రూమ్ కు పంపించి ఎంగిలి కాప్స్ తెప్పించారు నాగ్.. అయితే ఎంగిలి అంటే నేను ఏమన్నన్నంటే అంటూ రోహిత్ ఎదో చెప్పబోతుంటే.. వర్క్ గురించి కాదు.. అయినా నీ డ్యూటీ ఏంటి రోహిత్ .? అని నాగ్ ప్రశ్నించారు. ఈ సీజన్ లో రియాక్షన్ తో పాటు వెంటనే శిక్ష కూడా ఉంటుందని అన్నారు నాగ్. ఆతర్వాత త్రిగుణ్ ను లేపి పిల్ల బచ్చా, డొల్ల రాజా, స్టెరాయిడ్ డొల్ల అని నాగ్ అనగానే. తప్పు నాదే క్షమాపణ అడుగుతా సార్ అని త్రిగుణ్ అన్నాడు . గార్డెన్ ఏరియాలో ఓ టైర్ పెట్టి దాన్ని పైకి ఎత్తి పట్టుకొని నేను చెప్పే వరకు తిరుగుతూ ఉండు అని చెప్పారు నాగ్ ఈ ప్రోమో చూస్తుంటే ఈ రోజు హౌస్ లో ఉన్న వారికి నాగ్ గట్టిగానే ఇచ్చిపడేశారని అర్థమవుతుంది.

# నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేస్తారనుకోలేదు.. ఇరగదీశాడు : రామ్ లక్ష్మణ్ మాస్టర్స్



న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. నాని గారి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ గారు చాలా కొత్తగా డిజైన్ చేశారు. రెండు జడలు వేసుకున్న హీరోను ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడలేదు. మాకు కూడా అది చాలా కొత్తగా అనిపించింది. నాని గారు ప్రేక్షకులకు కొత్తదనం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. నాని గారు ఈ స్థాయిలో యాక్షన్ చేయడం ఇదే మొదటిసారి. ఇందులో యాక్షన్ సీన్స్ చాలా హెవీగా ఉంటాయి. 'దసరా' కంటే మూడు రెట్లు ఎక్కువ యాక్షన్ ఉంటుంది.

జడలతో యాక్షన్ సీక్వెన్స్ చేయడం మామూలు విషయం కాదు. యాక్షన్ చేస్తున్నప్పుడు ఆ జడలు రూప్‌లకు, ముఖానికి తగులుతుంటాయి. అలాంటి యాక్షన్ సీక్వెన్స్ చేయడం మాకు కూడా కొత్త అనుభవమే. మా అసిస్టెంట్‌కు కూడా అలాంటి జడలు వేయించి అందులో ఉండే కష్టం తెలుసుకుని మరీ యాక్షన్‌ను కంపోజ్ చేశాం. నాని గారి కెరీర్‌లోనే ఇంత కష్టం ఎప్పుడూ పడలేదు. ప్రతి విషయంలో తన 100 శాతం కష్టపడ్డాడు. ఎన్ని టేక్స్ అయినా చేయాలని మనసులో ఫిక్స్ అయ్యాడు. నిజంగా నాని ఇంత కష్టపడతాడని మేం ఊహించుకోలేదు. అంత గొప్పగా ఈ సినిమా కోసం కష్టపడ్డాడు అన్నారు.నాని బేర్ బాడీతో చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. అవి స్క్రీన్‌పై చేయడం అంత ఈజీ కాదు. బాడీ బిల్డింగ్ చేయాలి. డైటింగ్‌లో ఉండాలి. ఇందులోనూ దర్శకుడు శ్రీకాంత్ తనకు అనుకున్నది వచ్చేంతవరకు రాజీపడరు. శ్రీకాంత్ తీసుకున్న విజన్‌కు నాని 100 శాతం న్యాయం చేశారు. అందులో మేం భాగమవడం అదృష్టంగా భావిస్తున్నాం. మా యాక్షన్ బ్లాక్స్ పూర్తి చేయడానికి దాదాపు పది రోజులు పట్టింది. ఇందులో కొత్త మనుషులు, కొత్త బాడీ లాంగ్వేజ్.. అంతా కొత్తగానే ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఎంచుకున్న కథ సహజంగానే యాక్షన్‌ను




# ఆదర్శ కుటుంబం టీజర్ వచ్చేసింది.

వెంకీ మరోసారి అదరగొట్టనున్నారుగావిక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆదర్శ కుటుంబం. ఇటీవలే వరుస సినిమాలతో వెంకీ దూసుకుపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఆయన.. ఆతర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో గెస్ట్ రోల్ చేసి మెప్పించారు. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఇప్పుడు ఆదర్శ కుటుంబం ా౯ఖ 47 చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ ఇస్తున్నారు మేకర్స్..ఒకొక్క గ్లింప్స్ ను విడుదల చేస్తూ సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేశారు మేకర్స్. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ ను విడుదల చేశారు. ఈ టీజర్ ఆసక్తికరంగా కట్ చేశారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో వెంకీ తన కామెడీతో మరోసారి ఆకట్టుకోనున్నారని టీజర్ చూస్తే అర్థమవుతుంది. అలాగే ఈ టీజర్ లో వెంకీ కుటుంబం కోసం కష్టపడటం, భార్య అప్పులు చేయడం, ఆతర్వాత వెంకీకి లాటరీ తగలడం, కట్ చేస్తే లైఫ్ చేంజ్ అయిపోవడం చూపించారు. అంతలోనే తన ఫ్యామిలీకి ప్రమాదం రావడంతో హీరో యాక్షన్ మోడ్ లోకి దిగడం చూపించారు. టీజర్ చూస్తుంటే కథ సింపుల్ గా సాగిపోతుందని కానీ సినిమాలో ఉండే ఫన్ ఆకట్టుకుంటుందని టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమాపై మొదటి నుంచి మంచి క్యూరియాసిటి నెలకొంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఆదర్శకుటుంబం సినిమా టీజర్ పై మీరూ ఓ లుక్కేయండి.

# దర్శకుడిగా మారిన రామ్.. హీరోయిన్‌గా పాప్యులర్ నటి!

రామ్ పోతినేని హీరోయిన్‌గా సంయుక్త
తొలిసారి దర్శకత్వం కూడా వహిస్తున్న హీరో రామ్
సంయుక్త పుట్టినరోజున చిత్రబృందం అధికారిక ప్రకటన
సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న సినిమా
రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో నిర్మాణం



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'చ=ూా్రూ23'. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. ప్రముఖ నటి సంయుక్తను కథానాయికగా ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడటం విశేషం.సంయుక్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు.నియో-నోయర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో సైకలాజికల్ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు కనిపించని సరికొత్త అవతార్‌లో రామ్ ఈ సినిమాలో అలెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమెరించనున్నారని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా ఈ చిత్రం ఆయన కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి.

# నా సినిమాలను నేను చూడలేను



ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సింద్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగాసెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సింద్రో ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.

# లైంగికంగా వేధించాడని యువతి ఫిర్యాదు.. డాన్స్ మాస్టర్ రాజు అరెస్ట్ !



ప్రముఖ డ్యాన్స్ మాస్టర్, డి-10 డ్యాన్స్ షో విజేత రాజు లైంగిక వేధింపుల కేసులో అరెస్టు అయ్యాడు. ఓ యువతి చేసిన ఫిర్యాదు ఆధారంగా మియాపూర్ పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అవకాశాలు ఇప్పిస్తానంటూ తనను లైంగికంగా వేధించాడని, ఆ తర్వాత మోసం చేశాడని ఆ యువతి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణల తీవ్రత దృష్ట్యా డ్యాన్స్ మాస్టర్ రాజును అరెస్టు చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన టాలీవుడ్, డ్యాన్స్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రముఖ డ్యాన్స్ మాస్టర్‌పై ఇలాంటి ఆరోపణలు రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పోలీసులు ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com